సమావేశము – IV
వాల్యూము – II
నెం. 2

వెల : రూ. 20-00
19 మార్చి, 2016
శనివారము,
(శక సం. 1937,
ఫాల్గుణం – 29)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

I. 2016-17 సంవత్సరానికి వార్షిక ఆదాయవ్యయ పట్టిక (బడ్జెట్)పై చర్చ (కొనసాగింపు) ... 1

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము - ఏడవ రోజు)

## శనివారం, మార్చి 19, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**(I) 2016-17 సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్)పై చర్చ (కొనసాగింపు)**

మిస్టర్ ఛైర్మన్: బడ్జెట్ చర్చలో పాల్గొనవలసిందిగా కర్నె ప్రభాకర్ గారిని కోరుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్): మూడవ సారి ఈటల రాజేందర్‌గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మొదట మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఆనాడు హరీష్‌రావుగారిని మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారు ఒక మాట అన్నారు. మీకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను ఏంచేస్తారు అని అన్నప్పుడు తెలంగాణ ప్రజలు అంతా ఆశ్చర్యపోయారు. వారు ఒక్క రూపాయి కూడా ఇవ్వను అంటే ప్రజలు మేము కడుతున్న పన్నులు కూడా ఆంధ్ర ప్రాంతానికి తీసుకొని పోతుంటే చూసిన ప్రజలు ఈనాడు తెలంగాణ ప్రభుత్వం మొదటి సంవత్సరం రూ.95,000 కోట్లతో, రెండవ సంవత్సరం రూ.1,15,000 కోట్లతో, మూడవ సంవత్సరం రూ.1,30,000 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. ఆనాడు రాజశేఖర్‌రెడ్డిగారు టి.ఆర్.యస్. శాసనసభ్యులు కేవలం 10 మంది మాత్రమే గెలిచారని అపహాస్యం చేస్తూ, తల ఎక్కడ పెట్టుకుంటావు రాజేందర్! అని అన్నారు.

ఈనాడు తల ఎత్తుకొని రూ.1,30,000 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించిన ఈటల రాజేందర్ గారికి తెలంగాణ ప్రజల అందరి మన్ననలున్నాయి. ఇది పేదల పక్షపాత బడ్జెట్. గత పాలనలో తెలంగాణ ప్రాంతానికి రూ.18,000 కోట్ల మించి కేటాయించలేదు. దానిలో, రూ.10,000 కోట్లు కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు లేవు. కాని ఈరోజు రూ.1,30,000 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. మన రాష్ట్రం 29వ రాష్ట్రం అయినప్పటికి మొదటి స్థానానికి తీసుకురావాలని కృతనిశ్చయంతో, నమ్మకంతో, నిజాయితీతోటి ముందుకు పోతున్న మన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇన్నాళ్లు వీళ్ల పాలనలో ఉన్నప్పుడు వ్యవసాయ ఆధారమైనటువంటి మన తెలంగాణను దెబ్బతీశారు. వారు షడ్రసోపేతమైన భోజనం చేయడం కోసం తెలంగాణ ప్రజలకు గంజి మెతుకులు లేకుండా చేశారు. మైనర్ ఇరిగేషన్ మీదనే ఆధారపడిన ప్రజలకు చుక్కనీరు లేకుండా చేశారు.

అసలు మైనర్ ఇరిగేషన్ ఉందా, యన్.టి.రామారావు కాలంలో తీసివేసినట్టు మా సీనియర్ సభ్యులు శ్రీనివాస్‌రావుగారు అంటున్నారు. చాలా బాధగా అనిపించింది. గ్రామాలలో మన జీవనాధారం చెరువులు. చెరువుల మీదనే అందరూ బ్రతుకుతుండేవారు. చెరువు బాగుంటే రైతు బాగుంటాడు, రైతు బాగుంటే గ్రామంలో ఉన్న అన్ని కులాలవారు బాగుపడతారు. అందుకోసం మన తెలంగాణ ప్రభుత్వం దాదాపు 9000 చెరువులను ఆధునీకరించాలి, పోగొట్టుకున్న ఆయకట్టును తిరిగి స్థిరీకరించుకోవాలి. తద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి పరచాలని చెరువులను ఆధునీకరించడం అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

రైతుల గురించి, వారి సంక్షేమం గురించి ఆలోచించి మిషన్ కాకతీయ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దానిలో భాగంగానే దాదాపు 9000 వేల చెరువులను ఆధునీకరించాలని, పోగొట్టుకున్న వాటిని తిరిగి స్థిరీకరించు కోవాలని, తద్వారా వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయాలని ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా మొదటి సంవత్సరంలోనే 6000 చెరువులను పున రుద్ధరణ చేసి, పైన ఉన్న వరుణుడు కూడా కరుణించి వర్షాలు కురిపించి, వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని ఆశిస్తు న్నాను. గత ప్రభుత్వాల కాలంలో ఏ ప్రాజెక్టు కట్టాలన్నా మహారాష్ట్రతోటి తగవు, ఒరిస్సాతోటి తగవు, ప్రక్క రాష్ట్రాలతో తగవు లేకుండా ఒక్క సందర్భం కూడా లేదు. ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రం అభివృద్ధి చేసి తద్వారా కోటి ఎకరాలకు సాగు నీరు అందించే ఆలోచనలతో ప్రక్క రాష్ట్రమైన మహారాష్ట్రతోటి ఒప్పందం చేసుకొని వస్తే, మేము చేసుకున్నాం 2012వ సంవ త్సరంలో ఒప్పందం అని అపహాస్యం పాలు చేసారు. మరి ఎందుకు ఆగిపోయాయి ఆ ప్రాజెక్టులు? అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. గత బడ్జెట్‌లో రూ.8000 కోట్ల పైచిలుకు వ్యవసాయ రంగానికి పెట్టారు. ఇప్పుడు రూ.6000 కోట్లు పెట్టారు. ఎందుకు తగ్గించారు అని అడుగుతున్నారు? దీని గురించి ఒక ఉదాహరణ తెలపదలచుకున్నాను.

నేను రైతు కుటుంబంలో పుట్టినటువంటివాడిని. దాదాపు 20 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నాం. మా నాన్న గారు బడిపంతులు. రిటైరుకాగానే మళ్లీ బడికి వెళుతుంటే ఎందుకు నాన్న మీరు మళ్లీ బడికి పోతున్నారు అని అడి గాను. దానికి మా నాన్నగారు - మరి ఏంచెయ్యమంటావు అని అడిగారు. మనకి వ్యవసాయం ఉందిగా చేసుకోండి నాన్నగారు అని చెప్పాను. అప్పటి నుండి వ్యవసాయం ప్రారంభించి 4 బోర్లు వేసుకొని, దాదాపు 20 ఎకరాలలో వ్యవసాయం ప్రారంభించాం. ఒకసారి రాష్ట్రముఖ్యమంత్రిగారు మా తోటకు వచ్చి చూసి ఇంత అద్భుతమైన తోటను మీరు ఎందుకు పూర్తిస్థాయిలో సాగుచేయడం లేదు అని 10,15 సార్లు అడిగారు. అంతేకాదు లోను కూడా ఇప్పిస్తామని అన్నారు.

దీనికి ఒకే ఒక్క కారణము సాగునీరు లేకపోవడమే. మరి 15 సంవత్సరాల క్రితం ఎలా చేసుకున్నారు అని అంటే రాను రాను భూగర్భజలాలు ఎండిపోవడమే కారణం. 16 ఎక రాలు ఉన్న దానిని ఇప్పుడు 4 ఎకరాలు మాత్రమే పండించు కునే పరిస్థితి వచ్చింది. వ్యవసాయానికి ప్రభుత్వం బడ్జెట్ కేటా యించలేదు అంటే దానికి నేనే నిలువెత్తు నిదర్శనం.

నీటిపారుదల రంగాన్ని అభివృద్ధి చేసి, భూములను సస్యశ్యామలం చేసి భవిష్యత్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టే టువంటి పరిస్థితి వస్తుందని, ఆ విశ్వాసం నాకు ఉందని నేను తెలియజేస్తున్నాను. కె.సి.ఆర్.గారు ఉద్యమ బాధ్యతలు నాకు అప్పగిస్తే ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లడం జరిగింది. ఆ జిల్లాలో ప్రాణహిత గట్టు పైనే కౌంతాల, బెజ్జూరు గ్రామాలు ఉన్నాయి. 2002-2003కౌంతాలలో ఒక షాపులోకి వెళ్లి మంచినీళ్లు ఇవ్వమని అడిగితే ఆ షాపు ఆవిడ వాటర్ బాటిల్ తెచ్చి ఇచ్చింది. నేను గ్లాసుతో మంచినీళ్లు అడిగితే - ఎక్కడివి బిడ్డా అని బయటకు తీసుకొని వెళ్లి దూరంగా ఉన్న ప్రాణ హిత నదిని చూపించింది. అక్కడి నుండే ప్రాణహిత నీళ్లు వెళతాయి కాని మాకు గుక్కెడు నీళ్లు కూడా లేవు, నీళ్లు అమ్ము కునే పరిస్థితి వచ్చింది అని చెప్పింది. హైదరాబాదుకు దాదాపు 350 కిలోమీటర్లు దూరంలో ఉన్న కౌంతాలా, బెజ్జూరు అడవి ప్రాంతంలో కూడా నీళ్లు లేని పరిస్థితి ఉందని చెప్పడానికి నేను చాలా బాధ పడుతున్నాను. పోతున్న గోదావరి నదీ మీద మన హక్కు 1250 టి.యం.సీలు. మిగులు జలాలు 150 టి.యం.సీలు. తెలంగాణ ప్రాంతం కృష్ణా, గోదావరి నదుల మీద మనకు రావలసిన హక్కు విషయంలో కేవలం 1250 టి.యం.సీలను కేటాయించబడ్డ జలాలను హక్కుగా తీసుకోలేని పరిస్థితి ఎవరిదంటే సమైక్య రాష్ట్రంలో ఉన్నటు వంటి ఈ రోజు వ్యతిరేకిస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ పుణ్యమే కదా? మేము చేస్తున్న పథకాలను చూసి వాళ్లకి భవిష్యత్ ఉండ దని భయంతో మాట్లాడుతున్నట్టుగా ఉంది.

ఒకవేళ ప్రజల పక్షాన మాట్లాడేవారే అయితే హర్షించాలి కాని విమర్శించరు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల కనుసన్న లలో ఉన్న ప్రభుత్వం. ఉద్యమకాలంలో ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి అన్నింటిని భుజాన వేసుకున్న కె. చంద్రశే ఖర్ రావు గారికి బ్రహ్మరథం పడుతుంటే, ఇక మాకు రాజ

కీయ భవిష్యత్ ఉండదని భయంతో మాట్లాడుతున్నట్లుగా ఉంది తప్ప మరొకటి కాదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందిందని చెప్పడానికి నిలువెత్తు నిదర్శం ఒక్క విద్యుత్ విషయమే నిదర్శనం. ప్రభుత్వం వచ్చిన 6 నెలల కాలంలోనే ఒక్క నిమిషం కూడా పోకుండా, వచ్చేటువంటి ఏప్రిల్ నుండి 9 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పిన ధైర్యం ఉన్న ప్రభుత్వాన్ని చూసి భయపడుతున్నారు.

ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే మేము ఏం అవుతామా అనే భయంతో మాట్లాడుతున్నట్టుగా ఉంది. నల్గొండ జిల్లాలో 23,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి తద్వారా తెలంగాణ రాష్ట్రానికి, వీలైతే ఇతర రాష్ట్రాలకు అమ్ముకునే సదుపాయం కలుగుతుంది. ఇవే కాకుండా సంక్షేమరంగం, అభివృద్ధి రంగం, IT రంగం మొదలైన రంగాలలో పెద్దపీట వేసి ముందుకు తీసుకెళ్లాలనే ఆశయంతో ఉన్న కె. చంద్రశేఖర్‌రావుగారు ప్రజల మన్ననలు పొందారు అనడానికి నిదర్శనం. జరిగిన ప్రతి ఎన్నికలలో వచ్చిన విజయాలను చూస్తే మనకు తెలుస్తుంది. అందుకని తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా అభివృద్ధి, సంక్షేమం తప్ప మరొకటి ఉండదని స్పష్టం అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం మీద అవాకులు, చెవాకులు మాట్లాడుతున్న వాళ్లు ఇన్ని ఏళ్ల పరిపాలనలో ఏం చేసారో తెలుసుకొని మాట్లాడాలని కోరుతున్నాను. 5 సంవత్సరాల పరిపాలన పూర్తి అయితేనే వాళ్లకు పూర్తి స్థాయిలో పనిచేసే అవకాశం ఉండదు. అందుకని ఆలోచించుకొని మాట్లాడితే తప్ప వాళ్లకు అర్థం కాదు. 2 సంవత్సరాలలో ఏమైనా చెయ్యడానికి మ్యాజిక్ కాదు. 58 సంవత్సరాల దరిద్ర్యం కేవలం 2 సంవత్సరాలలో పోతుంది అనుకుంటే వారి అపోహ మాత్రమే. తెలంగాణ ప్రజలకు విశ్వాసం ఉన్నది, ప్రజాక్షేమం మాత్రమే కోరుకునే ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం. అవకాశం ఇచ్చిన మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

**10.20 ఉ.** ఈ ప్రభుత్వం మీద వందకి వంద శాతం తెలంగాణ ప్రజలకి నమ్మకముంది, విశ్వాసం ఉంది ప్రజల సంక్షేమం మాత్రమే కోరుతున్న ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వానికి ఉన్నటువంటి లక్ష్యం ... ఈ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని, ఆ దిశగా ముందుకు పోతోందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజారంజకమైన బడ్జెట్ ప్రవేశపెట్టి, సంక్షేమానికి పెద్ద పీట వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి, ఈ బడ్జెటు ప్రవేశపెట్టిన పేదల పెద్ద బిడ్డ రాజేందర్ గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ!

SRI SYED ALTAF HYDER RAZVI (ASSEMBLY CONSTITUENCY): Thank you very much Chairman Sir, for giving me the opportunity to speak on Budget 2016-2017 for the State of Telangana.

Sir, this is the third Budget after formation of the State of Telangana when the T.R.S. Government has presented. I thank the Hon'ble Deputy Chief Minister Sri Kadiyam Srihari saab who has presented the budget in the Legislative Council. In the budget, we have continuously seen that this is the 3rd consecutive year when more than Rs. 1 Lakh Crore budget has been presented in the State of Telangana.

Sir, here, I would like to point out few important areas, where, the budgetary allocations have been made in the last year also. In the last budget, one of such areas is 'Medical & Health Care'. Sir, we welcome this year higher allocation for the Medical & Health Care sector. A provision of Rs.5967 Crores has been made in the financial year 2016-2017 as against the allocation of Rs.4932 Crores made in the year 2015-2016. The Government has proposed to build four new super specialty hospitals in Hyderabad city. Sir, we welcome this move of the Government, because it is very necessary that the Government Hospitals here, specially Super Specialty Hospitals come up, because, Osmania General Hospital and Gandhi Hospital both these hospitals are very old. Now what has happened, over the years, is the medical care in the State have really gone through from bad to worst. If somebody goes in Osmania General Hospital, he really faces difficult times while getting medicines and while getting good treatment. There are not even proper equipments, where, he can get his disease

diagnosed. Sir, all these problems are for poor people, it is very difficult, because, they cannot afford the Corporate treatment and they cannot go Corporate Hospitals because of high medical expense. So, this move by the Government to come up with four super specialty hospitals is a positive sign and I welcome it.

Apart from this, upgadation of MGM Hospital, Warangal and construction of new Hospitals at Karimnagar and Khammam with the Netherland's assistance. This is also again very positive move and I welcome this. Sir, I would like to recall that in the financial years 2014-2015 and 2015-2016, the Government made allocations for Osmania General Hospital and other non-teaching and teaching hospitals in Hyderabad, but no releases were made in the last two years. I do not know the reason as to why, the promised released budgetary releases have not materialized. These two years' gone without doing anything. At least, this year, we hope the Government, upgrades the existing Osmania General Hospital and Gandhi Hospital while coming up with other four super-specialty hospitals.

Sir, for long, the Government run hospitals have been ailing with torned out beds, obsolete equipments, un-repaired buildings, inadequate staff. It is in the fitness of things that the Government has decided to revamp the teaching and District Hospitals, set up 80 dialysis and diagnostics centres, fill up all the vacancies of Doctors, para medical staff, provide new beds, replace old equipments and beds to carry out repairs to the old buildings and augment the purchase of drugs, surgical and disposals. The Community Health Care centres in urban areas are to be transferred to Telangana Vaidya Vidhan Parishad. All these are wel-come steps and my party welcomes it.

Sir, on the other hand, while taking about the Municipal Administration, because in Telangana all the ten districts, where Municipalities are there, specially in Hyderabad, where Greater Hyderabad Municipal Corporation is there. The budget allocation for Municipal Administration and Urban Development Department has been provided with of Rs.4815 Crores, the Civic infrastructure providers and utilities in the State capital Region has been provided about Rs. 2378 Crores in the year 2016-2017 budget.

Even though, they require massive funding of thousands of crores every year for the on going and proposed civic infrastructure projects, the GHMC is provided with mere Rs.279 crores including non-planned grants of Rs.70 Crores towards of property tax, professional tax and other compensations and planned grants of Rs.209 Crores, mainly for improvement of roads and Charminar pedestranization plan.

Hyderabad Metropolitan Development Authority gets Rs.850 Crores including non-plan grants of Rs.650 Crores and plan grants of Rs.235 crores for outer ring road. Hyderabad Metropolitan Water Supply & Sewerage Board is allotted non-plan grant of Rs.1000 Crores, with no planned funds ear-marked for it. This year where HMWSSB is concerned, as per my knowledge, there are still, after the survey conducted by the waters works department, there are still 263000 houses which does not have tapped water connection. So I would request the Government to include this in its flagship programs of Mission Bhagiratha, so that these houses also gets water connections, because GHMC is excluded from this programme. So I would like to like the GHMC should be included in this programme so that these 263000 households get tap water connections.

We welcome the allocation of Rs.4675 Crores for Special Development Fund to meet emergency situations. I would like to request the Hon'ble Chief Minister to allocate Rs.200 crores for Quli Qutub Shah Urban Development Authority and Rs.500 Crores for completing the balance works under old city package of Hyderabad which was sanctioned in the year 2006.

صاحب! سی ایم صاحب کا جو special fund رہتا ہے اس سے، emergency میں ایک بہت اچھا کام ہوا ہے۔فنڈ سی ایم صاحب کے disposal پر ہے تو یہ اس فنڈ میں سے میں سمجھتا ہوں صاحب کہ پرانے شہر کے لئے قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی جو قائم کی گئی تھی آج وہاں صرف تنخواہیں دینے کے سوا کچھ نہیں کیا جاتا ہے۔ Quli Qutub Shah Urban Development Authority کا کام ہے کہ پرانے شہر کے جو حدود ہیں، ان میں development کا کام کیا جائے، اس کے ذریعہ جو فنڈس ہاتھ

آئے ہیں، جو پرانے شہر کے particularly development کے لئے بنایا گیا تھا، اس سے وہ بالکل ختم کر دیا گیا، اس میں ایک سو کروڑ وزیر اعلیٰ صاحب اگر allocate کریں تو پرانے شہر کا بھلا ہو سکتا ہے صاحب، کیونکہ پرانا شہر ایک تاریخ ہے تلنگانہ کی، ایک بہت قدیم وہاں پر infrastructure ہے، نظام کے دور کا sewerage system کا، storm water drains تھے، آج آبادی بڑھنے کے بعد بھی وہ upgrade نہیں ہوا، upgrade کرنے کے لئے 2,000 کروڑ کا package دیا گیا تھا 2006 میں، اس package کے ذریعہ کافی حد تک کام ہوا ہے صاحب، مگر جو balance کام باقی ہے، اس کو اگر سی ایم صاحب 600 کروڑ دیتے ہیں، old city، مطلب جتنا بھی south کا حصہ ہے، وہاں پر sewer line کا storm water drain سے کام ہو سکتا ہے، ایک اچھا infrastructure وہاں پر ہو سکتا ہے۔ صاحب! جہاں تک آسرا اسکیم کا سوال ہے کافی حد تک آپ نے 36 لاکھ لوگوں کو۔۔۔

Sir, coming to Aasara pensions, 36 Lakhs people are under Aasara scheme and the allocation for this particular pensions have been Rs.4693 Crores for the financial year 2016-2017. Sir, Aasra Pensions are basically given to Widow, aged persons, specially abled persons and also beedi workers have been included in this scheme. This is a very good scheme. Now what has happened in the core area of the City, here there are lots of people who are still not covered under the scheme. I would request the Government to go through this, complete GHMC limits, get it surveyed and pension scheme should reach all the poor people who are living in the city also.

Sir, there is massive demand for 2 Bed-Room house scheme.

آپ نے انتخابات سے پہلے اعلان کیا، اس کے نتائج آپ کو ملے۔ آپ کو ایک بھاری GHMC elections میں ملی۔ بار بار ہم کئی برسوں سے کہہ رہے ہیں کہ urban areas کے اندر ہاؤزنگ کی بہت ضرورت ہے جہاں پر غریب لوگ شہر میں رہتے ہیں، کرایہ کے گھر میں رہتے ہیں، صاحب کرایہ بہت بڑھے ہوئے ہیں، ان کو بہت مشکلات کا سامنا کرنا پڑ رہا ہے۔ ہم repeatedly بہت سال سے کہہ رہے ہیں، یہ تو اچھی بات ہوئی ہے کہ حکومت تلنگانہ نے اس بات پر غور کیا، اس ضرورت کو محسوس کرتے ہوئے سی ایم صاحب نے Two Bedroom house کا پہلے چھوٹے چھوٹے ایک بیڈروم ہاؤز بہت ہی چھوٹا ہوتا تھا، سی ایم صاحب نے اپنی طرف سے خود سے فیصلہ لے کر اس کو بڑھا کر دو بیڈروم کا کیا۔ ہم اس کو welcome کرتے ہیں کہ ایک غریب انکی عزت سے دو بیڈروم، ایک ہال، ایک کچن، تمام سہولتوں کے ساتھ رہ سکتا ہے۔ لیکن اس کو حقیقت بنانے کی ضرورت ہے۔ آج آپ غریبوں کی امیدوں کو کافی بڑھا چکے ہیں، اور جب ایک لاکھ گھروں کی بات GHMC limits میں ہو رہی ہے تو اس میں دو چیزیں ہیں کیونکہ کہاں پر بنایا جائے سرکاری زمینوں کی شہر میں تنگی ہے، آپ جانتے ہیں، وہ ایک چیز ہے۔ اور دوسری چیز بجٹ میں اس کے لئے کوئی allocation نہیں دیا گیا ہے، تو یہ تمام چیلنجس ہیں، ایک ہے loans کے اوپر کہ آپ بینک کی طرف دیکھ رہے ہیں کہ بینک کی طرف سے یہ لونس آئیں تو اس کو نہ صرف تلنگانہ حکومت کو support کرتے ہوئے میں اپنی جماعت کی طرف سے تائید کرتے ہوئے اس کام کو، اس Two Bedroom کی اسکیم کو جلد سے جلد مکمل کرنے کے لئے، اور وہ تمام غریب لوگ جو آپ سے امید لگا کر بیٹھے ہوئے ہیں، ان کو یہ گھر جلد سے جلد الاٹ ہوں، میں ایسی توقع کرتا ہوں۔ اور جہاں تک سیٹون کی بات ہے، سیٹون کا قیام 1987 میں عمل میں آیا تھا، اور اس کے بعد اس کے اندر کئی ایسے trade سکھائے جاتے ہیں، کئی ایسی چیزیں سکھائی جاتی ہیں کہ خود لوگ اپنی کمائی کر سکتے ہیں۔ کئی سال میں ہوتے ہوتے اب سیٹون کا کام بسیں چلانے میں رہ گیا ہے، اچھا چل رہا ہے مگر ایسی بات نہیں ہے، سیٹون کے ذریعہ بسیں چلا رہے ہیں، سیٹون کے ذریعہ اچھا profit بنا رہے ہیں اور لوگوں کو بھی سہولت ہے۔ وہ چھوٹی بسیں بڑے بڑے روڈ سے ہٹ کر چھوٹے چھوٹے گلیوں سے گزرتی ہے، کافی لوگوں کو سہولت ہے لیکن میں اس چیز میں ایک addition یہ کرنا چاہوں گا کہ آپ اس میں additional funds کو allocate کریں، کیونکہ۔۔۔

SETWIN runs 22 centres in the city and several centres in the other Districts of Telangana State. For imparting training for different trades in the State Capital, SETWIN has been allotted Rs. 11 Crores including Rs. 6 Crores for salary and Rs.5 Crores for training programs.

تو بالکل صاحب، آپ پانچ کروڑ روپے training کے لئے رکھے۔ صاحب، میں سمجھتا ہوں کہ اس کے لئے اور پچاس کروڑ training programme کے لئے add کرنا چاہئے، اور اس کو Minorities Welfare Department کے ذریعہ سیٹون کے جو training programmes ہیں، ان کو Minorities Welfare Department کے under میں لاتے ہوئے اس کو آگے بڑھانا چاہئے۔ اور جہاں تک شہر حیدرآباد کی بات ہے، صاحب، Sports کے تعلق سے آج نوجوان بچے جو school going ہیں، stadiums نہیں ہیں، کئی جگہوں پر they all have hardly any space for sports activities. ہے، playgrounds ہوتے تھے وہ بھی ختم ہو گئے۔ تو میں تلنگانہ حکومت سے کہنا چاہوں گا کہ ہر assembly segment میں sports complexes کو develop کیا جائے۔ ایک sports complex بنایا جائے تاکہ وہاں پر بچے جائیں اور کھیل سکیں اور یہاں سے اچھے صحت مند اور sportsmen نکل سکیں۔ سب جہاں تک Minorities Welfare کا سوال ہے، آپ نے پچھلی بار بھی 1100 کروڑ دئے تھے۔۔۔

I think, hardly any space is left for sports activities for school going children.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద ప్రతి స్టేడియానికి రూ.2.10కోట్లు కేటాయిస్తూ ఇప్పటికే నియోజకవర్గానికి ఒకటి చొప్పున 89 ఎలాట్ చేశాం. ఇప్పటికే నిర్మాణాలు పూర్తి అయ్యాయి, కొన్ని ఇనాగ్యురేషన్‌కి సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన 30 స్టేడియంలకు సంబంధించి సభ్యులు రెప్రజెంట్ చేస్తే 24గంటలలో వాటికి మంజూరీ ఇవ్వడం జరుగుతుంది.

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): شکریہ صاحب۔ ہمارے پاس بھی پرانے شہر میں stadiums بنے، وہاں کے بچے بھی۔۔۔ Thank you, thank you Minister Sir. صاحب، جہاں تک Minorities Welfare Department کا سوال ہے، تلنگانہ بننے کے باوجود آپ نے اقلیتوں کے لئے دس اضلاع کے لئے 1000 کروڑ کا بجٹ رکھا۔ لیکن اس میں جہاں تک فنڈ release ہونے اور utilize ہونے کا سوال ہے، یہاں پر ہم پورا 100% نہیں اتر پا رہے ہیں۔ اس کی وجوہات کیا ہیں؟ کیونکہ Minorities Welfare Department میں کافی کام ہے، ایسا نہیں ہے کہ آپ کے فنڈس آئے ہیں، کام کچھ نہیں ہے، unutilized funds واپس جا رہے ہیں، کئی کام ہیں صاحب، آپ کو جہاں پر funds کی ضرورت ہے، آپ نے 2014-15 میں 1034 کروڑ رکھا۔۔۔

For the year 2014-2015, the budgetary allocation for Minorities Welfare was Rs.1034 Crores, but the actual expenditure worked out at Rs.332 Crores i.e. 32% of the budgeted outlay. In the current year 2015-2016, the Revised Estimated budget is Rs.1105 Crores, which is almost same

as the budget estimate. However, I understand that the budgetary releases have been less than Rs.500 Crores, which is less than 50%.

صاحب! آپ 50% سے زیادہ cross نہیں کر پائے ہیں تو میں یہ کہنا چاہوں گا کہ at least اس سال آپ اس بجٹ کو تمام استعمال کر دیں اقلیتوں کے لئے۔ آپ ایسا کام کریں۔

For the next financial year i.e. 2016-2017 the allocation for Minorities Welfare has been raised to Rs.1204 Crores. The new item included in the budgetary allocation for Minorities Welfare is the opening of 70 State Minority Residential Schools and hostels across the State of Telangana with a provision of Rs.350 Crores. This is a very welcome move.

سی ایم صاحب کو میں اس بات پر مبارکباد بھی دیتا ہوں، اور ہمیں بتایا گیا ہے کہ ساتھ میں سی ایم صاحب نے خالی اسکولس کھولنے کا اعلان نہیں، اسٹاف کو allocate بھی کیا۔ Teaching and Non Teaching اس دن ڈپٹی سی ایم کڈیم سری ہری صاحب بات کر رہے تھے کہ کتنے Teaching اور کتنے Non Teaching اسٹاف ہیں، اس کو جلد سے جلد شروع کرنے کی ضرورت ہے۔

The other allocations include Rs.80 Crores for Pre-Metric and Post-Matric Scholarship, Rs.223 Crores for Fee Reimbursement and Rs.30 Crores for Overseas Study Scheme for minority students.

یہ Overseas Scholarship Scheme بھی پچھلے سال شروع کی گئی تھی۔ جو بچے باہر جا کر higher studies پڑھنا چاہتے ہیں، بہت اچھی اسکیم تھی، بہت اچھا response ملا ہے حکومت کو، اس میں میں کہوں گا کہ جو پہلا instalment release کیا گیا تھا، اس میں اب ضرورت ہے کہ second instalment جاری کیا جائے کیونکہ وہ بچوں کو جا کے ایک سال ہو چکا ہے، ان کا semester بھی ہو چکا ہے، وہاں پر بغیر فیس دئے ان کو امتحانات میں بیٹھنے نہیں دیا جائے گا، ان کو problem ہو رہا ہے تو ان کا second instalment جاری کیا جانا چاہئے۔ The other allocations: 30 crores for Overseas Scholarship, 7 crores have been provided for coaching under this Minorities Study Circle, اقلیتی اسٹڈی سرکل کے لئے آپ نے 7 crore دئے، ہم اس کا خیر مقدم کرتے ہیں۔

The other allocation is Rs.30 Crores for overseas and Rs.7 Crores has been provided for coaching under the Study Circle of Minorities. We welcome this. Another Rs. 12 Crores has been allocated for training and employment for minorities. Thus, the education sector alone accounts to an outlay of Rs.702 Crores, Rs.150 Crores each for the subsidy of bank linked income generation scheme and Shadi Mubarak.

صاحب! آپ کے دو اسکیمس بہت مشہور ہوئے، شادی مبارک اسکیم ہو یا لون اسکیم جو bankable link scheme ہو۔ اس میں دو problems ہو رہے ہیں صاحب۔ ایک تو بینکوں کا۔ بینک کو میں جاننا چاہتا ہوں، جب مجھے reply دیا جائے گا، بینک کو quota دیا گیا ہے کہ اتنے ہی applications لیں۔ دیکھئے جہاں پر حکومت سبسڈی دینے کے لئے تیار ہے اور بینکس کوئی لون نہیں دیتے، بینکوں کے اوپر کوئی بوجھ نہیں ہے، کیونکہ حکومت اتنی زیادہ سبسڈی دے رہی ہے، تو بینک کو چھوٹا سا amount جو ہوتا ہے، وہ دینے میں کوئی problem نہیں ہونا چاہئے۔ بینکس یہ کہہ رہے ہیں کہ لون کا جو quota تھا، وہ ختم ہو چکا ہے تو اقلیتوں کے ساتھ ناانصافی ہے۔ بینکس اگر اس طریقہ سے behave کریں تو حکومت کو اس میں کچھ ایکشن لینا چاہئے۔ صاحب! وجے مالیا کوئی problem نہیں ہے، وہ بڑا آدمی ہے، ہم غریبوں کی بات کر رہے ہیں، غریبوں کو نہیں مل رہا ہے، وجے مالیا کو مل رہا ہے۔ There has been a rush for the subsidy, loans which we are saying, 8,000 applications, ایک جو پچاس کروڑ آپ رکھے ہیں، ایک جو آٹھ ہزار applications کے لئے وہ کافی ہوتے ہیں۔ ڈیڑھ لاکھ سے زیادہ applications آئے ہیں، آپ اس بجٹ کو کس طریقہ سے بڑھائیں گے؟ میں اپنی پارٹی کی طرف سے کہہ رہا ہوں کم از کم 800 کروڑ روپے subsidy amount کے لئے release کئے جائیں گے تو بہتر ہوگا صاحب۔ زیادہ سے زیادہ لوگوں کو یہ سبسڈی ملے گی۔ اور پھر اردو اکاڈمی ہے، Minorities Finance Corporation ہے، وقف بورڈ ہے، یہ تمام without any Chairman, without a Head, without an elected body, وقف بورڈ بھی چل رہا ہے، جہاں تک وقف کا تعلق ہے، صاحب میں پانچ دس منٹ اور لوں گا صاحب، important subject ہے، بولنا ضروری ہے 2014-15 میں 53 crores were allocated for Grant-in-Aid towards the maintenance of wakf properties, جس میں درگاہیں، آشور خانے اور مساجد ہیں، اس میں سے 2014-15 میں 12.83 crores out of 53 crores were released. صاحب جو spent ہوئے، وہ صرف 5.57 crores ہیں۔ 7 crores lied with the unspent amount. آج باؤز maintenance کے لئے دو کروڑ روپے sanction کئے گئے جس میں صرف 57 lakhs استعمال ہوئے۔ اور صاحب divorced women کے لئے، خاص طور پر ڈپٹی سی ایم جناب محمود علی صاحب بھی موجود ہیں، میں کہنا چاہوں گا کہ یہاں وقف بورڈ کے ذریعہ ہائی کورٹ کے آرڈر کے بعد divorced women کو وقف بورڈ کی جانب سے ماہانہ ایک پنشن دیا جاتا ہے۔ اس میں میرے خیال سے ڈیڑھ سال سے کسی کو ایک نیا پیسہ بھی نہیں دیا گیا۔ کافی لوگ اس میں پریشان ہیں۔ اگر آپ اس میں کم از کم جو backlog ہے، اس کو clear کروا دیں گے فوری طور پر تو ایک بہت بڑا کام ہوگا صاحب۔ اور پھر 2015-16، ابھی جو سال ختم ہو رہا ہیں، اس میں بھی وقف بورڈ کے لئے 53 crores allocate کئے گئے تھے جس میں 13.25 crores have been released and another 12 crores were released, but the 12 crores which have been released, بارہ کروڑ ائمہ و موذنین کی تنخواہ کے لئے رکھے گئے ہیں، وہ بجٹ میں سے ہی

ہے صاحب۔ اور ایک چیز جو total 53 crores تھے، اس میں سے 39.25 crores release کئے گئے، جس میں 14 crores آپ نے رمضان میں آپ نے جو افطار کے لئے انتظام کیا اور کپڑوں وغیرہ کا بہت اچھا کام شروع ہوا اس سال، لیکن اس اچھے کام کو آپ وقف کے Grant-in-Aid میں include مت کیجئے۔ میں اس لئے کہہ رہا ہوں کہ جو وقف کا Grant-in-Aid کا amount ہوتا ہے، وہ صرف wakf institutions کو، اس کے repair کو، اس کی مرمت کو، اس کو maintain کرنے کے لئے ہوتا ہے، کیونکہ جتنے وقف institutions ہیں، اس میں زیادہ پرانی عمارتیں ہیں صاحب، چاہے وہ درگاہیں ہوں، چاہے مساجد ہوں، اس کو maintenance کی ضرورت پڑتی ہے تو یہ ہر سال جو Grant-in-Aid دیا جاتا ہے، اس کو آپ یقینی بنائے، کہ وہ اسی کام کے لئے استعمال کیا جائے اور دوسرے کاموں کے لئے نہیں۔ اس کو حکومت 14 crores رمضان کے جو انتظامات تھے اس کے لئے دئے، افطار کے لئے، ہم اس کے لئے بھی حکومت کا شکریہ ادا کرتے ہیں، اور دوسری چیز صاحب، وقف بورڈ کے اندر آج دو سال سے زیادہ ہو گئے، elected Board نہیں ہے، کافی بے قاعدگیاں ہو رہی ہیں، آپ کی نظر میں میں تین چار points لاتے ہوئے میں اپنی تقریر کو ختم کرتا ہوں۔ Object of wakf جو ہوتا ہے، wakf institutions جو ہوتے ہیں، کسی منشاء اور کسی object کے

لئے بنائے جاتے ہیں۔ اس میں اگر object of wakf کی fulfill نہیں ہوگا تو it is a grave violation to the Wakf Act, 1995, ایکٹ کے خلاف کام ہو رہا ہے، compensation amounts جو land acquisiton میں، road widening میں وقف بورڈ کو آتے ہیں، وقف ایکٹ کے حساب سے وقف بورڈ کا کام ہے کہ اس پیسہ سے alternate property خریدی جائے، alternate land خریدا جائے، اسی wakf institution کے نام پر تو یہ بھی کام وہاں وقف بورڈ میں نہیں ہو رہا ہے صاحب، وہ compensation کے پیسوں کو دوسرے تیسرے کاموں میں استعمال کیا جا رہا ہے۔ This is also misappropriation of wakf funds. اور پھر وہاں پر جو appointments ہوتے ہیں، وقف بورڈ کے اندر کافی ملازمین retired ہو چکے ہیں، کئی vacancies ہیں، آپ اس کو پتہ کرکے، اس کے اوپر ایک رپورٹ call for کرکے اس میں جلد سے جلد آپ وہاں پر لوگوں کو appoint کریں۔ صاحب، وقف بورڈ کے ملازمین کے تعلق سے میں کچھ کہنا چاہوں گا۔ ان کو پینشن نہیں ملتا، پینشن کے لئے کافی وقف سے مطالبہ ہے، پہلی حکومتوں کے پاس میں بھی گیا تھا، لیکن کچھ ہوا نہیں صاحب۔ ایک آدمی زندگی بھر کام کرنے کے بعد اگر اس کو pension بھی نہیں ملتا ہے تو پھر اس کا کیا حال ہوگا آپ سوچ سکتے ہیں۔ ان کو pensions کی ضرورت ہے صاحب۔ Protection and development of wakf properties, اس میں مرکزی حکومت کے بھی فنڈس ہوتے ہیں۔ Wakf Corporation بنایا گیا تھا پچھلی UPA Government کے دور میں، 500 crores رکھے گئے تھے۔ اس میں سے میں جاننا چاہتا ہوں کہ کوئی ایسے پراجیکٹس ریاست میں ہیں under consideration یا وہاں سے کچھ فنڈس لئے گئے ہیں، Central Wakf Council کے through صاحب، Central Wakf Council بھی اوقافی جائیدادوں کو develop کرنے کے لئے وہاں سے فنڈس دیتی ہے۔ تو وہ بھی وہاں سے لینا چاہئے۔ اور تیسری

چیز خاص طور پر، چونکہ ڈپٹی سی ایم صاحب یہیں موجود ہیں، میں کہنا چاہوں گا کہ یہ اوقافی جائیدادوں کے تعلق سے ایک بہت بڑا confusion ہے، Revenue اور Wakf, ان دونوں کے بیچ میں کئی ایسے disputes ہیں جو اگر آپ تھوڑا interest لیں تو settle ہو سکتے۔ کئی جگہوں پر اوقافی جائیدادیں باوجود Gazette, Muntakhabs etc. ہر چیز ہونے کے باوجود Revenue Department کہتا ہے کہ یہ ان کی زمین ہے۔ تو یہ disputes ختم ہونے چاہئیں۔ Wakf records کو جلد سے جلد Revenue records کے ساتھ reconcile کرنا چاہئے۔ آپ ایک time frame دے دیجئے، ایک fixed target دے دیجئے کہ اتنے وقت میں reconciliation ہونا چاہئے کیونکہ Revenue Department بھی آپ کے ہاتھ میں ہے۔ تو یہ دونوں چیزیں ہو سکتی ہیں۔ اور آخری اور بہت اہم چیز صاحب، اوقافی جائیدادوں پر جہاں ناجائز قبضے کئے گئے ہیں، کئی جگہوں پر registrations ہوئے، sale deeds بنے تو آپ کوئی ایسا قانون لائیے، ایسا legislation لائیے، جی او نکالئے جس کے تحت اوقافی جائیدادوں کا registration کرنا ایک قانونی جرم بنے تو میں آپ سے آخری میں یہی کہوں گا کہ جتنی اوقافی جائدادیں ہیں، ان کے registrations جہاں جہاں ہم represent کئے ہیں، جہاں جہاں وقف بورڈ نے Stamps and Registrations کو لکھا ہے، وہ اوقافی جائیدادوں کے sale deeds فوری cancel ہونا چاہئے، آپ نے بہت بڑا 1,30,000 کروڑ کا بجٹ ریاست کو دیا ہے، ہم سمجھتے ہیں کہ یہ بجٹ پورے طریقہ سے استعمال ہوگا اور State of Telangana will become a really golden State in the coming years under TRS Government, and I thank you so much for giving me this opportunity. Thank you Sir.

**10.40 ఉ.** మిస్టర్ ఛైర్మన్: మాట్లాడే అవకాశం అందరికీ రావాలి. కాబట్టి, దయచేసి అందరూ పది, పది నిమిషాలు మాట్లాడాలని రెక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీమతి ఆకుల లలిత (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మీదమొదటిసారి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వాస్తవానికి ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అప్పులు, వడ్డీలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. స్వంత వనరులు లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యమనేది తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సంక్షేమ రంగానికి ప్రాధాన్యత నివ్వటం, నిధుల కేటాయింపులు పెరగటం అయితే జరిగింది. కానీ, ఫీజు రీయింబర్స్ మెంట్ పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఈ ఏడాది కూడా నిధుల కేటాయింపు పెంచినా బకాయిలను శాశ్వతంగా పరిష్కరించే దిశలో మాత్రం ప్రయత్నాలు జరగలేదు.

రెండేళ్లుగా చేసిన కేటాయింపుల్లో సగం మాత్రమే చేతికందుతున్న నేపథ్యంలో, ఏకంగా మూడువేల కోట్లు ఇస్తే తప్ప బాకీలు, వేతనాల సమస్యలు తీరవన్న సంక్షేమ శాఖ విన్నపాన్ని ప్రభుత్వం పట్టించుకున్నట్లు లేదు. అంచనాలు ఘనం కానీ, వాటిని అందుకోనే రాబడులు భారీగా తగ్గుతున్నాయి. సవరించిన అంచనాలు మూడేళ్లుగా తెలంగాణ సర్కారు బడ్జెట్‌లోని విశేషాలివి. బడ్జెట్‌లో రాబడిని ఘనంగా అంచనా వేస్తున్నప్పటికీ చివరకొచ్చేసరికి డీలా పడుతోంది.

2015-16 నాటికి సవరించిన అంచనాలకన్నా రూ.21వేల కోట్లకు పైబడి అధికంగా రెవిన్యూ వసూళ్లు సాధ్యపడితేనే, ప్రస్తుత ప్రతిపాదనలు సాఫీగా పట్టాలకు ఎక్కగలుగుతాయి. చక్కటి ఇళ్లు, రహదారి, మంచినీరు లాంటి సదుపాయాలతో పచ్చని చెట్లు పంటపొలాలతో ప్రతి గ్రామం సుభిక్షం కావాలన్న ప్రజల కల నిజం కావాలంటే తెలంగాణలో వెనకబడిన జిల్లాలూ తేరుకోవాలి.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల మరియు మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సంరక్షణ సంబంధించి ప్రభుత్వం ఒకవైపు చాలా గొప్పలు, గొప్పలుగా చెప్పుకుంటూ, ఇంకోవైపేమో చీప్‌లిక్కర్, కల్తీ కల్లు, మద్యం ఏర్లుగా పారిస్తూ, తాగిస్తూ, వారి జీవితాలతో, వారి కుటుంబాలతో చెలగాటం ఆడుతూ భారీగా ఆబ్కారీ ఆదాయం సమకుర్చుకోవాలని ఒక కుటిల ప్రయత్నం చేస్తుంది ఈ ప్రభుత్వం. ఇది శోచనీయము, గర్హనీయం. గుజరాత్ రాష్ట్రం మద్యపాన నిషేధాన్ని అమలు చేసి అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తూ మొత్తం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. సంపన్న రాష్ట్రంగా చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని మహిళామణుల కోరికలు మన్నించి మద్యపాన నిషేధాన్ని తప్పకుండా అమలు చేసి ఈ రంగం ద్వారా కోల్పోతున్న ఆదాయాన్ని ఇతర రంగాల ద్వారా సమకూర్చుకోవాలని యావత్ తెలంగాణ మహిళా జాతి తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పుకుంటూ, వారికెంతో ఇష్టమైన బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. యాదాద్రి, వేములవాడ దేవాలయాలకు రూ.100కోట్ల చొప్పున కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ, ఆదిలాబాద్ జిల్లాలోని బాసర దేవాలయం విషయానికి వచ్చేసరికి చిన్న చూపు చూసి, పది రూపాయలు కూడా కేటాయించలేనట్లు అనిపిస్తుంది. యాదాద్రి-లక్ష్మీ నరసింహ స్వామి, వేములవాడ రాజరాజేశ్వరుడు పురుష దేవుళ్లు. అంటే, చదువుల తల్లి అయిన సరస్వతీ అమ్మవారి విషయంలో స్త్రీ అనే చిన్న చూపు ప్రదర్శించారని అనుకోవలసి వస్తుంది.

ఈ ప్రభుత్వం హరిత హారం పథకం గురించి చాలా గొప్పగా చెప్పుకుంటుంది. కానీ, మీరు బడ్జెట్ కేటాయించింది కేవలం రూ.45కోట్లు మాత్రమే. ఈ స్వల్ప మొత్తం దేనికి సరిపోతుంది? గత సంవత్సరం నాటిన మొక్కలను కాపాడడానికి కూడా ఈ నిధులు సరిపోతాయా? అని అడుగుతున్నాను.

ఈ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వస్తుంది. బడ్జెట్ కేటాయింపుల్లో చాలా పెద్దపీట వేసినప్పటికీ ఖర్చుల విషయంలో మాత్రం వెనుకబడి ఉంది. కేటాంపుల మాదిరిగానే వ్యయంలో కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. మైనారిటీ సోదరులకు విదేశీ విద్యా ఋణ పథకాన్ని అమలు చేస్తున్నారో, స్టడీ సర్కిల్స్‌ని ఏవిధంగానైతే ఏర్పాటు చేస్తున్నారో, అదేవిధంగా ఎస్సీ/ఎస్టీ, బిసి వర్గాలకు కూడా మంచి నిధులు, విదేశీ విద్యా ఋణ పథకాన్ని మరియు స్టడీ సర్కిల్స్‌ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

నిజామాబాద్‌లో Archaelogy Museum ఉంది. అది గత మూడు సంవత్సరాలుగా మూతపడి ఉంది. దానికి కొద్దిగా మరమ్మత్తులు చేయించి తెరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే 586ఎకరాల్లో తెలంగాణ విశ్వవిద్యాలయం తెలంగాణ ప్రాంతంలోని నిజామాబాద్‌లో ఏర్పాటయింది. దానిలో దాదాపు 27కోర్సులున్నాయి. కానీ, కొన్ని కోర్సులకి ల్యాబ్స్ కూడా లేనటువంటి పరిస్థితి ఉంది. ఆ విశ్వవిద్యాలయం క్రింద ఒక ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా ఆ విశ్వవిద్యాలయానికి బడ్జెట్‌లో రూ.28కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. అవి కేవలం ఆ విశ్వవిద్యాలయ స్టాఫ్ వేతనాలకే సరిపోతుంది. కాబట్టి, దానికి రూ.100కోట్లు కేటాయించాలని కోరుతున్నాను.

కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి అమ్మాయిల పెండ్లి ఖర్చులకు ప్రభుత్వం ఇస్తున్న రూ.51వేలు బంగారం మరియు పెండ్లి బట్టల ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఆ ధనం ఏ మూలకు సరిపోవడం లేదు. కాబట్టి, ప్రభుత్వం పేదవారిని దృష్టిలో పెట్టుకొని కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ ద్వారా ప్రస్తుతం విడుదల చేస్తున్న రూ.51వేలను రూ.1,00,116/-లకు పెంచాల్సిందిగా పేద కుటుంబాల తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా 2013లో ప్రవేశపెట్టిన బంగారుతల్లి పథకాన్ని కంటిన్యూ చేయాలని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం రూ.1000/- పింఛను అతి కొద్దిమందికి మాత్రమే అందిస్తున్నది. అర్హులైన చాలా మంది నిరు పేద వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు రకరకాల నిబంధనలు పెట్టి వారికి పింఛను ఇవ్వకుండా ఇబ్బందుల పాలు చేస్తున్నది. కావున ఈ విషయంలో ప్రభుత్వానికి నా మనవి ఏమిటంటే ఆ యొక్క నిబంధనలను సరళతరం చేసి , అర్హులైన ప్రతి నిరుపేదకు పింఛను అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, నిజమాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో బీడీ కార్మికులు ఎక్కువగా ఉన్నారు. కాబట్టి, బీడీ కార్మికులకు పిఎఫ్ తప్పకుండా ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, ఒక ఇంట్లో ఒక యజమానురాలికి వస్తే, బీడీలు చేసుకునే మిగతా కుటుంబ సభ్యులకి పిఎఫ్ రావడం లేదు. అదేవిధంగా తెలంగాణ గ్రామాల్లోని కొంతమంది మహిళలు విడాకులు పొందినటువంటి వారు ఉన్నారు, వారిని భర్త చనిపోయినట్లుగా సర్టిఫికేట్స్ పొందుపరచాలని ప్రభుత్వం అడుగుతుందని తెలిసింది. కాబట్టి విడాకులు పొందినటువంటి మహిళలకు ఆసరా పింఛను అందజేయాలని కోరుతున్నాను. అలాగే జోగినీలకి పింఛనుతోపాటు పునరావాసం కొరకు రెండు పడకల గదుల ఇండ్లు కూడా మంజూరు చేయాలని కోరుతున్నాను.

మిషన్ భగీరథ పథకం ద్వారా తెలంగాణలోని 90 శాతం గ్రామాలకు త్రాగునీటిని సరఫరా చేయ్యాలన్న ఉద్దేశ్యంతో ఇంటింటికి నల్లా కార్యక్రమాన్ని రూ.40వేల కోట్లతో అంచనా వేయగా రూ.36,976కోట్ల పనులకు గాను ఈ ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. చాలా సంతోషం అధ్యక్షా. కానీ, వాస్తవాలు మాత్రం విరుద్ధంగా ఉన్నాయి. ఎందుకంటే, రూ.40వేల కోట్ల ఖర్చుతో కూడుకున్న ఈ పథకానికి ఈ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఏమన్నా అడిగితే రుణం తీసుకుంటున్నామని అంటున్నారు. ఈవిధంగా రెండు పడకల గదుల పథకానికి రుణం అంటారు, మిషన్ భగీరథకు రుణం అంటారు, హైదరాబాద్ విశ్వ నగరానికి రుణం అంటారు. ఇలా ప్రతి పథకానికి రుణంతో లింక్ పెడితే బడ్జెట్‌లో తగిన రీతిలో కేటాయింపులు లేకుండా ఈ ప్రభుత్వం గొప్పగా చెబుతున్న ఎన్నో పథకాలు అమలు అయ్యేదెపుడు, అభివృద్ధి ఫలాలు ప్రజలు ఆస్వాదించేదెప్పుడు? ఈ విధంగా రకరకాల మాటల గారడితో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఒక విజన్, ఒక మిషన్, ఒక ప్యాషన్ లేని బడ్జెట్. ఈ అంకెల గారడి బడ్జెట్‌ను ఏ విధంగా సమర్థించాలి అధ్యక్షా?

ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ ప్రభుత్వం వందల, వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఏ విధంగా విచ్చలవిడిగా వృధా చేస్తుందో తెలియజేస్తాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హైదరాబాద్‌లో కేటాయించిన కార్యాలయాలని, భవనాలని జూన్ మాసం తరువాత ఖాళీ చేసి వాళ్ల రాజధాని నగరమైన అమరావతికి వెళ్లిపోతున్న సందర్భంగా, వారు ఖాళీ చేసిన భవనాలను ఈ ప్రభుత్వం వాడుకోవడానికి అవకాశం ఉంటుంది. కానీ, దీనికి విరుద్ధంగా ఈ ప్రభుత్వం కొత్త సచివాలయం, కొత్త శాసనసభ, కొత్త శాసనపరిషత్తులను నిర్మించి ప్రజాధనాన్ని వృథా చేయాలని చూస్తోంది.

నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌కి రూ.100కోట్లు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే ఈ కార్పోరేషన్‌కి ఒక సీనియర్ ఐఏస్ అధికారిని కమీషనర్‌గా నియమించాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఒక సీనియర్ ఐఏస్ అధికారి అక్కడ లేకపోవడం వలన అనేక అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకన నడుస్తున్నాయి. కాబట్టి, వెంటనే అక్కడ ఒక సీనియర్ ఐఎఎస్ అధికారిని కమీషనర్‌గా నియమించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

2015లో మహిళల పట్ల చాలా అరాచకాలు జరిగాయి. దేశంలో మహిళలకు నిర్భయ చట్టం తీసుకువచ్చినా, రాష్ట్రంలో షీటీమ్స్ ఉన్నా కూడా వారికి ఇబ్బందులు తప్పడం లేదు. మొన్ననే ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలోని వీణవంకలో కొన్ని సంఘటనలు జరిగాయి. ఆ వీణవంక విషయంలో గౌరవ హోంమంత్రిగారు స్పందించాలని మీద్వారా కోరుతున్నాను. అలాగే మహిళలకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా కల్పించాలని, హైద్రాబాద్ లాంటి నగరాలలో రక్షణ చర్యలను

ముమ్మరంగా చేపట్టాలని, రాత్రిపూట రక్షణకై మహిళా పోలీసులను రక్షణ సిబ్బందిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మూడు లక్షల మంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ ప్రభుత్వం గత సంవత్సరం 43శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అందజేసింది. కానీ, 9మాసాల పిఆర్‌సి బకాయిలను ఉద్యోగస్థుల జిపిఎఫ్ ఖాతాలలో జమ చేస్తామని చెప్పి సంవత్సరం దాటింది. బకాయిలు అందక పోవడం వల్ల వారు చాలా నిరుత్సాహంగా ఉన్నారు. కావున ప్రభుత్వం వెంటనే పిఆర్‌సి బకాయిలను ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

బోదన్‌లో ఉన్నటువంటి ఎంతో ప్రతిష్టాత్మకమైన నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఉంది. అలాగే మెట్‌పల్లిలో మరియు మెదక్‌లో ఉన్నటువంటి నిజాం షుగర్ ఫ్యాక్టరీలని పునరుద్ధరిస్తామని ఉద్యమ కాలంలో కెసిఆర్ గారు వాగ్దానం చేయడం జరిగింది. కానీ, ఇంతవరకు పునరుద్ధరించలేదు. అంతటి ఘన చరిత్ర గల బోధన్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రైవేటైజేషన్ అవ్వడం వల్ల వేలాదిమంది ఉద్యోగులు, లక్షలాదిమంది రైతులు నష్టపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనైనా కెసిఆర్ గారు దానిని తెరిపిస్తారని దానివల్ల తమకు లబ్ధి చేకూరుతుందని కోటి ఆశలతో రైతులు, ఉద్యోగులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. కానీ, ఇంతవరకూ వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా వాటిని త్వరగా పునరుద్ధరించాలని మా పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

11.00 ఉ.

అలాగే గర్భిణీ స్త్రీల కొరకు తేలిక పాటి పనులు, నీటి సంరక్షణ, కాలువ పనులు, త్రాగునీటి సదుపాయాలు, భూ అభివృద్ధి. మన దేశంలో 3 కోట్ల ప్రజలు ఉద్యోగాలు చేస్తున్నారు. గ్రామీణ ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మహిళ, హ్యాండీక్యాప్‌లందరు ఉద్యోగాలు చేస్తున్నారు. దీనికి 0.88 బడ్జెట్ భారతదేశానికి కేటాయించడం జరిగింది. ప్రపంచంలోనే లేదు ఇలాంటి పథకం. ఈ పథకం గురించి చైనా వంటి దేశాలు కూడా చర్చిస్తున్నాయి. కేంద్రప్రభుత్వం నుండి మా నిజామాబాద్ జిల్లాకు అవార్డు లభించింది. అదేవిధంగా రూ1,800కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. కానీ 200కోట్లు కూడా మన రాష్ట్రప్రభుత్వం విడుదల చేయలేదు, దానికి ఏం కారణమనేది మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి అడుగుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డా. ఆర్. భూపతి రెడ్డి (స్థానిక సంస్థలు, నిజామాబాద్): అధ్యక్షా, నేను ఎంఎల్‌సిగా ఎన్నికైనా తర్వాత మొట్టమొదటి శాసన మండలి సభలో ఈ బడ్జెట్‌పైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు, మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వాస్తవంగా చెప్పాలంటే తెలంగాణ ఏర్పడి, దాదాపు 21 నెలల తర్వాత వాస్తవ అంచనాలకు తగ్గట్లుగా, మన రాష్ట్రానికి ఆదాయం ఎంతుంది, కేంద్ర ప్రభుత్వం నుండి మనకు వచ్చేటటువంటి incentives ఎంత, అలాగే sponsored programme ఎంతని మొత్తంగా income assessment చేసుకోవలసిన అవసరమున్నది. ఈ బంగారు తెలంగాణ గురించి మనం ఏవిధంగా అయితే కలలు కంటున్నామో, ఈ రాష్ట్రం వచ్చిన తర్వాత మన లక్ష్యం ఏదైతే ఉందో, ఏ ఏ శాఖలో ఎక్కువ నిధులున్నాయో, వాటిని కేటాయించుకొని మన లక్ష్యానికి చేరుకునే విధంగా ఒక సమగ్రమైన అధ్యయనం చేసి మన గౌరవ ముఖ్యమంత్రిగారు, ఉప ముఖ్యమంత్రిగారు, ఆర్థికశాఖ మంత్రిగారు, మంత్రులు మరియు ఛైర్మన్ గారి సమక్షంలో ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. మన ప్రభుత్వం ఇచ్చినటువంటి socio economic outlook లో ఆదాయం 2004 నుండి 2013 వరకు దాదాపు 10 సంవత్సరాల వరకు 14th ఆర్థిక శాఖ, కేంద్ర ప్రభుత్వం వాళ్లు statistics ఇవ్వడం జరిగింది. అందులో మన తెలంగాణ ఆదాయం 49.5 శాతం ఉంటే, కేవలం 39 శాతం మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయం 50.5 శాతం ఉంటే, వారు 61.5 శాతం వరకు ఖర్చు పెట్టడం జరిగింది. ఇప్పుడున్న మన తెలంగాణ రాష్ట్రంలో నూటికి నూరు శాతం డబ్బులు వాడుకోవడానికి అవకాశం వచ్చింది. అలాగే వ్యవసాయ రంగానికి, సాగునీటి కొరకు నీళ్లు అందించే విధంగా మన ప్రభుత్వం పెద్దపీట వేయడం జరిగింది. అదేవిధంగా మన బంగారు తెలంగాణ నిర్మాణానికి మూడు లక్ష్యాలతో ముందుకెళుతుంది. అందులో సంక్షేమం రంగం

ప్రధానమైనది. ఈ సంక్షేమ రంగానికి మన ప్రభుత్వం రూ.13,000కోట్లు ఈ బడ్జెట్‌లో పెట్టడం చాలా అభినందనీయం. దాంట్లో ఎస్సీ సబ్‌ప్లాన్ క్రింద రూ.7,000కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద రూ.3,000కోట్లు అలాగే బిసి, మైనారిటీలందరికి కలిపి పెద్ద ఎత్తున రూ.13,000కోట్లు అంటే 11 శాతం ఈ సంక్షేమ పథకానికి ఖర్చు పెట్టడం జరుగుతుంది. అలాగే ముఖ్యమంత్రిగారు దూరదృష్టితో, తెలంగాణ ప్రజలు ఎవరు కూడా ఉపవాసంతో ఉండకుండా, ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో డిగ్రీ కళాశాలలకు, జూనియర్ కళాశాలలకు, యూనివర్శిటీలకు హాస్టళ్లలో సన్నబియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని ఈ సంక్షేమ పథకంలో అమలు చేయడం జరిగింది.

అదేవిధంగా పేదరికంలో ఉన్న ఆడ పిల్లలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి, మైనారిటీలందరికీ ఈ కళ్యాణ లక్ష్మి ద్వారా రూ.51,000/– ఈ ప్రభుత్వం ఇవ్వడం వలన ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. అదేవిధంగా ఇరిగేషన్‌కు సంబంధించి ఈ రోజు రూ.26,000కోట్లు మన ప్లాన్ ఎక్స్‌పెండీచర్‌లో దాదాపు 30 శాతం బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. మీరు పది నిమిషాలే సమయం ఇచ్చారు అందువల్ల, నేను డాక్టర్ కాబట్టి వైద్య రంగం గురించి మాట్లాడదలచుకున్నాను. ఇంతకు ముందు మనిషికి కావాల్సింది కూడు, గూడు, గుడ్డ అనేవారు. ప్రస్తుతమున్న నాగరికత ప్రపంచంలో మనం 21వ శతాబ్దంలో ఉన్నాం కాబట్టి, మనకు విద్య, వైద్యంతో పాటు ఆరు ప్రధాన అంశాలు అవసరం. మన కేసీఆర్‌గారు విద్యకు పెద్దపీట వేస్తూ, ఇంతకు ముందు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే ఒక సామెత ఉంది. “నేను రాను కొడకో, ప్రభుత్వాసుపత్రికి” అనే ఒక సామెత ఉండేది. కానీ ఇప్పుడు “నడువు కొడకా ప్రభుత్వాసుపత్రికి” అనేస్థితికి తీసుకురావాలన్నది ఈ ప్రభుత్వ నినాదంగా ఉంది.

ఈ రోజు వైద్య రంగమంతా ఎక్కువగా ప్రైవేటు రంగంలోని కార్పొరేట్ చేతిలో ఉన్నది. ఈ ప్రభుత్వం పెద్దఎత్తున గత సంవత్సరం కంటే రూ.1,000కోట్లు అదనంగా ఈ బడ్జెట్‌లో కేటాయించి, మొత్తం రూ.5,900కోట్లు ఈ రోజు వైద్యరంగానికి కేటాయించడం జరిగింది. ముఖ్యంగా ఎమర్జెన్సీ కేర్ ఏదైతే ఉన్నదో దానికి ప్రాముఖ్యత ఇవ్వాలి. ఒక యాక్సిడెంట్ అయిన తర్వాత ప్రమాదం జరిగిన వ్యక్తికి మొదటి గంటలోపల బ్రతికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దానిని golden hour అంటారు. అంటే, మొదట one hour చాలా ముఖ్యమైనది. మన తెలంగాణలో దాదాపు 1600 పై చిలుకు ఇళ్లున్నాయి. మన దగ్గర వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండడం వలన ప్రమాదాలు జరుగుతుంటాయి.

15 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య వయసు గల యువకులు ఎక్కువగా రోడ్డు ప్రమాదంలో చనిపోతుంటారు. వయసుపై బడినవారు ఎక్కువగా క్యాన్సర్ వలన చనిపోతుంటారు. 35 నుండి 60 సంవత్సరాల మధ్య గల వాళ్లు గుండెపోటు ఇంకా కొన్ని రోగాల వలన చనిపోతుంటారు. మన తెలంగాణలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాల వలన సంవత్సరానికి కొన్ని లక్షల మంది చనిపోతుంటారు. కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని 300ల (108) అంబులెన్స్‌లను ఈ ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. దాంట్లో 30 ఎమర్జెన్సీ సర్వీస్ అంబులెన్స్‌లు పూర్తిగా ఆపరేషన్ థియేటర్ లాగా ఉండి, అందులో ఒక వెంటిలేటర్, రెఫ్రిజిరేటర్, మల్టీ మోడల్ ఆక్సిజన్ పెట్టే మానీటర్స్, శిక్షణ పొందిన సిబ్బంది ఉంటారు. ప్రమాదం అయిన స్థలం నుండి ఒక పేషెంట్‌ను మొదటి గంటలో తీసుకురాగలిగితే 99శాతం బ్రతికే అవకాశముంటుంది. ఈ golden hourలో ఎమర్జెన్సీగా చికిత్స చేయాలని ఈ అంబులెన్స్ వ్యవస్థను ప్రభుత్వం పెంచడం జరిగింది. అదేవిధంగా ఊళ్ల నుండి వచ్చే గర్భిణీ స్త్రీలకోసం అవసరమయితే అక్కడే ప్రసవం చేయడానికి ఎమర్జెన్సీ అంబులెన్స్‌లు పెట్టడం జరిగింది.

అదేవిధంగా హైదరాబాద్ నగరంలో సుమారుగా కోటి జనాభా ఉందంటున్నారు. హైదరాబాద్ సెంటర్లో ఉంది. ఏదైన మేజర్ ప్రాబ్లమ్ ఉంటే, దాదాపు పది జిల్లాల నుండి ఈ రోజు హైదరాబాద్ కార్పొరేట్‌కు రావల్సిన అవసరముంది. దానిని దృష్టిలో పెట్టుకొని పెద్దలు ముఖ్యమంత్రిగారు, ఈటల రాజేందర్ గారు, హైదరాబాద్ నలుమూలలో ఒక వెయ్యి పడకలతోటి ఒక మల్టీ స్పెషాలిటి హాస్పిటల్‌ను నిర్మించడం వలన ప్రజల నుండి చాలా మంచి స్పందన వస్తుంది. ఏవైతే కార్పొరేట్ హాస్పిటల్‌లో ప్రాథమిక సౌకర్యాలు

ఉంటాయో, ప్రభుత్వం నిర్మించే ఈ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్‌లో కూడా ప్రాథమిక సౌకర్యాలను అమలు చేయడం జరిగింది. అదేవిధంగా కింగ్‌కోఠి హాస్పిటల్‌ను అప్‌డేట్ చేయడం, అలాగే ఉస్మానియా హాస్పిటల్‌లో ఇప్పుడు 1,500 పడకలున్నాయి. ఇంకా 2,000 పడకుల వరకు పెంచి కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా ప్రతి పేదవాడికి హెల్త్ పాలసీ క్రింద ఈ ప్రభుత్వం అందించడం జరుగుతుంది.

అదేవిధంగా మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం ఉండాలి. అందువల్ల ఈ గర్భిణీ స్త్రీలకు, 6 సంవత్సరాలలోపు చిన్న పిల్లలకు ఈ అంగన్‌వాడి స్కూల్లో సన్నబియ్యం, ఒక గ్లాస్ పాలు, ఒక అరటిపండు, గుడ్డు కూడా ఇవ్వడం జరుగుతుంది. నేషనల్ యావరేజ్‌లో infant mortality దాంట్లో ఒక వెయ్యి మంది నూతన శిశువులు జన్మిస్తే, దాంట్లో నేషనల్ లెవల్‌లో 40 మంది చనిపోవడం జరుగుతుంది. మన తెలంగాణలో మరణాల రేటు 39 ఉండేది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 28కి తగ్గిపోవడం జరిగింది. దానిని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ఇంకా 20కి తగ్గించే ప్రయత్నం చేస్తుంది. అదేవిధంగా త్రాగు నీటి విషయంలో చూసినట్లయితే దాంట్లో వైరల్ ఇన్‌ఫెక్షన్, హెపటైటీస్, డయేరియా వంటి రోగాలు వస్తున్నాయి. అందువల్ల ప్రభుత్వం పెద్ద ఎత్తున మిషన్ భగీరథను రూ.40,000కోట్లతో ప్రతి ఆడపడుచూ బిందె పట్టుకొని బయటకు రాకుండా ఉండడానికి, ప్రతి ఇంటికి 130 నుండి 150 లీటర్ల వరకు ప్యూరిఫైడ్ వాటర్ ఇవ్వాలని నిర్ణయించింది. కాబట్టి ఇంత చక్కటి బడ్జెట్‌ను రూపకల్పన చేసినందుకు ముఖ్యమంత్రిగారికి, ఆర్థికశాఖ మంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి (స్థానిక సంస్థలు, రంగారెడ్డి): అధ్యక్షా, ఈ రోజు రెండవసారి ఎన్నికైన తర్వాత మొదటిసారి బడ్జెట్‌పై మాట్లాడేందుకు అవకాశమిచ్చిన ఛైర్మన్ గారికి, గౌరవ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇవ్వాళ బంగారు తెలంగాణకోసం మంత్రులు, ఆర్థిక శాఖ మంత్రి అయిన ఈటల రాజేందర్‌గారు, సంబంధిత శాఖ మంత్రిగారితో సమీక్షచేసి స్వయాన ముఖ్యమంత్రిగారే 1,30,000 కోట్లతో ఈ రోజు బడ్జెట్‌ను రూపకల్పన చేయడం జరిగింది. దానిలో ముఖ్యంగా చాలా మంది గౌరవ సభ్యులు గత మూడు రోజులుగా మాట్లాడుతున్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రం పెట్టనంత బడ్జెట్ ఈ రోజు సాగునీటికోసం రూ.25,000కోట్లతో మిషన్ కాకతీయ పథకాన్ని బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఇవ్వాళ ముఖ్యమంత్రిగారి సంకల్పంతో సాగునీరుకు కోటి ఎకరాలకు నీరు ఇవ్వడం వలన రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీనిలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.8,000కోట్లు, భక్తరామదాసు ప్రాజెక్ట్‌కి రూ.1,152కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతుంది. అందులో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి 3 జిల్లాలున్నాయి. అందులో నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతం. గతంలో 40 నుండి 50 సంవత్సరాలు పాలించిన పాలకులెవరు కూడా నల్గొండ జిల్లాను పట్టించుకోలేదు.

**11.20 ఉ.** విద్యుత్తు విషయంలో తెలంగాణ రాష్ట్రం రాకముందు, ఉద్యమ సమయంలో గత పాలకులు మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడితే ।కట్లు అలుముకుంటాయని చెప్పారు. కానీ అందుకు భిన్నంగా ఈనాడు మన ముఖ్యమంత్రిగారు కనీసం రెప్పపాటు సమయం కూడా కరెంటు పోనివ్వకుండా, నిరంతరాయంగా అటు రైతులకు, ఇటు పరిశ్రమలకు, గృహావసరాలకు విద్యుత్తును అందించగలుగుతున్నారు. మరో పక్క అనేక సంక్షేమ కార్యక్రమాలు, ప్రజోపయోగ పథకాలు అమలు చేస్తూ, అందరి మన్ననలను మన కెసిఆర్‌గారు చూరగొంటున్నారు.

ఇక రోడ్ల విషయానికి వస్తే, పంచాయత్ రాజ్ గాని, ఆర్ అండ్ బి రోడ్లు గాని గతుకులు, గుంటలే. కనీసం మరమ్మతుల కొరకు నిధులు కావాలన్నా, మంత్రిగారి చుట్టూ సంవత్సరాల తరబడి తిరిగినా, కోటి రూపాయలు కూడా ఇవ్వలేని పరిస్థితి. కానీ ఈ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో పంచాయతీ రాజ్ రోడ్లకొరకు రూ.600 కోట్లు బి.టి. రోడ్లరెన్యువల్‌కు మరియు కొత్త రోడ్లకు కేటాయించడం జరిగింది. ఆర్ అండ్ బి రోడ్లుగాని, బ్రిడ్జిలుగాని, మండల కేంద్రానికి డబుల్‌లేన్ రోడ్లు, జిల్లా కేంద్రానికి నాలుగు లేన్ల రోడ్లు, పంచాయత్ రాజ్

బడ్జెటులో రూ.10,000 కోట్లు కేటాయించడం జరిగింది. భారీ మొత్తాలను కేటాయించి, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ, బంగారు తెలంగాణగా ముందుకు సాగుతున్నది కాబట్టి, రాజకీయాలకు అతీతంగా, మనందరం కలిసికట్టుగా పాటుపడదామని కోరుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ, నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను. జై తెలంగాణ.

శ్రీ నారదాసు లక్ష్మణరావు (స్థానిక సంస్థలు, కరీంనగర్): అధ్యక్షా, 2016-17వ సంవత్సరానికి ఆర్థిక మంత్రి శ్రీ ఈటల రాజేందర్‌గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రసంగించడానికి నాకు అవకాశం కల్పించినందుకు మొదటగా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

సుదీర్ఘ పోరాటాలు, అనేక త్యాగాలు, కెసిఆర్‌గారి ఆమరణ దీక్ష తరువాత మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో ప్రజలు భౌగోళికంగా, రాజకీయంగా విముక్తులైనారు. కానీ, ఆర్థికంగా, సాంస్కృతికంగా, సామాజికంగా ఇంకా అభివృద్ధి కావలసినటువంటి అవసరం ఉంది. మనం ఎంతో కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. తరువాత ఎంతో ఇష్టపడి ప్రజలు తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నుకున్నారు. అటువంటి పరిస్థితుల్లో ఇప్పుడు కొత్త రాష్ట్రం, కొత్త పరిపాలన సరికొత్త పంథాలో ఈ ప్రభుత్వం కొనసాగిస్తున్నది.

ఇటువంటి నేపథ్యంలో ఈ రాష్ట్రాన్ని ఏ రకంగా అభివృద్ధి పరచాలి, దేశం మొత్తం మీద దీనిని ఒక ఆదర్శ రాష్ట్రంగా ఎలా నిలబెట్టాలి అనే లక్ష్యంతో కెసిఆర్‌గారు, ఆర్థికమంత్రిగారితో కలిసి, అన్ని ప్రభుత్వ శాఖల కార్యదర్శులతో సమీక్షలు జరిపి, ఒక గొప్ప బడ్జెటును రూ.1,30,415 కోట్లతో ప్రవేశపెట్టడం జరిగింది.

సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని సర్వతోముఖంగా తీర్చిదిద్ది, దానిని బంగారు తెలంగాణగా మార్చుకోవడం అనేది ఇప్పుడు మనందరి ముందు ఉన్న ప్రధాన లక్ష్యం. అందుకొరకే ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడంతో పాటు, ఒక సంక్షేమ రాష్ట్రంగా, మానవ వనరులను అభివృద్ధి చేసి, ఈ యొక్క బడ్జెటును రూపొందించాలనే ఉద్దేశ్యంతోటి, తెలంగాణ ఆత్మను రాష్ట్ర బడ్జెటుకు జోడించి ఈ బడ్జెటును తయారు చేసారు. ఇది ఏదో ఒక మూస పద్దతిలో తయారైన బడ్జెటు కాదు అధ్యక్షా. దీని తయారీలో ఒక కాన్సెప్ట్ ఉంది. గొప్ప ఫిలాసఫి ఉంది. ఈ రాష్ట్రాన్ని సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దడం ఇందులో ఇమిడి ఉన్న ఫిలాసఫి. కాన్సెప్ట్ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం. ఈ రెండిటి మేళవింపుతో ఈ బడ్జెటుకు రూపకల్పన జరిగింది. అయితే యాభై ఎనిమిది సంవత్సరాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు కోల్పోయింది ఏమిటో, మరి ఇప్పుడు జరగవలసిన అభివృద్ధి ఏమిటో అనేటటువంటి విషయాలను ఇప్పుడు కాదు, ఆ నాడే పన్నెండు సంవత్సరాలు, ఉద్యమ కాలంలో మేధోమథనం జరిపి, ఎంతో సమగ్ర అధ్యయనం తరువాత, సుదీర్ఘ చర్చల తరువాత తయారుచేయబడిన ఒక గొప్ప బడ్జెటు ఇది. దీనికి ఒక దశ ఉంది, దిశ ఉంది. ఈ బడ్జెటు ఒక ప్రగతి కాముక, నిర్మాణాత్మక, మానవాభివృద్ధి బడ్జెటు ఇది.

బడ్జెటు అనగానే చాలామంది ఎక్కడ బడ్జెటు ప్రవేశపెట్టినా, ఎవరు ప్రవేశపెట్టినా ఒకే రకమైన అంశాలను విశ్లేషించడం జరుగుతుంది. అవి ఏమిటంటే మొత్తం బడ్జెటు ఎంత, అందులో ప్లాన్ వ్యయం ఎంత, నాన్ ప్లాన్ వ్యయం ఎంత, ఏ రంగానికి ఎంత కేటాయించారు, జిడిపి వృద్ధి రేటు ఎంత సాధించారు, వచ్చే ఏడాది ఎంత పెరుగుతుంది, అనే లెక్కలు అంచనా వేస్తున్నారు. దీనిపై ఆధారపడే ఇది మంచి బడ్జెటా, కాదా అన్నది తేల్చేస్తున్నారు. కాని బడ్జెటు విశ్లేషించే పద్ధతి అది కాదు. బడ్జెటును విశ్లేషించే విధానంలో ఈ రోజు అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. బడ్జెటు అంటే అంకెలు, సంఖ్యలు, జమాఖర్చుల పట్టికకాదు. బడ్జెటు అంటే ప్రజల ఆశలు, ఆకాంక్షలు, వారి అవసరాలు, కోరికలు, వీటన్నిటినీ మించి తెలంగాణ గుండె చప్పుడును వినిపించడమే ఈ బడ్జెటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

అందుకొరకే ఈ బడ్జెటు ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించడం కంటే మానవాభివృద్ధి సాధించడమే ముఖ్యంగా, మానవ వనరులను పెంపొందించడమే ఉద్దేశ్యంగా కెసిఆర్‌గారు

బడ్జెటు రూపకల్పన చేయడం జరిగింది. మానవ వనరుల అభివృద్ధి జరిగినప్పుడే ఏ రాష్ట్రమైనా, దేశం అయినా అభివృద్ధి చెందుతుందన్నది మన ముఖ్యమంత్రిగారి ప్రగాఢ విశ్వాసం. రూ. 1,30,415 కోట్లతో ఈ బడ్జెటును ప్రవేశపెట్టినారంటే, ఇందులో వారి యొక్క దూరదృష్టి, విజ్ఞత మనకు కనబడుతుంది. చాలామంది బడ్జెటులో ఇంత పెద్దమొత్తం పెట్టారు, ఇది ఖర్చుకాదు, ఈ అప్పులు ఎలా తీరుతాయి అని విమర్శలు చేస్తున్నారు. మనసుంటే మార్గం ఉంటుంది. ఏ అప్పుకైనా ఒక అర్థవుంటుంది. తీసుకువచ్చిన అప్పులు దేనిమీద ఖర్చుపెడుతున్నాము, మరల దానిని ఏ విధంగా తీర్చాలి అనే ప్రణాళికలు లేకుండా, ఇక్కడ ఎవరూ అప్పులు చేయడం లేదు. నేను ఈ మధ్యన "నమస్తే తెలంగాణ" లో ఒక ఆర్టికల్ చదివాను. రమేష్‌హజారి అనే పాత్రికేయుడు దానిని రాసాడు. దాని యొక్క శీర్షిక " Telangana rich Dad.. KCR" .

Rich Dad, Poor Dad అనేటటువంటి నవల 1997లో రాబర్ట్ ఫియోసాకి అనేటటువంటి అమెరికాకు చెందినటువంటి రచయిత దానిని రాసాడు. దానియొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆర్థికంగా మనం ఎదగాలంటే ముందు మన దృక్పథంలో మార్పు రావాలనేది అందులోని సారాంశం. ఒక కుటుంబాన్ని నడిపే వ్యక్తి, తన ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా, ధనిక మానసిక స్థితిలో ఉండి, richగా ఆలోచించినప్పుడే ఆ కుటుంబంగాని, లేదా ఆ రాష్ట్రం గాని అభివృద్ధి చెందగలదు. బీద మానసిక స్థితిలో ఉండి, ఆలోచించినట్లయితే ఫలితాలు రావని ఆ నవలలోని ముఖ్య సారాంశం. ఆ విధంగానే మన కెసిఆర్‌గారు Rich Dad మాదిరిగా ఆలోచించి, తెలంగాణ ప్రజల జీవితాలను మార్చడానికి, 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీని స్థాపించి, దానికొక రాజకీయ స్వరూపం ఇచ్చి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. అందులో వారి Rich Dad ఆలోచనా విధానం ఇమిడి ఉంది. అంతేకాదు, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో కూడా వారి Rich Dad ఆలోచనతో ముందుకు నడిచారు. ఈ రాష్ట్రబడ్జెటును ప్రవేశపెట్టడంలో ఆ విషయాలన్నీ మనకు కనబడుతున్నాయి.

ఆర్థికంగా ఎదగాలంటే ముందు మన ఆలోచనలు గొప్ప స్థాయిలో ఉండాలి అనే ఆలోచనతో బడ్జెటును తయారు చేసారు. తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రం అని కెసిఆర్‌గారు పదేపదే చెబుతుంటారు. అంతేకాదు. తెలంగాణ సమాజం కూడా ధనిక భావజాలం కలిగినటువంటి సమాజం. అందుకొరకే అబ్దుల్ కలాం గారు "ఉన్నతంగా స్వప్నించు, దానిని సాధించడానికి కష్టపడు" అనే నినాదాన్ని కెసిఆర్‌గారు పుణికిపుచ్చుకుని, ఈ రాష్ట్రాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి నిత్యం శ్రమిస్తున్నారు.

వారు తమ క్యాంప్ ఆఫీసులో పెద్ద గూగుల్ మ్యాప్ పెట్టి, తానే ఒక ఆపరేటర్‌గా మారి, ఎక్కడెక్కడ నీటి నిల్వలు ఉన్నాయి, ఎక్కడ ఎంత ఎత్తు ఉన్నది, ఎక్కడ తగ్గుదల ఉన్నది, అనేటటువంటి విషయాలను ఆలోచించి, నీటి నిలువలు ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆ దిశగా నీటిపారుదల ప్రాజెక్టులకు రీడిజైన్ చేసి, ఇంజనీర్లకు దిశా నిర్దేశ్యం కూడా చేయగలుగుతున్నారు.

సమాజంలోని పౌరులందరూ బాగుపడితేనే, ఆ రాష్ట్రంగాని, ఆ దేశం గాని బాగుపడినట్లని మన ముఖ్యమంత్రిగారి భావన. అందుకే మూస పద్ధతిలో కాకుండా, మానవ వనరులను అభివృద్ధి చేయాలి అనే ఉద్దేశ్యంతో మానవాభివృద్ధికి ఈ బడ్జెటులో పెద్దపీట వేయడం జరిగింది. మానవాభివృద్ధి అంటే ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయి, వారి ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయి, ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉన్నాయి, ఎంతకాలం జీవిస్తున్నారు, చదువులు ఎలా ఉన్నాయి, ఎంత భద్రతగా జీవిస్తున్నారు, ఎంత సుఖసంతోషాలతో ఉన్నారు, ఇటువంటి అంశాలన్నీ మానవ వనరులకు సంబంధించినవే. అందుకే మానవ వనరులను అభివృద్ధి పరచాలని ఈ బడ్జెటులో కేటాయింపులు చేయడం జరిగింది. అందులో భాగంగా పౌరులకు మంచి విద్యను అందించడానికి, విద్యా రంగానికి రూ.10,700 కోట్లను కేటాయించడం జరిగింది.

ప్రజలు మంచి ఆరోగ్యంగా ఉన్నప్పుడే రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తారనే ఉద్దేశ్యంతో, ఈ బడ్జెటులో రూ.5967 కోట్లు వైద్య రంగానికి కేటాయించడం జరిగింది. మన దేశానికి

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రజలకు సురక్షితమైన మంచినీటిని ప్రభుత్వాలు అందించలేకపోయాయి. రూ.40,000 కోట్లతో మిషన్ భగీరథ అనే ఒక మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, వచ్చే మూడు ఏళ్ల లోపల ప్రతి ఇంటికి మంచినీటిని అందిస్తామని, ఆ వ్యవధి లోపల ఆ కార్యక్రమం పూర్తి చేయలేకపోతే ఎన్నికల్లో ఓట్లు అడగరాఅని ధైర్యంగా చెప్పగలిగారంటే, దాని అమలులో వారికి ఎంత చిత్త శుద్ధి ఉన్నదో మనకు అర్థం అవుతుంది. అదే విధంగా మనిషికి సౌకర్యవంతమైన ఇల్లు ఉండాలి. వారు సుఖప్రదంగా జీవించాలి అనే ఉద్దేశ్యంతో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి భారీగా రుణం సేకరించి, వాటి నిర్మాణానికి పూనుకోవడం వారిలో గల మానవీయ కోణానికి నిదర్శనం. పౌరులకు మంచి ఆహారంలో భాగంగా సన్న బియ్యం అందించడం, మనిషికి ఆరు కిలోల చొప్పున బియ్యం అందించే పథకానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగింది.

ప్రపంచం అంతటా పారిశ్రామికీకరణ జరుగుతుంటే, తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేయడం అభినందించదగ్గ విషయం. వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో రూ.6759 కోట్లను కేటాయించడం జరిగింది. సాగునీటి ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిలో చాలా ప్రధానమైనవి. రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీరు అందించడం కోసం సాగునీటి ప్రాజెక్టుల కొరకు రూ.25,000 కోట్లను ఏకమొత్తంగా ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అందులో భాగంగా చెరువుల పునరుద్ధరణ కొరకు మిషన్ కాకతీయ పథకం చేపట్టడం జరిగింది. దీనికి గాను రూ.40,000 కోట్లను నిర్ణయించారు.

విద్యుత్తును నిరంతరాయంగా అందించాలని, 24,000 MW. కరెంటును ఉత్పత్తి చేయడానికి రూ.91,500 కోట్లను అంచనాగా వేసి, విద్యుత్ ప్రాజెక్టులను ప్రారంభించుకోవడం జరిగింది. రైతులకు రుణ మాఫీ కొరకు రూ.4,251 కోట్లను కేటాయించడం జరిగింది. ప్రజలు స్వయం సమృద్ధిని సాధించుకునే వరకు, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేవరకు, వారి ఆలనాపాలనా, సంక్షేమం చూడడం ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వం యొక్క బాధ్యతగా గుర్తించి, సంక్షేమ రంగానికి రూ.13,400 కోట్లను ఈ బడ్జెట్‌లో కేటాయించి, ఈ రాష్ట్రాన్ని సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కృషిచేస్తున్నారు. నేత, గీత, బీడీ కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, వితంతువులు, వృద్ధులు, వికలాంగులు మొత్తం ముప్పై ఐదు లక్షల మందికి ఆసరా పింఛన్ల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నారు.

చివరగా అధ్యక్షా, కౌటిల్యుని రాజనీతి, అశోకుని దార్శనికత, ఒక ఇల్లాలికి ఉండే ఇగురంతో పాటు, కెసిఆరిజాన్ని జోడించి రూపొందించినటువంటి మానవాభివృద్ధిని సూచించేటటువంటి బడ్జెట్ అధ్యక్షా ఇది. అందుకొరకే ఇటువంటి గొప్ప బడ్జెటును రూపొందించినటువంటి కెసిఆర్‌గారు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతారు. ఈ బడ్జెట్‌లో కేటాయించిన పద్దులన్నీ ఖర్చు కావాలని, ఫలితాలు ప్రజలకు అందాలని, తద్వారా బంగారు తెలంగాణ నిర్మాణం జరగాలని ఆశిస్తూ, ఈ బడ్జెటుకు నా సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ముగిస్తున్నాను. జై తెలంగాణ.

**11.40 ఉ.** శ్రీ కొండా మురళీధర్ రావు (స్థానిక సంస్థలు – వరంగల్): ఏదైతే మన బడ్జెట్ రూ.1,30,000 కోట్లతో ఉన్నదో అది నిజంగా ప్రజారంజకమైన బడ్జెట్. వచ్చే సమావేశంలో మరలా మాట్లాడతాను, ధన్యవాదాలు.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి (స్థానిక సంస్థలు – మెదక్): బడ్జెట్ ప్రసంగంపై మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. 2016-17 బడ్జెట్ రూపకల్పన చేసిన ఆర్థికమంత్రిగారికి, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి, ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రిగారికి, సభ్యులందరికి నమస్కారాలు తెలియజేస్తున్నాను. నేను ఈ బడ్జెట్ రూపకల్పన చేసినతరువాత, నా అనుభవం, వెనుకటి రోజులు గుర్తుకొచ్చాయి. 2004 రాజశేఖర్ రెడ్డిగారు గెలిచినప్పుడు, అంతకు ముందు ఉన్న చంద్రబాబుగారు పాలించినప్పుడు బాగా పరిపాలిస్తాడనే అభిప్రాయం కలిగినప్పుడు, నిజంగా పరిపాలించగలడా? మా ముఖ్యమంత్రి వచ్చిన రెండు మాసాలలోనే ఆయన చాతుర్యం చూపించారు. ఈనాడు కె. చంద్రశేఖర్ రావు గారు ప్రవేశపెట్టిన బడ్జెట్, వచ్చిన 2 సంవత్సరాలలోనే పరిపాలించిన తీరు చూసిన తరువాత చాలా సంతృప్తిగా ఉంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన బడ్జెట్‌గా దీనిని భావిస్తున్నాను.

నేను కూడా మూడవ సారి ఎన్నికై ఇక్కడికి రావడం ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. 2016-17 బడ్జెట్ రూ.1,30,000 కోట్లతో ప్రవేశపెట్టి, ఆర్థికవృద్ధి 11.67% ని పెంచినందుకు సంతోషాన్ని కలిగిస్తుంది. రాష్ట్రంలో జలవనరులు పెంచి బీడుభూములను వ్యవసాయానికి అనుగుణంగా మార్చడానికి కోటి ఎకరాలను సాగు చేయడానికి బడ్జెట్‌లో రూ.25,000 కోట్లను కేటాయించడం జరిగింది. రైతాంగం ఆ కోటి ఎకరాలను సాగు చేసి వృద్ధిలోకి వస్తే మనం కన్న బంగారు తెలంగాణ సాధ్యం అవుతుంది.

పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధికి సంబంధించి పార్టీలతో ప్రమేయం లేకుండా ZPTC, MPTC, సర్పంచులు, ZP ఛైర్మన్లు, వీరందరికి గౌరవవేతనాలను పెంచడంతోపాటు, స్వయంగా ప్రభుత్వం ద్వారా అందించడం, గత కాలంలో జిల్లాపరిషత్ వాళ్లే రూపకల్పన చేసుకోవలసి వచ్చేది. కానీ ఈ ప్రభుత్వం రూపకల్పన చేసి ఇవ్వడం చాలా సంతోషాన్ని కలిగించింది. పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీలకు గాను రూ.10,730 కోట్లను కేటాయించింది. పంచాయితీ రాజ్ వ్యవస్థ కేటాయించిన పద్దుల అన్నింటికన్నా ఇది తక్కువ అని నేను భావిస్తున్నాను.

దీనిని మీరు కొంచెం పెంచితే బాగుంటుంది. పంచాయితీ రాజ్ వ్యవస్థగాని, మున్సిపాలిటీలు గాని ప్రజలకు సంబంధం ఉన్న వ్యవస్థలు కనుక వాటికి అవసరాలు ఎక్కువ ఉంటాయి. రోడ్లు, మంచినీటి వ్యవస్థలను ఈ శాఖలు నిర్వహించవలసి వస్తుంది కాబట్టి మరలా ఈ శాఖపై దృష్టి పెట్టి బడ్జెట్ పెంచితే బాగుంటుంది.

సకల సదుపాయాలతో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించడానికి హడ్కో సహాయం తీసుకొని, ఒక లక్ష ఇండ్లు GHMC పరిధిలో, ఒక లక్ష ఇండ్లు జిల్లాలలో చెయ్యాలనే అభిప్రాయంతో హడ్కో నుండి, ఇతర సంస్థలనుండి రుణాలను తీసుకొని 2 లక్షల ఇండ్లు కట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇంత పెద్ద బాధ్యతను తీసుకున్నప్పుడు కొన్ని సమస్యలు ఎదురు అవుతాయి. GHMC, మున్సిపాలిటీల పరిధిలో స్థల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ రోజులల్లో ప్రభుత్వం కేటాయించిన మున్సిపాలిటీలలో, గ్రామపంచాయితీలలో భూములు చాలా ఉన్నాయి. వీటిల్లో బీడు భూములు ఉన్నాయి. పరిశ్రమలు లేవు, ఇవి ఉపయోగకరంగా లేవు, వీటిని తిరిగి తీసుకొని ప్రభుత్వం ఒక రూపాయి కూడా ఖర్చుపెట్టకుండా, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించడంలో ఉపయోగపడతాయని నేను ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను. ముఖ్యంగా పటాన్‌చెరువు నియోజకవర్గంలో ఎక్కడ కూడా స్థలం లేదు, దానికి ఒక్కటే మార్గం నాకు కనిపిస్తుంది. ఒకచోట బ్రిక్స్ యూనిట్‌కు కేటాయించిన 100 ఎకరాలు, voltas కంపెనీకి 80 ఎకరాలు ప్రభుత్వం తిరిగి తీసుకుంటే చాలా ఉపయోగపడుతుంది. ఇదివరకు ఎలాట్ చేసినప్పుడు ఎకరా రూ.13,000లకు కేటాయించారు. ఇప్పుడు అది చాలా రేటు పెరిగింది. దానిలో వారు ఎటువంటి పరిశ్రమలు నడపటం లేదు కాబట్టి ప్రభుత్వం కట్టాలన్న ఇండ్లను అక్కడ కడితే ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

మిషన్ భగీరథ క్రింద నల్లా ద్వారా నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో అవుటర్ రింగ్‌రోడ్‌లో కూడా 190 గ్రామాలకు ఇవ్వాలని, ఎక్కువ జనాభా కలిగిన ప్రాంతం కాబట్టి నీటి ఇబ్బందులు రాకుండా గోదావరి జలాలను తీసుకొస్తున్నాం. వాటిని కూడా ఈ ప్రాంతాలకు ఇస్తే బాగుంటుందని వాటికి రూ.4,800 కోట్లు కేటాయించారు. దీనిద్వారా ప్రజలకు చాలా మేలు జురుగుతుంది.

రహదారి మరియూ రోడ్ల, భవనాల శాఖః ఈ శాఖ పరిధిలో రోడ్లు మరియూ బ్రిడ్జీల నిర్మాణానికి రూ.3,300 కోట్లు కేటాయించారు. భవన నిర్మాణానికి రూ.457 కోట్లు కేటాయించి రోడ్లు, మరమ్మత్తుల కోసం కేటాయించారు. మేము ఎన్నడూ చూడని విధంగా సింగిల్ రోడ్లు అన్నీ డబుల్ లేన్ రోడ్లుగా, మరికొన్ని ఫోర్ లేన్ రోడ్లుగా మార్చారు. ఈ రోజు ప్రజలు చాలా సంతోషపడుతున్నారు. రోడ్ల నాణ్యాత కూడా బాగుంది. వీటి నిర్మాణానికి మన మంత్రులు, పర్యవేక్షకులు అందరూ చాలా మంచిగా నిర్వహించి వాటి నాణ్యత విషయంలో చాలా శ్రద్ధ తీసుకుంటున్నారు.

వ్యవసాయం, సహకార మార్కెట్: రైతుల సంరక్షణ కోసం ప్రభుత్వం గతంలో 50% రాయితీ ఇచ్చేది కాని నేడు దానిని 25% పెంచి మొత్తం 75% కు పెంచడం జరిగింది. సహకార మార్కెటింగ్ శాఖకు రూ. 6,759 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. రైతుల పక్షపాత ప్రభుత్వంగా అందరూ భావిస్తున్నారు.

కళ్యాణలక్ష్మి: ముఖ్యమంత్రిగారి ఆలోచనలలో వచ్చిన పథకమే ఈ కళ్యాణలక్ష్మి పథకం. ఆడపిల్లల తల్లిదండ్రుల కష్టాలను అర్థంచేసుకున్న ముఖ్యమంత్రిగారు మొత్తం పెళ్లి బాధ్యత కాకపోయిన నేను ఉన్నానంటూ పెళ్లికి రూ.51,000 లను అందజేయడం జరుగుతుంది. దీని క్రింద రూ. 738 కోట్లు కేటాయించారు. షాదీ ముబారక్‌కు కూడా అలానే అందజేయడం జరుగుతుంది. దీని క్రింద రూ. 1,204 కోట్లను కేటాయించడం జరిగింది. మైనారిటీలందరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొంది చాలా సంతోషపడుతున్నారు.

విద్యుత్: గతకాలంలో రోజు విద్యుత్ 6 గంటలు పోవడం జరిగింది. నేటి మన తెలంగాణ ముఖ్యమంత్రిగారు నిమిషం కూడా విద్యుత్ పోకుండా సరఫరా చేస్తున్నారు. తన శ్రద్ధ వలన జరుగుతుంది కాని ఛూ మంతర్ చేసేది కాదు. దీని క్రింద రూ.91,500 కోట్లు కేటాయించడం జరిగింది. ఒక సోదరి అడిగింది ఈ అప్పులు ఎలా తీరుస్తారు అని? ఎవరూ అయితే అప్పులు చేస్తారో వాళ్లే అభివృద్ధి చేయగలరు, ఎవరు అయితే వృద్ధి చేయగలరో వారే అప్పులు తీర్చ గలరు అని చెప్పగలను.

ఆసరా పెన్షన్స్ : రాజశేఖర్ రెడ్డి గారి హయంలో రూ.75 ఉన్న ఫించన్‌ను రూ.200లకు పెంచడం జరిగింది. కాని కొంతమంది మిగిలిపోయారు. నాకు ఒక ఆలోచన వచ్చింది నేను పుట్టిపెరిగిన గ్రామంలో పింఛన్‌లు దొరకనివారికి 6 సంవత్సరాలుగా ప్రతి నెలా 150 మందికి రూ.200 చొప్పున ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.200 లను రూ.1,000 చేసి, పింఛన్ లేని వ్యక్తి లేడు అన్న విధంగా చేశారు. నేను పింఛన్ ఇచ్చేవారిలో 120 మందికి రావడం లేదు. నాకు వచ్చే జీత, భత్యాన్ని ప్రజలకు ఇవ్వదలుచుకున్నాను. ఇప్పుడు 30 మంది మాత్రమే పింఛన్‌లు దొరకని వారు ఉన్నారు.

మున్సిపల్ శాఖ: దీని అభివృద్ధి కోసం వరంగల్ కార్పోరేషన్‌కు రూ.300 కోట్లు, రామగుండం, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ ఒక్కొక్క కార్పోరేషన్‌కు దానికి రూ. 100కోట్లు కేటాయించడం జరిగింది. మిగతా వాటికి కూడా రూ.500 కోట్లు కేటాయించి పట్టణాలు కూడా అభివృద్ధి చెందాలని ఈ విధంగా ప్రభుత్వం వైద్యం, విద్యా, విద్యుత్, మార్కెటింగ్ వివిధ రంగాలలో కృషి చేస్తుంది.

సంక్షేమ రంగం: సమాజంలోని అన్ని కులాలవారు బాగుపడాలనే ఉద్దేశంతో రూ.7,112 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 3,752 కోట్లు, బీసీ లకు 2,538 కోట్లు, మైనారిటీలకు రూ. 1,204 కోట్లు, మహిళలకు రూ.1,553 కోట్లు కేటాయించింది. బ్రాహ్మణ కులాలకు రూ.100 కోట్లు కేటాయించింది.

పరిశ్రమలు: దీనిలో 15 రోజులలోగా అనుమతులు ఇవ్వాలి. అవి అన్ని ఒకేచోట ఉండాలి. ఒకవేళ నెలరోజుల లోగా ఇవ్వకపోతే ఇచ్చినట్టుగా భావించి పరిశ్రమలను నెలకొల్పవచ్చు. మూతపడ్డ పరిశ్రమలను తెరిపించాలి లేదా ప్రభుత్వం వాపస్ తీసుకోవాలి. PAC కమిటీని తీసుకొని పెళ్లి 6 పరిశ్రమలను చూపించడం జరిగింది. అందులో ఒక పరిశ్రమని ఈ ప్రభుత్వం తీసుకొని G.O ఇచ్చి దానిలో పెద్ద మార్కెట్‌ను పెట్టడం జరిగింది. ఇంత చక్కటి అవకాశం ఇచ్చిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**12.00 మ.** శ్రీ పురాణం సతీష్ కుమార్ (స్థానిక సంస్థలు – ఆదిలాబాద్): అధ్యక్షా, తొలి తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి నాయకత్వంలో ఆర్థికశాఖామాత్యులు ఈటల రాజేందర్‌గారు ప్రవేశపెట్టిన మూడో బడ్జెటుపై ప్రసంగించడానికి అవకాశం కల్పించిన ఛైర్మన్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో సమైక్య పాలకుల వివక్షకి, దోపిడీకి, అన్యాయానికి తెలంగాణ ప్రజలు గురైన సందర్భంలో, సుదీర్ఘ పోరాటం తర్వాత, తెలంగాణ ప్రజల ఆకాంక్షమేరకు, యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని ఏకం చేసి,

కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, గజిటెడ్ అధికారులు, కార్మిక సంఘాలను ఏకం చేసి, వాళ్లందరినీ పోరాటంలో భాగస్వాములను చేసి కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగింది. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సమస్యలు తెలిసిన నాయకత్వానికి, ఉద్యమ పార్టీకి తెలంగాణ ప్రజలు ఈరోజు పట్టం కట్టడం జరిగింది. ఈ తరుణంలో, ఈరాష్ట్రంలో స్వీయ పాలనలో ప్రజలు ఈప్రభుత్వంపై కొన్ని ఆశలు, ఆశయాలు పెట్టుకున్నారు. 2014-15, 2015-16 బడ్జెట్లలో లెక్కలు తేలక పూర్తి స్థాయిలో బడ్జెట్లు ప్రవేశపెట్టలేని పరిస్థితుల్లో, 2016-17లో పూర్తిస్థాయి బడ్జెటు ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రిగారే స్వయంగా ఒకనెల రోజుల నుంచి అన్ని శాఖల అధికారులను పిలిపించుకొని చర్చోపచర్చలు జరిపిన పిమ్మట, ప్రజలందరికీ అవసరమైన, ఆమోదయోగ్యమైన బడ్జెటును ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగింది.

(గౌరవ డిప్యూటీ ఛైర్మన్ శ్రీ నేతి విద్యాసాగర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఆంధ్రప్రదేశ్ రీ-ఆర్గనైజేషన్ చట్టం, 2014లో మన రాష్ట్రానికి సంబంధించి పొందుపరిచినవి ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని మనవి చేస్తున్నాను. మొన్న కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెటుపై కోటి ఆశలతో ఎదురు చూశాం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఏమైనా నిధులు కేటాయిస్తారేమోనని ఆశ పడ్డాం. కేవలం రూ.450కోట్లు మాత్రమే ఇచ్చి వాళ్లు చేతులు దులుపుకున్నారు. హైకోర్టు విభజన, ఉద్యోగుల పంపిణీ, ప్రభుత్వ రంగ సంస్థల విభజన మొదలైన అంశాలను పెండింగులో పెడుతూ ఈరోజు కేంద్ర ప్రభుత్వం మనపై చిన్నచూపు చూస్తున్న సందర్భం ఉంది. వీటన్నింటిపై ఈరాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకులకు ఉలుకూపలుకు లేదు. ఈ రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న తమ పార్టీపై పోరాటం చేయవలసిన సందర్భంలో వీళ్లు ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉండడం నిజంగా శోచనీయం. అయినా కూడా ఉన్న నిధులతో, ఈరాష్ట్రంలో ఉన్న వనరులతో, కెసిఆర్ గారు చాణక్య నీతితో ఒక మంచి బడ్జెటును ప్రజల ముందుకు తీసుకరావడం జరిగింది. ఆరోజు ఉద్యమం జరిగిందే నీళ్లు, నిధులు, నియామకాలపై.

దాంట్లో భాగంగా ఈరోజు సాగునీటి రంగానికి ఈప్రభుత్వం పెద్ద పీట వేస్తోందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈ సభలో కూర్చున్న ప్రతిపక్ష సభ్యులకు నేను ఈవిషయంపై మాట్లాడితే కొంత ఇబ్బంది కలగవచ్చు. గత పాలనలో పాలకులు సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల, సాగునీటి రంగానికి నిధులు కేటాయించకపోవడం వల్ల, అంటే సాగునీరు మన పంట పొలాలకి రాకుండా చేయడంతో యావత్ తెలంగాణ ప్రాంతంలో ఉన్న రైతాంగం పరిస్థితి ఆత్మహత్యలకు దారితీసిందనే విషయాన్ని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. 1250టియంసిల నికర జలాలు, 150టియంసిల మిగులు జలాలు వాడుకోవడానికి మనకు హక్కు ఉన్నా, వాటిపై బ్యారేజీలు కట్టకుండా, ఆ నీటిని ఆపకపోవడం వల్ల, ఆ నీటిని ఒడిసి పట్టుకోకపోవడం వల్ల తెలంగాణ రైతాంగం నష్టానికి గురి చేసి, ఆ నీటినంతటినీ తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు తీసుకెళ్లి వాళ్లకి మేలు చేసే విధంగా ఆనాటి సీమాంధ్ర పాలకులు కుట్ర చేశారు.

ఆరోజు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు గోదావరి మరియు కృష్ణా నదులపై 400 బ్యారేజీలు కట్టి ఆ రాష్ట్రాల ప్రజలకి, ఆ రాష్ట్రాల రైతాంగానికి న్యాయం చేసే విధంగా పాటుపడుతున్నపుడు, మనకు హక్కు ఉన్నా, ఆనాటి ప్రభుత్వం బ్యారేజీలు కట్టకుండా నీటిని ఆపలేకపోయింది. దాని ఫలితంగా మన తెలంగాణ ప్రాంతం తీవ్రంగా నష్టపోయింది. మనకి మిగిలింది జీవనదులైన ప్రాణహిత మరియు ఇంద్రావతి. మిగతా నదులన్నీ ఎండిపోయాయి, ఎడారిగా మారిపోయిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. దీనికంతటికీ గతంలో పాలించిన పాలకులే కారణమని మనవి చేస్తున్నాను.

గోదావరి, ప్రాణహిత, పెనుగంగ నదులపై తలపెట్టిన ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో

మొన్న మార్చి 8వ తేదీన మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఒక చారిత్రాత్మకమైన ఒప్పందం చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ మధ్యవర్తిత్వం లేకుండానే కెసిఆర్ గారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ గారిని ఒప్పించి, మెప్పించి, వాళ్లకి నష్టం కలగకుండా, అలాగే ఈ తెలంగాణ రాష్ట్రానికి నష్టం వాటిల్లకుండా ఒప్పందం కుదర్చుకోవడం జరిగింది. ఫలితంగా గోదావరిపై మేడిగడ్డ, ప్రాణహితపై తుమ్మిడిహట్టి, పెనుగంగపై రాజుపేట, చనాక–కొరాట, పెన్‌పహాడ్ ప్రాజెక్టుల నిర్మాణానికి మార్గం సుగమమైంది. ప్రాణహిత మీద నిర్మించే తుమ్మిడిహట్టి ప్రాజెక్టు వల్ల ఆదిలాబాదు జిల్లాను సస్యశ్యామలం అయ్యే పరిస్థితి వచ్చింది. జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరందించే కార్యక్రమం చేపట్టినందుకు ఆజిల్లా ఎమ్మెల్సీగా గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సాగునీటి రంగానికి బడ్జెటులో రూ.25వేల కోట్లు ప్రతిపాదించడం జరిగింది. గతం జోలికి పోదలుచుకోలేదు. గతంలో కేటాయించబడిన నిధుల వివరాలు మాదగ్గర ఉన్నాయి. నేను ఆవిషయాలు మాట్లాడితే అటువైపు కూర్చున్న సభ్యులు మనస్తాపానికి గురవుతారు కాబట్టి గత పాలకులు, గత ప్రభుత్వాల జోలికి పోకుండా మా ప్రభుత్వంతో మేమే కంపేర్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నాను. 2015–16లో సాగునీటి రంగానికి రూ.8966కోట్లు ఖర్చు పెడితే, 2016–17లో రూ.24132కోట్లు అంటే 169.90శాతం అధికంగా ఈబడ్జెటులో సాగునీటి రంగానికి నిధులు కేటాయించడం జరిగింది.

ఈరోజు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన పథకం మిషన్ భగీరథ. 90శాతం వ్యాధులు ఈదేశంలో స్వచ్ఛమైన, నాణ్యమైన మంచినీటిని ప్రభుత్వాలు ప్రజలకు అందించలేని పరిస్థితుల్లో ప్రజలకు వస్తున్నాయని WHO సర్వే చేసి చెప్పడం జరిగింది. దానికి చలించిన ముఖ్యమంత్రిగారు ఈరోజు రూ.40వేల కోట్లతో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది.

మిషన్ భగీరథ ద్వారా 42టియంసిల నీటిని వాడుకొని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఊరికి, ప్రతి ఇంటికీ నల్లా ద్వారా మంచినీళ్లను ఇచ్చే కార్యక్రమమే గాకుండా ఒక సవాలును కూడా విసరడం జరిగింది. వచ్చే ఎన్నికల నాటికి నేను ప్రతి ఇంటికీ నల్లా ద్వారా స్వచ్ఛమైన, పరిశుభ్రమైన తాగునీటిని ఇవ్వలేకపోతే ఓట్లు అడగమని చెప్పిన guts ఉన్నటువంటి ముఖ్యమంత్రి మాముఖ్యమంత్రి కెసిఆర్ గారని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

ఎన్నికల సభలకు వచ్చినపుడు విద్యుత్ రంగానికి సంబంధించి మాముఖ్యమంత్రి గారు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయలేదు. విద్యుత్‌కి సంబంధించి తెలంగాణ ప్రజలు మాతో మూడు సంవత్సరాలు కోఆపరేట్ చేయాలి, మూడు సంవత్సరాల వరకు కరెంటు కష్టాలుంటాయి, ఆ కష్టాలను అధిగమించాలంటే మూడు సంవత్సరాల సమయం నాకు అవసరం పడుతుందని ఆరోజు మన ముఖ్యమంత్రిగారు ఎన్నికల సభలో చెప్పడం జరిగింది. కానీ డిమాండ్ ఎంత వుంది, జనరేషన్ ఎంత అవుతోందనే విషయంపై ట్రాన్స్‌కో, జెన్కోలతో రోజూ రెవ్యూ చేస్తూ, తొమ్మిది మాసాలలోనే కష్టాలను అధిగమించి, ఈరోజు ఎండాకాలంలో కూడా పవర్ కట్ లేకుండా, కరెంటు కోతలను ఎత్తేసిన ప్రభుత్వం టిఆర్‌యస్ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ యల్‌ఓపి గారు మాట్లాడుతూ – పవర్ ప్రాజెక్టులను మాప్రభుత్వం ఉన్నప్పుడే మేము మొదలుపెట్టామని చెప్పడం జరిగింది. ఓ.కె., అవి వాళ్ల ప్రభుత్వం ఉన్నప్పుడే మొదలు ప్రాజెక్టులయితే .. ఆరోజున్న వాళ్ల ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారు – తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రజలు చీకట్లో ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయనే స్వయంగా చెప్పారు. కిరణ్ కుమార్ రెడ్డిగారికి ఈ ప్రాజెక్టులు మొదలైన సమాచారం ఆనాడు లేదా? ఈప్రాజెక్టులు పూర్తయితే తెలంగాణ ఏర్పడినా ఏర్పడకపోయినా తెలంగాణ ప్రజలకు కరెంటు వస్తుందనే సమాచారం ఆయనగారికి లేకుండెనా? ఒకవేళ సమాచారం ఉండి ఉంటే, ఆరోజున ఉద్యమాన్ని నీరు కార్చేందుకు, ఉద్యమకారులను భయభ్రాంతులకు గురి చేసేందుకు, ప్రజలను ఉద్యమం వైపు రాకుండా అడ్డుకోవడానికి ఆరోజున్న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఈసందర్భంగా మేము అనుకోవలసి వస్తుందని మనవి చేస్తున్నాను.

23వేల మెగావాట్ల విద్యుత్‌ను తెలంగాణ ప్రజలకు అందించేందుకు ఈరోజు ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేసుకున్నది. సంక్షేమ రంగం, వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, ఏ రంగం తీసుకున్నా ఉద్యమ ప్రస్థానంలో తెలంగాణ ప్రజలకు చెప్పింది చెప్పినట్లుగా, ఏమి చెప్పి తెలంగాణ ప్రజలను ఉద్యమ బాట పట్టించామో, అవన్నీ కూడా నెరవేర్చడానికి ఈప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. దానికి అనుగుణంగా ఈరోజు బడ్జెటు ప్రవేశపెట్టింది.

ఈరోజు సంక్షేమానికి సంబంధించి కొత్తగా బ్రాహ్మణ కులస్తుల కోసం బ్రాహ్మణ సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం జరిగింది. ప్రత్యేకంగా బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేయడమే గాకుండా బడ్జెటులో రూ.100కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారేనని మనవి చేస్తున్నాను.

ఎండోమెంట్స్ మినిష్టర్ గారు కూడా సభలోనే ఉన్నారు. కామన్ గుడ్ ఫండ్ ద్వారా ఆలయ పునరుద్ధరణకు కేటాయింపులు చేసే వెసులుబాటు మన ప్రభుత్వాలకు ఉండేది. కానీ చారిత్రాత్మక దేవాలయాలను పునరుద్ధరించేందుకు రూ.50కోట్ల నిధిని బడ్జెటులో పెట్టినటువంటి తొలి ప్రభుత్వం టిఆర్‌యస్ పార్టీ ప్రభుత్వం, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ఒక మంచి సూచన చేశారు. ఆసరా పించన్లు వితంతువులకు, వృద్ధులకు ఇస్తున్నాం. అయితే భర్తలు వదలేసిన మహిళలను కూడా ఈ ఆసరా పింఛన్లలో చేర్చాలని నేను కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. వారు దయనీయమైన పరిస్థితుల్లో జీవనాన్ని సాగిస్తున్నారు. భర్తలు వదులుపెట్టిన, విడాకులు తీసుకున్న మహిళలకు కూడా ఈ ఆసరా పెన్షన్ స్కీములో భాగస్వామ్యం కల్పించాలని కోరుతున్నాను.

సమగ్ర కుటుంబ సర్వే జరిపినప్పుడు ఇదే ప్రతిపక్షాలు టిఆర్‌యస్ ప్రభుత్వాన్ని విమర్శించడం జరిగింది. ఈ కుటుంబ సర్వే ద్వారా పెన్షన్లు పోతాయి, దీని వల్ల భూములు పోతాయి, పేదలకు వస్తున్నటువంటి సంక్షేమ ఫలాలు అందకుండా పోతాయని ఆరోజు ప్రతిపక్షాలు విమర్శించడం జరిగింది. గతంలో ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు నెలకు రూ.75లు పెన్షన్‌గా ఇచ్చేవారు. నేను అప్పుడు టిడిపిలో మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నాను. అవి కూడా మూడు నెలలకు ఒకసారి ఇచ్చే వాళ్లు. అది కూడా ఎందుకు ఇచ్చేవాళ్లంటే – మూడు నెలలకు ఒకసారి జన్మభూమి కార్యక్రమం ఉండేది. ఆ కార్యక్రమానికి ప్రజలు రావాలని, ఆ రూ.75ల పెన్షన్ మూడు మాసాలకు ఒకసారి ఇచ్చే వాళ్లు. ఆ కార్యక్రమానికి పెన్షన్లు తీసుకునే వితంతువులు, ముసలోళ్లు తప్ప ఎవరూ వెళ్లేవారు కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు రూ.200లు ఇచ్చేవారు. వాళ్లు 29లక్షల మందికిస్తే, దాన్ని ఐదు రెట్లు పెంచి, నెలకు వెయ్యి రూపాయలు చేసి 30.75లక్షల మందికి ఇచ్చిన ఘనత ఈరోజు టిఆర్‌యస్ ప్రభుత్వానికే దక్కింది. 2016–17లో 35.74లక్షల మందికి ఈ వెయ్యి రూపాయల పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి గారు తీసుకోవడం జరిగింది. చేసినవి మాత్రమే చెబుతున్నాను.

చేయనివి ఏవీ కూడా చెప్పడం లేదు. చేసిన వాటికి సంబంధించి కొంత కంపేరిజన్ చేస్తున్నాం. అధ్యక్షా, ఇది ప్రజల బడ్జెట్. అయితే మొన్న బిజెపి సభ్యులు రామచంద్రరావు గారు మాట్లాడుతూ.. ఇదొక రంగుల కల, కలల బడ్జెట్ అని చదివారు. కానీ ముమ్మాటికీ ఇది జన రంజకమైన బడ్జెట్, ఇది జనం మెచ్చిన బడ్జెట్, ఇది జనం కోసం పెట్టిన బడ్జెట్, ఇది మొత్తానికి మొత్తం జనం బడ్జెటని మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ!

శ్రీ ఫారూక్ హుస్సేన్ (నామినేటెడ్): అధ్యక్షా, ధన్యవాదాలు. తెలంగాణ తల్లి సోనియాగాంధీ గారికి మరియు తెలంగాణ ముద్దు బిడ్డ కెసిఆర్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ గారికి , మా అందరి సహకారంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన కెసిఆర్ గారికి ధన్యవాదాలు. 1969లో నేను తొమ్మిదో తరగతిలో ఉన్నాను, కెసిఆర్ గారు కూడా తొమ్మిదో తరగతిలో ఉండేవారు. ఆనాడు జరిగిన తెలంగాణ

ఉద్యమంలో పాల్గొనే అదృష్టం మాకు దొరికింది. 1969లో తెలంగాణ ఉద్యమాన్ని మొదలు పెట్టిన వారు .. కీర్తిశేషులు, మాజీ మంత్రివర్యులు మదన్‌మోహన్ గారు. హైకోర్టు అడ్వకేటుగా ఉన్న సమయంలో మదన్‌మోహన్ గారికి తెలంగాణకి జరుగుతున్న అన్యాయంపై ఆలోచన వచ్చి డాక్టర్ గోపాలకృష్ణగారిని, ప్రతాప్ కిశోర్ గారిని, జర్నలిస్టు అనంతుల శ్యామోహన్ గారిని కింగ్‌కోఠిలో ఉన్న తన ఇంటికి పిలిచి, ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, తెలంగాణకి జరుగుతున్న అన్యాయంపై జరిపే పోరాటానికి ఒక ఉద్యమ రూపం తీసుకురావాలని సూచించారు. ఆవిధంగా ఆలోచించి నాటిన మొక్క ఈ తెలంగాణ ఉద్యమం. దాన్ని నేడు సిద్ధిపేట బిడ్డ కెసిఆర్ గారు సాధించారని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

12.20 మ. అధ్యక్షా, శ్రీ మదన్ మోహన్ గారు మా గురువు, ఆయన ఈ ఉద్యమ ఆలోచన తీసుకున్నారు. అందుకోసమే,

جناب نائنی نرسمہا ریڈی (Janab Naini Narsimha Reddy): فاروق صاحب! تلنگانہ احتجاج طلبہ اور NGOs نے 1969 میں شروع کیا، بعد میں political leaders "تلنگانہ چاہئے" بول کر مدن موہن کو لائے۔

ఇది శ్రీ మదన్‌మోహన్ గారి ఆలోచన. అందుకని ఈనాటి ప్రభుత్వానికి, మంత్రులకి,

ఎమ్మెల్సీలకు, ఎంపీలకు రిక్వెస్ట్ చేస్తున్నాను. శ్రీ మదన్ మోహన్ గారి పేరుమీద ఒక ప్రాజెక్టు పెట్టాలి. ఆయనకు గౌరవంగా హైదరాబాద్‌లో ఒక మంచి స్థలంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని శాసనపరిషత్తు ద్వారా ఒక resolution పాస్ చేసి మీద్వారా ప్రభుత్వానికి పంపిస్తే ఆయనకు గౌరవం దొరుకుతుందని మనవి చేస్తున్నాను.

جناب فاروق حسین (Janab Farooq Hussain): چیرمین صاحب شکریہ۔ مجھے آپ نے بجٹ سال 2016-17 پر بات کرنے کا موقع دیا ہے۔ میں بجٹ پر کچھ کہنے سے پہلے ملک کے موجودہ حالات پر اشعار میں اپنے جذبات کو ظاہر کرنا چاہتا ہوں۔

گلشن سے بیٹھنے نہیں دیتے

لڑ رہے ہیں گزار رہے ہیں لوگ

خاک جمہوریت کے چہرے پر

کیوں مسلسل اڑا رہے ہیں لوگ

چیرمین صاحب، چیف منسٹر کے چندرا شیکھر راؤ کی حکومت نے اپنے بجٹ میں بیشتر شعبوں کا احاطہ کیا ہے۔ Welfare کو بھی اہمیت دی گئی ہے۔ بہترین بجٹ الاٹ کیا ہے۔ لیکن اس کے خرچ کو یقینی بنانا ہوگا۔ چیرمین صاحب اس موقع پر میں حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ طبقہ واری جو بجٹ مختص کیا گیا ہے اس میں بی سی طبقات کے ساتھ میرے علم اور اطلاع کے مطابق ناانصافی ہوئی ہے۔ میں حکومت سے خواہش کرتا ہوں کہ وہ بی سی کے بجٹ 2,537 کروڑ روپے کو بڑھا کر ان کی آبادی کے حساب سے اضافہ کرے۔ اقلیتوں کے لئے 1204 کروڑ روپے کا بجٹ مختص کیا گیا ہے۔ مگر یہ جملہ بجٹ کا ایک فیصد بھی نہیں ہے۔ اس بجٹ پر چیرمین صاحب ایک شعر یاد آرہا ہے۔ سنئے

دنیا کے بھی عجب نرالے دستور ہیں

بیوفائی کرو تو روتے ہیں، وفا کرے تو رولاتے ہیں

میں چیف منسٹر صاحب سے یہ مطالبہ کرتا ہوں کہ وہ سب سے پہلے میناریٹیز ویلفیر ڈپارٹمنٹ کو سدھارنے کی طرف توجہ دیں۔ تمام ملازمین کے تبادلہ کی صورت میں ہی یہ ممکن ہے۔ سالوں سے یہ ملازمین اسی محکمہ میں کام کر رہے ہیں۔ کم از کم ایک سینئیر (پرنسپل سکریٹری رتبہ) کے عہدیدار کا تقرر کریں تا کہ حکومت کی طرف سے مختص کردہ پورے کا پورا بجٹ استعمال میں آئے۔ چیرمین صاحب حیرت ہے کہ موجودہ سکریٹری جو متحدہ ریاست میں بھی ڈپارٹمنٹ کے ہیڈ رہے ہیں مگر انہوں نے وقف جائیدادوں کے حفاظت کی طرف توجہ نہیں دی۔ قریب 15 یا 17 سال کے بعد ان کو یہ معلوم ہوا کہ ڈسٹرکٹس میں وقف کو آرڈنیشن کمیٹی کا ایک بھی اجلاس نہیں ہوا۔ Very Good اتنے سال بعد کم از کم ان کو معلوم تو ہوا ہے۔ اس سلسلہ میں ایک تازہ جی او بھی جاری کیا گیا۔ مگر اس میں گرام پنچایت میں واقع وقف زمینات کو بچانے کے لئے کسی عہدیدار کو نامزد نہیں کیا گیا۔ میناریٹیز ڈپارٹمنٹ کا کام بھی قابل اعتراض ہے اس کی مالیاتی فائلیں ڈائرکٹر آفس سے نہیں جاتیں۔ جیسا کہ SC/ST/BC اور سوشل ویلفیر کی جاتی ہیں۔ اس ڈپارٹمنٹ میں پہلے فینانشیل کا گھپلہ ہوا۔ اب اشتہارات کا گھپلہ ہو رہا ہے۔ ان اخبارات کو اشتہارات دئے گئے جو انفارمیشن ڈپارٹمنٹ کی لسٹ میں نہیں ہیں۔ انہیں اچھا Rate بھی دیا گیا۔ ہمارے پاس انفارمیشن ڈپارٹمنٹ موجود ہے، اس کے ذریعہ Advertisement دینا ہے۔ مگر ایسا نہیں ہو رہا ہے۔ اس کی انکوائری کی جائے۔

اب تک مینارٹی ڈپارٹمنٹ کتنے دیا اور انفارمیشن سے کتنے اشتہارات دئے ہیں اس کی تفصیلات سے ہاوز کو واقف کروایں۔ دوسرے ڈپارٹمنٹس کی طرح اشتہارات کو انفارمیشن ڈپارٹمنٹ سے دیا جائے۔ ایک آفیسر کو کئی ڈپارٹمنٹس دئے جارہے ہیں تو پھر کام کیسے ہوگا۔ وہ کونسی آفس میں ہوگا اس کا پتہ نہیں چلتا۔ اس سے عوام کو مشکل ہورہی ہے۔ قضات کے مسئلہ کو کئی مہینوں سے حل نہیں کیا جارہا ہے۔ اس کے لئے ہاوز کے ممبرس تک نمائندگی کرچکے ہیں لیکن ایسا معلوم ہوتا ہے کہ اس کی کوئی اہمیت نہیں ہے۔ قاضی ایکٹ کے مطابق کوئی قانون ہے اور نہ قواعد وضوابط ہیں۔ نئے قاضیوں کے تقرر کو بند کرے۔ موجودہ اور نئے قضاءت علاقوں کو قانونی شکل دی جائے۔ اور وئب سائیڈ بنا کر اس پر اس کو ڈال دیا جائے۔ تاکہ عوام کو معلوم ہو کہ اس علاقہ کا قاضی کون ہے اور اس کا کونسا علاقہ ہے۔ گذشتہ سال کے بجٹ کو استعمال کرنے میں ناکام عہدیداروں کے خلاف کارووائی کریں۔ کیوں کہ ڈپارٹمنٹ اعلیٰ عہدیدار بجٹ ختم کرنے کے بجائے آپس میں ایک دوسرے لڑنے میں وقت برباد کررہے ہیں۔

اس پر کسی شاعر نے کیا خوب کہا۔

**اپنی خرابیوں کو پس پشت ڈالکر**

**ہر شخص یہ کہتا ہے کہ زمانہ خراب ہے**

حکومت نے شادی مبارک اسکیم کیلئے اقلیتی بجٹ میں سے پیسہ لئے بغیر الگ سے 250 کروڑ روپئے دے۔ میں چیف منسٹر صاحب سے یہ مانگ کرتا ہوں کہ وہ مینارٹیز کے انکم سرٹیفکیٹ کو کم سے کم 5 لاکھ روپے کرے۔ اس اسکیم پر عمل آوری میں دلالوں کے رول پر روک لگائے۔ کیوں کہ یہ غریب لڑکیوں کا پیسہ ہے۔ اسی طرح تلنگانہ حکومت نے اجمیر شریف میں درگاہ حضرت خواجہ معین الدین غریب نوازؒ ریاست کے زائرین کی سہولت کیلئے پانچ کروڑ روپئے کے صرفہ سے رباط کی تعمیر کا جو فیصلہ کیا ہے اس پر فوری عمل کرے۔ چیرمین صاحب میں چیف منسٹر سے یہ خواہش کرتا ہوں کہ وہ غریب و مستحق مسلمانوں میں بھی تین ایکر زرعی زمین کی تقسیم عمل میں لائیں۔ کیونکہ بہت سارے مسلمان بے زمین ہے۔ خوشی کی بات ہے کہ یادگیر گٹہ، ویملواڑہ اور کمریلی کی منادر کو ترقی دی جارہی ہے میں حکومت سے اسی خطوط پر درگاہ حضرت جہانگیر پیران، بڑا پہاڑ اور باباشرف الدین کو ترقی دے۔ میں چیف منسٹر صاحب سے یہ درخواست کرتا ہوں کہ وہ پولیس کانسٹیبلس کے تقررات میں مسلم اقلیت کیلئے تعلیمی قابلیت کو کم کرکے آٹھویں جماعت کریں۔ کیونکہ سچر، رنگاناتھ مشرا اور جسٹس سبرامنیم کمیشن نے واضح طور پر کہہ دیا ہے کہ مسلمان ایس سی، ایس ٹی سے بھی بدحال ہیں۔ ہر ایک نے ان کے ساتھ ناانصافی کی ہے۔ سیول سپلائز کی راشن دوکانوں کے الاٹمنٹ میں مسلمانوں کو 12% کوٹہ فراہم کرے۔ چیرمین صاحب میں حکومت سے یہ بھی مطالبہ کرتا ہوں کہ ہر شعبے میں اقلیتوں کو ان کی آبادی کے حساب سے نمائندگی دیں۔ ڈبل بیڈروم میں مسلمانوں کے موجودہ کوٹہ کو بڑھا کر شہری علاقوں میں 30 اور دیہی علاقوں میں 10% کرے۔ اسی طرح ،بلدی کارپوریشنس ،بلدیات ،نگر پنچایت ،ضلع پریشد ،منڈل پریشد ،گرام پنچایت ،آبپاشی ،روڈ اینڈ بلڈنگس ،انجینئرنگ کے دوسرے شعبوں کے سیول اور الیکٹریکل وغیرہ کے ٹنڈرس میں بھی مسلمانوں کو ٹنڈرس دیں۔ بجٹ میں مسلم سب پلان کا ذکر نہیں ہے حکومت یہ پلان بھی لائے۔ چیرمین صاحب! میں جاننا چاہتا ہوں کہ سچر کمیٹی پر عمل کونسی تاریخ سے کیا جائے گا اور 12 فیصد تحفظات کب دئے جائیں گے؟ 12 فیصد پر عمل تک 4 فیصد تحفظات کو متاثر نہ کرنے کی میں حکومت سے مانگ کرتا ہوں۔

میں چیف منسٹر صاحب سے یہ مانگ کرتا ہوں کہ وہ مینارٹیز کے انکم سرٹیفکیٹ کو کم سے کم 5 لاکھ روپے کرے۔ چیف منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ وہ وقف بورڈ کو جوڈیشل پاور دے تاکہ جائیدادوں کے تحفظ ہو۔ ☆ جو وقف زمینات اور جائیدادیں ناجائز قابضین کے پاس ہیں ان سے فوری حاصل کریں۔ ٹولی مسجد اور اطراف کے قبضوں کو اسپیشل ٹیم بنا کر برخواست کیا جائے۔ وقف بورڈ کے کیڈر کی تعداد میں اضافہ ہونا چاہئے اس کی فائل بھی فی الوقت حکومت کے پاس ہے۔ وقف جائیدادوں پر ناجائز قبضوں کو برخواست کریں اور قابضین کیخلاف سنگین دفعات کے تحت کریمنل کیس بک کریں۔ چیرمین صاحب ہماری ریاست تلنگانہ کے تمام اضلاع میں اردو کو دوسری سرکاری زبان کا درجہ حاصل ہے مگر اس پر عمل صفر ہے۔ تیقن کے بجائے اس پر فوری عمل کروایا جائے۔ چیف منسٹر کی آفس اور اسمبلی میں اردو داں عہدیدار کا انتظام کیا جائے۔ اردو ٹرانسلیٹر کے پوسٹ خالی پڑے ہوئے ہیں اس کو پر نہیں کیا جارہا ہے۔ ہم نے اس کو فلپ کرنے کیلئے کئی بار نمائندگی کی مگر اس کا کوئی نتیجہ نہیں نکلا۔ امام وموذنوں کی تنخواہوں پر نظر ثانی کرتے ہوئے اس 5 اور 4 ہزار روپئے ماہانہ کرے اوا اسی مہینہ سے دے۔ کے سی آر صاحب کیونکہ وہ اردو کے چاہنے والے ہیں وہ اور میں محبّ اردو آنجہانی مدن موہن صاحب کے شاگرد بھی ہیں۔ اسی طرح پبلک سرویس کمیشن ہو کہ دوسرے اپائمنٹس کے امتحانات دوسری زبانوں کے ساتھ اردو میں لئے جائیں آخر میں چیرمین صاحب میں اپنی بات اشعار کے ان اشاروں پر ختم کرتا ہوں کہ

**مت پوچھو صبر کی انتہا کہاں تک ہے**

**تو ستم کرلے تیری طاقت جہاں تک ہے**

**عشق کرنا ہے تو پھر درد بھی سہنا سیکھو**

**ورنہ ایسا کرو اوقات میں رہنا سیکھو**

**بہت بہت**...... شکریہ

MR. DEPUTY CHAIRMAN: Now the House is adjourned for Tea Break for fifteen minutes.

(The House then adjourned at 12.34 P.M. for Tea Break for fifteen minutes)

**12.40 మ.** (టీ విరామం అనంతరం సభ 12.47 నిమిషాలకు పునః ప్రారంభమైనది. అధ్యక్షస్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు.)

శ్రీ డి. రాజేశ్వర్ రావు (నామినేటెడ్)ః అధ్యక్షా, ఈ యొక్క బడ్జెట్‌ను ప్రతిపాదించిన ఉప ముఖ్యమంత్రిగారికి, మాట్లాడే అవకాశం కల్పించిన ఛైర్మన్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఛైర్మన్‌గారు ఉద్యమ నాయకుడు, అనుభవం ఉన్న వారు, ఈ రాజ్యాంగ ప్రకారం ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ ః బడ్జెట్ గురించి మాట్లాడండి.

శ్రీ డి. రాజేశ్వర్ రావు : అధ్యక్షా, కానీ రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రిగారు ఎస్సీలకు రూ.50,000కోట్లు, ఎస్టీలకు కొన్ని వేల కోట్లు ఇవ్వడం జరిగింది. సర్వీసెస్ విషయంలో 15 శాతం అభివృద్ధి చేస్తున్నారు. మీరు సభలో ఎలా చెప్పితే, అలా వినడానికి సిద్ధంగా ఉన్నాం. వ్యవసాయ రంగం, సంక్షేమం రంగం, పరిశ్రమల రంగం గురించి అలాగే కొన్ని విషయాల గురించి పరిమితమై మాట్లాడితే బాగుంటుందని మీరు సలహా ఇచ్చారు. అందువల్ల నేను సంక్షేమ రంగం గురించి మట్లాడదలచాను. మా సోదరుడు కూడా చెప్పినట్లు అపోజిషన్ కూడా ఉంటే బాగుండేదని చెప్పడం జరిగింది. మనిషికి ఈ లోకంలో మంచి అనే దానికి నిర్వచనం "చెడు జరిగినప్పుడే మంచికి విలువ ఉంటుంది." అంటే ఎన్ని మంచి పనులు చేసిన దానికి విలువ ఉండదు. కాబట్టి గతంలో చేయలేక పోయిన పనులను ఇప్పుడు మా కేసిఆర్‌గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత మంచి అద్భుత కార్యాలు చేస్తున్నాడు. ఈ రోజు భారతదేశంలో ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది, వీళ్లు ఎలా పని చేస్తారు? అని చూస్తున్నారు. ఈ రోజు ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు, మైనారిటీల విషయంలో వారి అభివృద్ధికోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి గారిని ప్రతి ఒక్కరు మెచ్చుకోవడం జరుగుతోంది.

ఇవ్వాళ ఎక్కడా మ్యానిఫెస్టోలో లేదు, ఎస్సీల కొరకు 3 ఎకరాల భూమిచ్చి, అలాగే దానితోపాటు సాగుచేసుకునేందుకు బోరు, ఎలక్ట్రిసిటి, ఎరువులు దానికి ఇంకేమైన ఖర్చులుంటే ఇస్తూ, అన్ని హంగులు కల్పిస్తు వారిని ఆదుకున్న పెద్దదిక్కు ఎవరంటే, మన ముఖ్యమంత్రి కేసిఆర్ గారని చెప్పి నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఎస్టీల విషయంలో కూడా బ్రహ్మాండమైన కార్యక్రమాలు చేస్తున్నారు. అలాగే మైనారిటీల విషయం తీసుకుంటే దాంట్లో కూడా క్రిస్టియన్స్‌కి సంబంధించిన వాళ్లకు కూడా ప్రభుత్వం పొందుపరిచిన పథకాలు, benefits ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఇవ్వాళ బ్రాహ్మణులు గుడిలో పూజలు చేయడం తప్ప, వేరే పనులు చేసుకోవడానికి వీలులేదు. కాబట్టి ఆ బ్రాహ్మణ సమాజాన్ని మన ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు గుర్తించడం జరిగింది. ఆ విధంగా ఇవ్వాళ అన్ని కులాలను, మతాలను గ్రహించి, ఏకతాటి మీదకి తీసుకొచ్చి, వాళ్ల అభివృద్ధికోసం కృషిచేయడం జరుగుతోంది.

అదేవిధంగా పక్క రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, మహారాష్ట్రలకు వంద శాతం కరెంటు లేదు. కానీ తెలంగాణ రాష్ట్రంలో వంద శాతం కరెంటు ఇవ్వడం వలన ప్రపంచంలోని ప్రతి ఇండస్ట్రీ వాళ్లు కూడా మన తెలంగాణలోనే పరిశ్రమలు స్థాపించాలని ఆసక్తి చూపించడం జరుగుతోంది. వాళ్లు మన తెలంగాణలో ఇండస్ట్రీస్ పెట్టడం వల్ల ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు దొరికే అవకాశం ఉంటుంది. అలాగే మన రాష్ట్రంలో కూరగాయల పెంపకం చాలా తక్కువగా ఉందని మన ముఖ్యమంత్రి వాటి అభివృద్ధికోసం తగు చర్యలు తీసుకొని కృషి చేయడం జరుగుతోంది. అలాగే విత్తనాల విషయంలో వేరే రాష్ట్రంలో చూసినట్లయితే నల్లభూములే ఎక్కువగా ఉంటాయి. కానీ మన రాష్ట్రంలోని భూములు విత్తనాలు నాటడానికి అనుకూలమైన వాతావరణం ఉంటుంది.

మన నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ ప్రాంతంలో ఎక్కువగా విత్తనాల కంపెనీలు ఉన్నాయి. కాబట్టి, వాటి అభివృద్ధికోసం కృషి చేయడం జరుగుతోంది. ఇవ్వాళ పెన్షన్ విషయానికొస్తే గతంలో వృద్ధులకు రూ.200/- ఇస్తే, ఇప్పుడు రూ.1,000/- ఇవ్వడం జరుగుతోంది. అలాగే వికలాంగులకు కూడా రూ. 1,500/- ఇవ్వడం జరుగుతోంది. అలాగే ఒక కుటుంబం నడవాలంటే ఎన్ని కిలోల బియ్యం కావాలి? అందువల్ల మన ముఖ్యమంత్రిగారు రూపాయికి కిలో బియ్యం చొప్పున, కుటుంబ సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా ఎంతమంది ఉన్నా, ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతోంది. కాబట్టి రాబోయే రోజులలో ఈ రాష్ట్రం ముందుకెళుతూ, మన ముఖ్యమంత్రిగారికి భగవంతుడు తోడుగా ఉండాలని కోరుతూ, మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు – నల్గొండ): అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్‌పై నేను వివరంగా పోను.

ముఖ్యంగా మా ఎల్‌ఓపి గారు వివరంగా మాట్లాడినారు. అధ్యక్షా, ఇది సంక్షేమ బడ్జెట్టా, రాబోయే రోజుల్లో తెలంగాణని సంక్షోభంలోకి నెట్టే బడ్జెట్టా? ఒకసారి అందరం ఆలోచించాలి. గత బడ్జెట్ గురించి మనం ఏదైతే ఖర్చు పెట్టాలని నిర్ణయించామో, మనకు అనుకున్నట్లుగా ఆదాయ వనరులు రాని మూలంగా ఏదీ కూడా ఖర్చు చేయలేకపోయాం. వాటిని దృష్టిలో పెట్టుకొని ఈసారైనా ప్రాక్టికల్‌గా ఆలోచించి పెట్టి ఉంటే బాగుండేదేమో అని అనిపిస్తుంది.

సాగునీటికి సంబంధించి దాదాపు రూ.25,000కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఒకవేళ బడ్జెట్ పెట్టినా ఇప్పుడున్న పరిస్థితిలో రూ.25,000కోట్లు కాకుండా కేవలం రూ.15,000కోట్లు ఖర్చు పెడితే చాలా గొప్ప అని నాకు అర్థం అవుతుంది.

1.00 మ. అలాగే అధ్యక్షా, మైనారిటీలకు, దళితులకు మేలు చేసే ప్రభుత్వం అని ప్రచారం జరుగుతున్నది. కాని వారి మీద ఉన్న ప్రేమతో బడ్జెటులో కేటాయింపులు చేస్తున్నాము కాని, ఖర్చు పెట్టడంలో గత రెండు బడ్జెట్లలో ప్రాక్టికల్‌గా ఆ విషయం కనిపించలేదు. ఉద్యమ సమయంలో అటు కాంగ్రెస్ పార్టీగాని, మరో ప్రభుత్వంగాని అధికారంలో ఉన్నా, మన తెలంగాణలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది. ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న ఫ్యాక్టరీ. అటువంటి గొప్ప ఫ్యాక్టరీ గురించి ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాలలో దానిని పునరుద్ధరిస్తామని చెప్పారు. ఎంతోమందికి ఉద్యోగాలు దొరకడమే కాకుండా, రైతులకు కూడా మేలు జరిగే అవకాశముండేది. కాని ఇప్పటివరకు ఆ ఫ్యాక్టరీ పునరుద్ధరణ జరగలేదు. ఈ బడ్జెటులో కూడా దానికి కేటాయింపులు కనిపించలేదు. ముఖ్యంగా బీబీనగర్‌లో .............

(అంతరాయం)

అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు కావస్తున్నది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ఒక్క విషయం (అధికార పార్టీ సభ్యులను ఉద్దేశించి) బడ్జెటు మీద మీరు చెప్పింది వారు విన్నారు. ఇప్పుడు వారు చెప్పేది మీరు వినండి. ఆ తరువాత మీరు చెప్పేది చెప్పండి. వారు చెప్పేది అబద్ధమైతే మీరు చెప్పేటప్పుడు దానిని సరిచేయండి. ప్లీజ్ మీరు కూర్చోండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, వాస్తవిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టమని మీ ద్వారా నేను అడుగుతున్నాను. గత రెండు బడ్జెట్లలో మీరు చెప్పిన అంకెలు తప్పుఅని ఫైనాన్స్ మినిస్టర్‌గారే ఒప్పుకుంటున్నారు.

శ్రీ డి.రాజేశ్వర రావు: మాట్లేటప్పుడు వాస్తవాలు మాట్లాడాలి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా నేను అడిగేది ఏమిటంటే వాస్తవిక బడ్జెటును ప్రవేశపెట్టమని.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: దయచేసి అందరూ కూర్చోండి. అపోజిషన్ మాట్లాడేటప్పుడు మీరు అడ్డు తగలకండి. మీరు చెప్పేది ఏమన్నా ఉంటే తరువాత చెప్పండి. రంగన్నా నువ్వు కూర్చో.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, నేను వాస్తవాలు మాట్లాడుతున్నాను. ప్రజలను మోసం చేస్తున్నారు. తప్పుడు బడ్జెటు ప్రవేశపెట్టారు అని చెబుతున్నాను. అసెంబ్లీలో గత రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టినా, కొన్ని అనివార్య కారణాల వల్ల .....

శ్రీ డి. రాజేశ్వర రావు: అధ్యక్షా, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తున్నాము. అనేక రకాల సబ్సిడీలు ఇస్తున్నాము.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఇది పెద్దల సభ. మీరు చాలా చక్కగా నడిపిస్తున్నారు. అందరికీ అవకాశం కల్పిస్తున్నారు. సంతోషం. అపోజిషన్ మాట్లాడటం పూర్తయిన తరువాత, రిప్లై మీరు ఇవ్వాలి. మా సభ్యులు రాజగోపాల్‌రెడ్డిగారు మాట్లాడిన విషయం ఏమంటే 2015-16 బడ్జెటులో రూ.1,16,000 కోట్లు పెట్టినారు.

తరువాత బడ్జెటు పుస్తకాలు చూసేవరకు మాకు తెలియదు. రూ.15,00,000 కోట్లు తగ్గించుకున్నాము అని చెప్పారు. అప్పుడు మీరు ఇది రియలిస్టిక్ బడ్జెటు కాదు,

వాస్తవమైన బడ్జెటు కాదు అని మీరే ఒప్పుకున్నారు. చివరికి మేము చెప్పిందే నిజం అయింది అని వారు చెబుతున్నారు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : అధ్యక్షా, ఎస్.సి. ఎస్.టి. సంక్షేమం కొరకు ఎక్కడైతే ప్రభుత్వం మంచి పనులు చేస్తున్నదో, అప్పుడు మా కాంగ్రెస్ పార్టీ నుండి సహకారం ఉంటుంది. ఎక్కడైతే తప్పుడు లెక్కలు చెప్పి, అంకెల గారడీ చేస్తుంటే, ప్రతిపక్షంగా చెప్పవలసిన బాధ్యత మాకు ఉంటుంది. అసెంబ్లీ సాక్షిగా, సాక్షాత్తు ఆర్థిక మంత్రిగారే మేము చెప్పినవి చేయలేక పోయామని ఒప్పుకున్నారు. మూడవసారి పెట్టిన ఈ బడ్జెటులో ఆచరణకు సాధ్యం కాని అంశాల గురించి, మేము ప్రసంగం చేసేటప్పుడు అడ్డుతగలటం ఎంతవరకు భావ్యం అధ్యక్షా ? గత బడ్జెటులో మీరు రూ.25,000 కోట్లు ఖర్చుపెట్టలేక పోయినారు. ఆ విషయం చెప్పడమే తప్పు, ప్రభుత్వాన్ని నిందించాలని మా ఉద్దేశ్యం కాదు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: వారు మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు. కాని మోసం చేస్తున్నారు, దగా చేస్తున్నారు అని అంటేనే, అది వాస్తవం కాదు అంటున్నాము. అంతే. మీరు మాట్లాడండి, క్రిటిసైజ్ చేయండి. ఆ రైట్ మీకు ఉన్నది.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: ఆ విషయానికి వస్తే, పచ్చి మోసం చేసారు అధ్యక్షా. ఎన్నికల సందర్భంగా రైతులకు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి.......

(అంతరాయం)

అసెంబ్లీలోగాని, ఇక్కడ గాని జరిగిన ప్రసంగంలో ....

(అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: తెలంగాణ ప్రజలకు అన్యాయం చేసింది, వారిని మోసం, దగా చేసింది మీరు.

మిస్టర్ ఛైర్మన్: దయచేసి బడ్జెట్ గురించి మాట్లాడండిగానీ, ఒకరిమీద ఒకరు విమర్శలు చేసుకుంటే ప్రసంగం ఎట్లా జరుగుతుంది? రాజగోపాల్ గారు, దయచేసి వినండి. అటువంటి పదాలను వాడడానికి వీలు లేదు. మీ ప్రసంగాన్ని కొనసాగించండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: అధ్యక్షా, రైతులకు రుణాలు మాఫీ చేస్తామన్న విషయంలో ప్రభుత్వం మాటకు కట్టుబడి ఉందా అని అడుగుతున్నాను. ఎన్నికల సందర్భంగా లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామన్నారు గాని, విడతల వారీగా అని చెప్పలేదు. ఈ రోజు 2500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, రూ.4500 కోట్లు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి పెట్టుకుంటే,

(అంతరాయం)

దాదాపు రెండువేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, ఆ విషయం ఎవరన్నా చెప్పాలా? ఏ నాడు గాని, రైతులను పరామర్శించి, వారి అప్పులను ఏకమొత్తంలో తీర్చివేస్తామని ఈ ప్రభుత్వం ముందుకు వచ్చిందా అధ్యక్షా? లక్ష కోట్ల రూపాయల బడ్జెటులో, నాలుగు వేల కోట్ల రూపాయలు ఇవ్వడానికి చేతులు రాలేదా ప్రభుత్వానికి? రెండువేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అధ్యక్షా. రైతుల బాధ ఏమిటో మనకు తెలవదా? వాళ్లు చెప్పుకోవాలా? చెప్పుకోని, చెప్పుకోని, ఎదురుచూసి, ఎదురుచూసి, కాళ్లరిగేలా తిరిగి, తిరిగి, కళ్లు కాయలు కాచి, రైతులు ఉరి వేసుకుంటున్నారు. వారు చెప్పుకునే పరిస్థితి లేదు. తెలంగాణ రాష్ట్రంలో వారి పరిస్థితి చాలా దీనంగా ఉంది.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయంటే కాంగ్రెస్ పరిపాలన వల్లనే. ఆ పార్టీ చేసిన తప్పిదాల వల్లనే. ఆ కాలంలో కరెంటు లేదు, బోర్లు లేవు, నీళ్లు లేవు. ఆ ఇబ్బందుల వల్లనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీ కాంగ్రెస్ పరిపాలన వల్లనే నేడు ఇలా జరుగుతుంటే, మీరే మమ్మల్ని తప్పు పడుతున్నారు. మేము వచ్చి పద్నాలుగు నెలలే అయింది..

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ : అయ్యో అధ్యక్షా, మా హోం మినిస్టర్ గారికి లెక్కలు కూడా తెలవవు. పద్నాలుగు నెలలు కాదన్నా, ఇప్పుడు ఇరవై ఒక్క నెలల్లోకి వచ్చేసారు మీరు.

22 مہینے ہوں گے، 16 مہینے ہوگئی result آ گیا already آپ کو 22 مہینے ہو جائیں گے۔ ووٹ لے کر 2 سال ہونے آ گیا تو 22 مہینے ہو
جائے گے آپ 14 مہینے بول رہے ہیں، ابھی بھی آپ کے بچے نہیں ہیں، 9 مہینے کے اندر بچہ پیدا ہوتا ہے جو آپ کا شروع کرتے ہیں ابھی رہنے
میں ہے اس لئے yes, جو کچھ ہیں گے آپ بولو گے، اچھا ہیں گے اور اچھا ہیں گے۔

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, మీరు నాకు పది నిముషాలు కేటాయించారు. కాని రెండు నిముషాలు కూడా కంటిన్యువస్‌గా మాట్లాడనివ్వడం లేదు. నేను పార్లమెంటు సభ్యునిగా కూడా పని చేసాను. ఇంత అన్యాయం ఎక్కడా చూడలేదు. ఇంత ఘోరంగా మాటమాటకు అడ్డు తగులుతూ....

(అంతరాయం)

ఈ బడ్జెట్ మొత్తం తప్పుడు లెక్కలు. వాస్తవం ఇందులో లేదు. ఇది సంక్షోభ బడ్జెటు. అప్పుల ఊబిలోకి తెలంగాణ రాష్ట్రాన్ని నెట్టివేస్తున్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులను మెచ్చుకుంటాం. అలాగే వాస్తవానికి దూరంగా పెట్టిన అంకెల గురించి మేము మాట్లాడవలసి వస్తుంది. ఆ అవకాశం మీరు మాకు ఇచ్చినప్పుడు, సభ్యులు అడ్డు తగలడం చాలా బాధాకరం.

ఈ రోజు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తెలంగాణ ప్రజలు అరవై ఏళ్లకల నిజమైనందుకు సంతోషంగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారు అన్ని విషయాలు బాగా తెలిసిన వ్యక్తి. ఈ రోజు గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ ఒకవైపు మద్యం ఏరులై పారుతున్నది. చీప్ లిక్కర్, బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలిసాయి. మీరు ఒక వైపు పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని మాట్లాడుతూనే .....

(అంతరాయం)

నేను కావాలని ప్రభుత్వాన్ని నిలదీయడం లేదు. మా గ్రామంలో, పట్టపగలు మద్యానికి బానిసలైన యువకులను చూస్తే చాలా బాధ కలిగింది. ఒక లిస్ట్ కూడా తయారుచేయించాను. ఒక గ్రామంలో ముప్పైఐదు మంది యువకులు ఉదయం నుండి రాత్రివరకు మత్తులో మునిగి ఉంటున్నారు. ఈ ప్రభుత్వం చట్టాన్ని గట్టిగా అమలుచేసి, అధికార యంత్రాంగం బాగా పనిచేసేలా చేసి, ఇటువంటి యువకులను రక్షించవలసింది పోయి, బెల్ట్ షాపులు పెట్టి, ఆదాయం పెంచుకోవాలనుకోవడం కరెక్టా అధ్యక్షా? ఎంతోమంది మహిళల జీవితాలు నాశనం అవుతుంటే, అబ్కారీ షాపుల ద్వారా ఆదాయం పెంచుకోవడం సబబా అని అడుగుతున్నాను. బంగారు తెలంగాణలో ఇది ఒక భాగమా? పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ఈ విషయం గురించి చర్చించవలసిన అవసరం ఉంది.

గ్రామాల్లో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. దీనిని ఏ విధంగా అరికట్టాలి అనే విషయం ఆలోచించవలసి ఉంది. గుజరాత్ రాష్ట్రం మధ్యపాన నిషేధం విధించి కూడా, ఆ రాష్ట్రం ఏ విధంగా పురోగతి చెందింది, మనం ఆ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని, ఏ విధంగా ముందుకు పోవాలని ఆలోచించాలి తప్పితే, దీనిని రాజకీయం చేయవద్దని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారికి ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఉంది. వారికి ఆ కమిట్‌మెంటు లేదని నేను చెప్పడం లేదు. ఆయన ఒక ఉద్యమకారుడు. ప్రజల బాధలు తెలిసిన వ్యక్తి. వారికి ఒక విజన్ ఉంది. మేము వారిని అభినందిస్తున్నాము. వారు మంచి పనులు చేయాలని చెప్పి కోరుకుంటున్నాము. కానీ ఏదైతే చేయగలుగుతారో అదే చెప్పండి. బడ్జెటులో అదే పెట్టండి. అలా బడ్జెటులో పెట్టింది ఈ ఆర్థిక సంవత్సరంలో దానిని అమలుపర్చండని కోరుతున్నాను.

డబుల్ బెడ్ రూం ఇళ్ల గురించి చెప్పాలంటే ఇప్పటికి రెండు బడ్జెట్లు అయినాయి. ఇది మూడవ బడ్జెటు. ఇళ్లు ఎక్కడ కట్టించారు అధ్యక్షా? ఒక్క ముఖ్యమంత్రిగారి నియోజక వర్గం ఎర్రవల్లిలో ఇళ్లు కడితే, అన్ని గ్రామాల్లో కట్టినట్లేనా? మా గ్రామంలో 900 కుటుంబాలు నివసిస్తుంటే, అందులో 600 కుటుంబాలకు ఇళ్లు లేవు. ముఖ్యమంత్రిగారు మాకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తారనే ఆశతో ప్రజలు మీకు ఓట్లు వేసారు. ఈ బడ్జెట్‌లో ఆ డబుల్ బెడ్ రూం ఇళ్ల గురించి చెప్పలేదు.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: ఈ సంవత్సరం ఆ పథకం మొదలుపెట్టబోతున్నాము. మీ గ్రామంలో ఆరు వందలమందికి ఇళ్లు లేకపోతే, నువ్వు పార్లమెంటు సభ్యునిగా వెలగబెట్టింది ఏమిటి? నువ్వు కాంగ్రెస్ లీడర్‌వి. మీ అన్న ఆ పార్టీలో నాయకుడు. పదేళ్లు మీరు అధికారంలో ఉండి, మీరు ఇళ్లు లేకుండా చేసి, మేము ఈ సంవత్సరం మొదలుపెడుతుంటే, మా ఊళ్లో ఇళ్లు లేవు అంటే మేము ఇవ్వము అన్నామా? అప్లికేషన్ పెట్టుకోమనండి

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: మన హోం శాఖామాత్యులు చాలా పెద్దమనుషులు. నిజాయితీకి మారుపేరు. ఆ విషయంలో సందేహం లేదు. పార్లమెంటులో ఏం వెలగబెట్టావు అంటే అదే కాంగ్రెస్ పార్టీ ఎం.పి.లు లేకపోతే మీ ముఖ్యమంత్రిగారు, మీరు, మీ ప్రభుత్వమూ ఉండేది కాదు అధ్యక్షా. ఇదే కాంగ్రెస్ పార్టీ లేకపోతే, ఒక పార్లమెంటు సభ్యునిగా

(అంతరాయం)

పార్లమెంటులో మేము పోషించిన పాత్ర తెలిసి ఉండి కూడా, మీరు పార్లమెంటు సభ్యునిగా ఏమి వెలగబెట్టారంటే తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసము మేము పోషించిన పాత్ర కీలకమైనది. టిఆర్ఎస్‌కు ఇద్దరు ఎం.పి.లు ఉంటే , మేము పన్నెండు మంది ఎం.పి.లు లేనిదే, మా వాయిస్ వినిపించబట్టి, మేము పార్లమెంటును స్థంభింపజేయబట్టి, పార్టీని ఎదిరించి, పార్లమెంటులో బిల్లు పెట్టించాము. కాని ఆ తరువాత మీరు అమలుకు సాధ్యంకాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చారు. ఏ ఒక్క హామీని కూడా ఇంత వరకు నెరవేర్చలేకపోయారు. ఈ రోజు వరకు రైతులకు రుణమాఫీ చేయలేదు. దళితులకు మూడు ఎకరాల స్థలం ఇవ్వలేదు. కెజి టు పిజి పథకం అమలు కాలేదు. డబుల్ బెడ్ రూం అన్నారు. అది కూడా చేయలేదు. ఇంటికో ఉద్యోగం అన్నారు.

(అంతరాయం)

1.20 మ. మిస్టర్ ఛైర్మన్: మీరు బడ్జెట్ పైన మాట్లాడండి, వేరే మాట్లాడవద్దు.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి: ఎవరు మాట్లాడుతున్నారు అధ్యక్షా, అతను మాట్లాడినదానికి నేను సమాధానం ఇస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సుధాకర్ రెడ్డిగారు మీరు కూర్చోండి.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి: ఒకాయన మీరు పార్లమెంటులో ఏం చేశారు అంటారు? ఇంకొకాయన ఇంకొకటి మాట్లాడుతారు. తెలంగాణ పార్టీ కోసం కృషిచేసిన మేము అంతా వృథానేనా? కేవలం టి.ఆర్.యస్. వాళ్ల కృషిద్వారానే వచ్చిందా? యావత్ తెలంగాణ ప్రజలు, అన్ని పార్టీలు, ఉద్యోగులు, విద్యార్థులు, అందరి కృషి ద్వారా వస్తే కేవలం మా ద్వారానే తెలంగాణ వచ్చింది అనడం సబబేనా? ఈ ప్రభుత్వాన్ని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను, వేడుకుంటున్నాను. మంత్రులకు గాని, ముఖ్యమంత్రులకు గాని నేను చెప్పేది ఏమంటే మంత్రులు ప్రసంగిస్తున్నప్పుడు ఒక గంట సేపు మాట్లాడకుండా ఇదే సభలో కూర్చున్నాము. మేము మాట్లాడడానికి అవకాశం వచ్చినప్పుడు ప్రతిపక్షాల గొంతునొక్కే సాంప్రదాయం మాత్రం మంచిది కాదు. ప్రజాస్వామ్యంలో అన్ని పార్టీల వారు ఉన్నప్పుడు మాత్రమే మంచి జరుగుతుంది కాని, ఎవరు మాట్లాడవద్దు అనే విధంగా ప్రవర్తించడం ఇది సమాజానికి, ప్రజాస్వామ్యానికి మంచిది కాదు అని చెపుతున్నాను.

నేను ఓర్పుతోటి, సహనం తోటి మీరు మాట్లాడమంటేనే 10 నిమిషాలు మాట్లాడుతున్నాను, నేను కూర్చున్న తరువాత వేరేవారిని మాట్లాడమని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చి ఇప్పటికి 3వ సంవత్సరం, ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు, ఉద్యోగాల గురించి, నీళ్ల గురించి, అన్ని ప్రాజెక్టులు కడతామని రీ-డిజైన్ చేశారు, లక్షల కోట్ల రూపాయలతో కడదామన్నారు. నిజంగా ముఖ్యమంత్రిగారికి చెయ్యాలని ఉందని నమ్ముతున్నాను. కాని మేము అందరం భయపడేది ఏమిటంటే లక్షల కోట్లు అప్పు చేసి , ప్రజల మీద భారం పెట్టి, అనుకున్నది చేయలేక, కనీసం రైతుల రుణ విముక్తి కోసం మాఫీలు చెయ్యలేక, చెయ్యలేని పనులన్ని చెప్పి ప్రజలను మాయచేసి, మభ్యపెడుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదు, రాబోయే రోజులలో ప్రజలు దీనిని గమనిస్తారని , మిమ్మల్ని ప్రజలు నిలదీస్తారని, బెదిరించి మైకులు కట్ చేసినంత మాత్రాన సరిపోదు. ప్రజలు తిరగబడేరోజు వస్తదని మీద్వారా తెలియజేస్తున్నాను. మీరు చేయగలిగింది చేయండి, అంతేగాని ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టవద్దని తెలియజేస్తున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు – హైదరాబాద్): ఈ రోజు దళితుడికి అవకాశం వచ్చిందని దళితులందరూ సంతోషపడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో రెండు సంవత్సరాలనుండి అభివృద్ధి జరుగుతుంది. ఈ రోజు నీటిపారుదల రంగం, విద్యారంగం, ఆరోగ్య రంగం,

మున్సిపల్ మొదలైన రంగాలలో అభివృద్ధి కనిపిస్తుంది. రెండు సంవత్సరాలలోనే 13,000 ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఉద్యోగ ప్రకటనలు 18,000 ఇవ్వడం జరిగింది. ఇవి మోసాలా, దగానా? రైతులు ఎవ్వరూ కూడా ఒక్క పైసా కట్టనవసరం లేదు, దాని పూర్తి బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పి దాదాపు రూ.10,000 కోట్లు రుణం మంజూరు చేశామన్నారు. ఇది మోసమా, దగానా?

(అంతరాయం)

శ్రీ నాయిని నరసింహారెడ్డిః వాస్తవాలు తెలుసుకొని మాట్లాడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః మాట్లాడండి ప్రభాకర్‌గారు.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావుః రూ.1,30,000 కోట్ల బడ్జెట్. ఇది పేద వారి బడ్జెట్. అన్ని రంగాల వారికి, రాష్ట్ర అభివృద్ధి కోసం చక్కగా ఉపయోగపడే బడ్జెట్. ప్లాన్ ఎక్స్‌పెండీచర్‌లో రూ.67,637, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్ క్రింద రూ.62,786 కోట్లు కేటాయించడం జరిగింది. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్ ఎక్కువ ఉంటుంది, ప్లాన్ ఎక్స్‌పెండీచర్ తక్కువ ఉంటుంది. ఇవి చూస్తుంటే మనకు నిధులు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తుంది.

ఈ అంకెలు చూస్తుంటే ప్లానింగ్ కమీషన్‌గాని, నీతి అయోగ్ కాని వాళ్లు వీటిని తనిఖీలు చేస్తారు. అదే కాకుండా GSDP growthలో 11.7% గా ఉండటం ఇది నేషనల్ గ్రోత్ 8.6% కన్నా ఎక్కువగా ఉంది. పర్ క్యాపిటా ఇన్‌కమ్ మన రాష్ట్రంలో రూ.1,43,000 కోట్లు, ఇది National averageలో 93,231 కోట్లు దీనిని బట్టి చూస్తే మనకు అభివృద్ధి ఏ విధంగా ఉందో తెలుస్తుంది. Finance Minister గారు revenue surplus క్రింద రూ.3,718, fiscal deficit క్రింద రూ.23,467కోట్లుగా చూపించారు. కాకపోతే మనం అందరం బాధపడ్డాము, fiscal deficit ని మనం ఏ విధంగా over come అవుతామని. కాని మన revenue receipts ఏ విధంగా ఉన్నాయో చూస్తే రూ.72,472 కోట్లుగా ఉన్నాయి. Fiscal deficit దానిని మనం ఈజీగా over come అయ్యే అవకాశం ఉంది. అదే విధంగా transfers చూస్తే రూ.28,400 కోట్లు మనకు కేంద్రం నుండి రాబోతున్నాయి. దీనిలో ఎక్కువ భాగం నీటిపారుదల రంగానికి రూ.25,000 కోట్లు కేటాయించడం జరిగింది.

ఈ రోజు తెలంగాణ రాష్ట్రం seed bowl of Indiaగా కావాలి, రేపు rice bowl of Indiaగా కావాలని మన ముఖ్యమంత్రిగారు పదే పదే చెప్పేవారు. 30 సంవత్సరాల నుండి అన్నిరాష్ట్రాలతో ఉన్న విభేదాలతో ప్రాజెక్టులన్ని రాకుండా ఉన్నాయి. కాని ఈ రోజు వాళ్లతో ఒప్పందాలు చేసుకొని దాదాపు లక్ష ఎకరాలకు నీరు అందించడానికి మనం ప్రయత్నాలు చేస్తున్నాం. అదనంగా గోదావరి మీద 5 కొత్త ప్రాజెక్టులకు, మరొక రెండు కొత్త ప్రాజెక్టులు కూడా మనం ఎన్నడూ చూడని విధంగా చూస్తున్నాం. welfare activityలో తెలంగాణ రాష్ట్రం ఇతం రాష్ట్రాలతో పోలిస్తే మొదటిస్థానంలో ఉంది. దీని క్రింద రూ.13,412 కోట్లు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల కోసం కేటాయించింది. ముఖ్యంగా BPL ఫ్యామిలీస్ క్రింద గతంలో రూరల్‌లో రూ.60,000 గా ఉండేది. దానిని రూ.1,00,050గా పెంచారు. అదే విధంగా అర్బన్ ఏరియాలో రూ.75,000 ఉంటే దానిని రూ.2,00,000లకు పెంచారు. పెంచినందువల్ల చాలా మంది ఈ నెట్‌వర్క్‌లోకి వచ్చే అవకాశం ఉంది. దానిలో ముఖ్యంగా అంగన్‌వాడీస్, హోంగార్డ్స్, ఔట్ సోర్సింగ్, ప్రైవేటు వాళ్లు కాని వీరంతా welfare activites క్రింద భాగస్వామ్యం అయ్యే అవకాశం ఉంటుంది.

ST Welfare : సామాజికంగా, ఆర్థికంగా తరతరాలుగా నిర్లక్ష్యానికి గురి అయిన దళిత, షెడ్యూల్డ్ కులాల వర్గం. ఈ వర్గం కోసం ఆర్థికంగా, సామాజికంగా, welfareగా ప్రభుత్వం సహాయం చేస్తుంది. Land purchase scheme, skill development, కళ్యాణ లక్ష్మి పథకం, financial assistance విదేశాలకు వెళ్లేవారికి అవకాశం కల్పిస్తుంది.

ఎవరైతే ఎస్సీ వాళ్లకు 50 యూనిట్ల కంటే తక్కువగా కరెంటు బిల్లు వస్తే వాళ్లకు పూర్తిగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుంది. ఇంకా రెండు పడకగదుల ఇళ్లను కూడా కేటాయించడం జరుగుతుంది. దీనిలో ముఖ్యంగా ల్యాండ్

పర్చేజ్ స్కీమ్ ఎప్పుడు కూడా సక్సెస్ కాలేదు, కాని రెండు సంవత్సరాలలో ప్రతి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చి పనికిరాని భూములు కాకుండా, వ్యవసాయానికి పనికివచ్చే భూములను సబ్సిడీ కాకుండా పర్చేజ్ చేసి వాళ్లకు బోర్లు వేసి, రసాయనిక విత్తనాలు ఇచ్చి, మొత్తం కూడా బాధ్యత తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీని వల్ల ఎస్సీ రైతులకు లాభం కలుగుతుంది.

బీసీ స్టడీ సర్కిల్స్ అదిలాబాద్, కరీంనగర్, నిజాంబాద్, మెదక్, ఖమ్మంలో ఏర్పాటు చేశారు. మైనారిటీ వెల్ఫేర్‌కి సంబందించి రూ.1,204 కోట్లు కేటాయించి వాళ్లకు అనేక పథకాలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా షాదీ ముబారక్ దీని క్రింద రూ.100 కోట్లను ముందుగా కేటాయించారు, తరువాత రూ.50 కోట్లను కేటాయించారు. దీనికి సంబందించి ఒక చిన్న సూచనను తెలియజేయాలని కోరుతున్నాను. ఏ అమ్మాయి పెండ్లి అవుతుందో ఆ అమ్మాయి పేరు మీద చెక్కు వేస్తున్నారు. ఇది అమ్మాయి తల్లిదండ్రులకు లాభం ఉండటం లేదు గాని అమ్మాయి అత్త, మామలకు లాభం అవుతుంది. చెక్కు అక్కడే ఇవ్వడం కాకుండా fixed deposit క్రింద 5 గాని 10 సంవత్సరాలు చేస్తే ఆ అమ్మాయికి లాభం అవుతుంది. అత్తా, మామలు పెండ్లి కాగానే ఆ డబ్బు మొత్తం తీసుకుంటున్నారు ఇలాంటివి జరగకుండా ఉంటే బాగుంటుందని నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు ఆరోగ్యం విషయంలో కూడా చాలా సెమినార్లు పెట్టుకొని, పెద్ద ఎత్తున Health systems అన్నింటిని కూడా మార్చడానికి ప్రయత్నాలు చేస్తూ రూ.5,966 కోట్లను కేటాయించడం జరిగింది. హైదరాబాద్‌లో ఉన్న ఉస్మానియా, గాంధీ, నిమ్స్ హాస్పిటల్స్ అప్పుడు ఉన్న జనాభాకు సరిపోయాయి. కాని నేటి జనాభాకు అవి సరిపోవడం లేదు. ఎప్పుడు కూడా ఎవ్వరూ కూడా ఆలోచించలేదు హాస్పిటల్స్ పెంచాలని. కాని మన ముఖ్యమంత్రిగారు మంచి ఆలోచనతో నాలుగు మల్టీ హాస్పిటల్స్ ఏర్పాటు కోసం ముందుకు వచ్చారు.

శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి: ఈ బడ్జెట్‌లో నాలుగు పెద్ద హాస్పిటల్స్ కడతామన్నారు. ఇది చాలా మంచి విషయం. కాంగ్రెస్ పార్టీ హాయంలో 160 ఎకరాలలో, బీబీ నగర్‌లో 10 లక్షల స్క్వేర్ ఫీట్ గల హాస్పిటల్ నిర్మించేటప్పుడు రాజశేఖర్ రెడ్డిగారు మరణాంతరం అది ఆగిపోయింది.

(అంతరాయం)

నాలుగు హాస్పిటల్స్ కడతామని అంటున్నారు, 10 లక్షల స్క్వేర్ ఫీట్ గల హాస్పిటల్ రడీ అయ్యి ఉంది, దానికి రూ.100లు కూడా బడ్జెట్‌లో కేటాయించలేదు. రూ.200 కోట్లతో 1000 పడకల హాస్పిటల్ పెడితే నాలుగు జిల్లాలైన రంగారెడ్డి, మెదక్, నల్గొండ, వరంగల్ జిల్లా ప్రజలకు మొత్తంగా అవసరమయ్యే బిల్డింగ్ రెడీగా ఉంది. రెండు సంవత్సరాలు అయ్యింది, మూడవ బడ్జెట్ కూడా వచ్చింది కాబట్టి రూ.100 కోట్లు ఖర్చు పెట్టమని చెప్పండి.

(అంతరాయం)

శ్రీ నాయిని నరసింహారెడ్డి: రాజగోపాల్‌రెడ్డిగారు దయచేసి అర్థం చేసుకోవాలి. నిమ్స్, బీబీనగర్‌లో కట్టిన హాస్పిటల్స్ కాంగ్రెస్ హాయంలోనివి. కుంభకోణాలతో, డబ్బులను కాజేసినటువంటి విషయంలో, విచారణలో వెలువడిన విషయం ఆ హాస్పిటల్స్‌ను ప్రారంభించకుండా ఉన్నది కాంగ్రెస్ పార్టీనే. కాని O.P.ని ఈ రోజు ఆరోగ్య శాఖ మంత్రిగారు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీనే ఇన్ని రోజులు దానిని వాయిదా వేసింది.

మిస్టర్ ఛైర్మన్: మహమ్మద్ ఆలీ షబ్బీర్ గారు మాట్లాడుతారు.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: మా సభ్యుడు రాజగోపాల్ రెడ్డి మాట్లాడింది ఏమంటే వరంగల్‌కు పోయే ముందు పెద్దహాస్పిటల్ AIMS దీనిని హైదరాబాద్‌కు ఉమ్మడిరాష్ట్రంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నిమ్స్‌కు అంత భూములు లేవు కాబట్టి వాళ్ల నార్మ్స్ ప్రకారంగా భూములు ఎక్కువ కావాలి కాబట్టి నిమ్స్ అయితే మనకు ఉండనీ, AIMSను తీసుకురావాలనే ఉద్దేశ్యంతో కట్టించారు. అది ఏడు సంవత్సరాలు అయ్యింది, మీ ప్రభుత్వం వచ్చి 22 నెలలు అయ్యింది. నాయిని నరసింహారెడ్డిగారు O.P.ని

ప్రారంభించారని చెబుతున్నారు. మేము అనేది ఏమంటే మీ తప్పు, మా తప్పు కాదు కేంద్ర బడ్జెట్‌లో గత సంవత్సరం పెట్టలేదు, ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. అదే ఆంధ్రప్రదేశ్‌కు కూడా డిక్లేర్ చేశారు. కానీ మన రాష్ట్రంలో భూమి ఇచ్చాము, బిల్డింగ్ ఇచ్చాము కానీ AIMS దీనికి All India Institute ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం అనుమతి ఇవ్వాలి. అది రెడీగా ఉంది కదా ఒకటి తీసుకుంటే నాలుగు జిల్లాలకు పనికి వస్తది అనే ఉద్దేశ్యంతో చెప్పాము.

1.40 మ. అది దాదాపు ఏడు సంవత్సరాల నుం! అలాగే ఉంది. మీరు అధికారంలోకి వచ్చి 21నెలలు పూర్తయింది. అందులో ఓ.పి. ప్రారంభించామని మంత్రి నాయిని నర్సింహారెడ్డి గారు చెబుతున్నారు. ఇది మా తప్పా, మీ తప్పా అన్నది కాదు. దాన్ని ఎయిమ్స్ స్థాయికి తీసుకెళ్లే విషయం గురించి మీ యంపీ బూర నర్సయ్యగౌడ్ కూడా అడగడం జరిగింది. దానికి ఎయిమ్స్ స్థాయి తెస్తామన్నారు. దానికి సంబంధించి గత బడ్జెటులో గానీ, ఈబడ్జెటులో గానీ నిధుల కేటాయింపు లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గత సంవత్సరం కేంద్రం ఎయిమ్స్‌ని ప్రకటించింది. మన రాష్ట్రంలో భూమి ఇచ్చాం, మౌలికసదుపాయాలన్నీ కల్పించాం, భవనాలు కట్టాం. బీబీనగర్‌లో ఉన్న ఆసుపత్రికి ఎయిమ్స్ స్థాయిని యూనియన్ గవర్నమెంటు ఇవ్వాలి. ఆల్‌రెడీ అన్ని వసతులతో సిద్ధంగా ఉంది, తెలంగాణలోని నాలుగు జిల్లాల ప్రజలకు ఉపయోగపడుతుంది, దానికి నిధులు కేటాయించమని మీకు ఒక సలహా ఇస్తున్నాము.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: యల్ఓపి గారూ మిస్‌లీడ్ చేయవద్దు. రాజగోపాల్‌రెడ్డి గారు ఏమన్నారంటే – ఇక్కడ హైదరాబాదు నలువైపులా నాలుగు మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పెడుతున్నారు, అలాంటపుడు బీబీనగర్‌లో ఉన్న హాస్పిటల్‌కి ఎందుకు నిధులు కేటాయించి ఎయిమ్స్ స్థాయి కల్పించరని అంటున్నారు. గత ఏడు సంవత్సరాల నుం! పని చేయని ఆసుపత్రిలో టిఆర్‌యస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఓ.పి. ప్రారంభించాం. మొన్న మా ఆరోగ్యశాఖామంత్రిగారు ఇనాగురేట్ చేశారు. ఏడు సంవత్సరాల నుంచి ఎందుకు పెండింగుందంటే, అక్కడ ఫ్రాడ్ జరిగింది. కాంగ్రెస్ పార్టీ గవర్నమెంటులో అక్కడ ఫ్రాడ్ జరిగింది. కాబట్టి ఎంక్వైరీ వల్ల ఇన్ని రోజులు పెండింగులో ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, ఏప్రభుత్వం మంచి పని చేసినా తప్పకుండా అభినందించాలి. ఈప్రభుత్వానికి కూడా సహకరిస్తామని చెప్పాం. గత ప్రభుత్వంలో 160ఎకరాల భూమి సేకరించి అక్కడ బిల్డింగులు కడితే కనీసం ఆవిషయాన్ని ప్రశంసించకుండా ఈరోజు రూ.10కోట్లు పెట్టి ఓ.పి.సేవలు అందజేస్తున్న విషయాన్ని చెబుతున్నారు. లక్షల కోట్ల బడ్జెటులో దానికి కనీసం రూ.200కోట్లు కేటాయిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు: అధ్యక్షా, ఎంత డబ్బు కేటాయించామన్నది ముఖ్యం కాదు, ప్రజలకు ఏవిధంగా లాభం జరుగుతోందన్నది ముఖ్యం. ఒక్కొక్క దానికి ఎంత బడ్జెటు కేటాయించారో ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా చెప్పారు.

బడ్జెటును బట్టి వాళ్ల అవసరాల మేరకు దాన్ని ఉపయోగించుకుంటారు. హెల్త్ సెక్టారుకు దాదాపు రూ.600కోట్లు ఈరోజు ఖర్చు చేసి ఉన్న మెడికల్ ఎక్విప్‌మెంటును, ఇతర సామగ్రిని రీప్లేస్ చేయాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. ఆదిశలో పనులు జరుగుతున్నాయి. రూ.316కోట్లు ఖర్చు పెట్టి నూతన డయోగ్నోస్టిక్ ఎక్విప్‌మెంటుని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. అన్ని రంగాలలో ఈరకంగా చేస్తున్నారు. హైదరాబాదు నగరాన్ని విశ్వనగరంగా మార్చడానికి రూ.5,900కోట్లు జిహెచ్‌యంసికి ఇచ్చి ప్రభుత్వం నుంచి సహకరించడానికి ముందుకు వచ్చారు. విశ్వనగరంగా తీర్చిదిద్దడంలో భాగంగా స్కైవేస్, రోడ్లు, మూసీనది రీటెయినింగ్ వాల్ వంటి వాటిని చేపట్టడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు గ్రేటర్ హైదరాబాదు ప్రజల తరుపున నేను ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి, కెటిఆర్ గారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అన్ని రంగాలలో చాలా చక్కగా పరిపాలన సాగుతోందని రాష్ట్ర ప్రజలందరూ కూడా సంతోషంగా, సుభిక్షంగా ఉన్నందున, ఈ ప్రభుత్వ హయాంలో తమ కోరికలు నెరవేరి జీవితాలు బాగుపడతాయనే భావన ప్రజల్లో ఉన్నందున, ఈబడ్జెటును నేను సంపూర్ణంగా సమర్థిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్): అధ్యక్షా, మూడోసారి బడ్జెటుపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. గత 60 సంవత్సరాలలో సమైక్య రాష్ట్రంలో ఎప్పుడూ కూడా ఒక బిసి గానీ, యస్సీ గానీ చట్టసభలలో బడ్జెటు చదవలేదు. అధ్యక్షా, శాసనసభలో మా ఈటల రాజేందరన్న బడ్జెటు చదువుతుంటే మాకు జ్యోతిరావు పూలే గొంతు వినిపించింది. అదే విధంగా ఈ శాసన మండలిలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు మూడోసారి బడ్జెటు చదువుతుంటే బాబూ జగ్జీవన్‌రామ్ గొంతు వినిపించింది. సభలో యస్సీ, యస్టీ సభ్యులు మాట్లాడేటప్పుడు కొంచెం ఎక్కువ సమయం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, కాంగ్రెస్ నాయకులు ఏమంటున్నారంటే – తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది మేమే అని అంటున్నారు. 12 సంవత్సరాల వనవాసం పూర్తయిన తర్వాత పాండవులకు పట్టాభిషేకం జరిగింది. ఆ పాండవులకంటె ఎక్కువగా తెలంగాణ ప్రజలు వనవాసం చేశారు. సమైక్య పాలన పోవాలి, ఈరాష్ట్ర దరిద్ర్యం పోవాలనే ఉద్దేశ్యంతో 14 సంవత్సరాల వనవాస కాలం తర్వాత, 15వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రానికి పట్టాభిషేకం కట్టిన తెలంగాణ ప్రజలకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నేను కూడా ప్రభుత్వ డిపార్టుమెంటులో పని చేశాను. బడ్జెటు అంటే ఈ సంవత్సరం డిపార్టుమెంటుకి ఎంత నిధులు వస్తాయి, గతంలో ఎంత వచ్చింది, ఆదాయాన్ని బట్టి ఎంత ఖర్చు చేయాలో ఉంటుంది. ఈ బడ్జెటు యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీల బడ్జెటు . పేద ప్రజల బడ్జెటు. పేదల జీవితాలలో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రిగారు చేసిన ఈ బడ్జెటు, మా ఈటల రాజేందరన్న చేసిన బడ్జెటు ప్రతిపాదనలను చూస్తే, వాళ్ల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. తక్కువ ఆదాయం ఉంటే తక్కువ ఖర్చు చేస్తాం, పెట్టుబడులు తగ్గుతాయి, అప్పులు పెరుగుతాయి. రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో ఉన్న బడ్జెటు ఏ రాష్ట్రంలో, ఏదేశంలో గానీ ఉండదు.

అప్పులు పెరిగాయని ఇంతకు ముందు పరిపాలన చేసిన వాళ్లు అంటున్నారు. తెలంగాణ భాషలో చెప్పాలంటే అప్పు తెచ్చి, అంగీ లాగు కుట్టించుకుంటే అప్పులు పెరుగుతాయి, కానీ పంటలు పండించి, ఉత్పత్తి చేస్తే ఆదాయం పెరుగుతుంది. ప్రపంచంలో అమెరికా దేశం అన్ని రంగాలలో అగ్రగామిగా ఉంది. తర్వాత చైనా దేశం. ఈరోజు అప్పులు లేని దేశం, రాష్ట్రం ఏదీ లేదు.

అధ్యక్షా, ఈరోజు మిత్రులు అంటున్నారు తెలంగాణ ఇచ్చింది మేమేనని. మరి తెచ్చిందెవరు? ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే, కాదనడం లేదు, అందుకు కృతజ్ఞులుగా ఉంటాం. ఆ కుటుంబానికి కృతజ్ఞులుగా ఉంటాం. కానీ తీసుకొచ్చిన వాళ్లెవరు అనేది కూడా మిత్రులు ఆలోచించాలి. గల్లీ నుంచి ఢిల్లీ వరకు తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి చెప్పాం. నేను, మా మిత్రులు కర్నె ప్రభాకర్ గారు తిరగని చోటు లేదు, 25, 26 పార్టీల అధ్యక్షుల దగ్గరికి వెళ్లాం. తిరగని ప్రాంతం లేదు, తొక్కని గడప లేదు. మాకు జరుగుతున్న అన్యాయం, మేము పడుతున్న కష్టాలను వాళ్లకు చెబుతుంటే దుంఖః వచ్చేది. 1969లో ఏపార్టీ మోసం చేసిందో ఒకసారి ఆలోచన చేయాలి. ఆరోజు సమైక్య రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తిగా మరచిపోయారు. సముద్రం పాలవుతున్న గోదావరి నీటిని తెలంగాణ బీడు భూములకు నేడు అందిస్తుంటే వీళ్లందరూ పెడబొబ్బలు పెడుతున్నారు. బ్రిటిష్‌కాలం నుంచి ఆంధ్ర పాలకులు కృష్ణా, గోదావరి జలాలను దోచుకుపోయారు. దాని గురించి వీళ్లు మాట్లాడరు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది తెలంగాణ ప్రభుత్వం. యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలకు రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు అమలు చేస్తున్నారు.

మీరెప్పుడైనా బ్రాహ్మణుల గురించి మాట్లాడారా? గుడికి పోతారు, వాళ్ల ఆశీర్వాదం తీసుకుంటారు, పెళ్లికి, మంచి పనులు ప్రారంభించే ముందు ముహూర్తాలు వాళ్లతో పెట్టించుకుంటారు. కానీ సమైక్య పాలనలో వాళ్లను పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ ఈరోజు వారికోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దానికి రూ.100కోట్లు కేటాయించింది మా ప్రభుత్వం, మనందరి ప్రభుత్వం. గత 60 సంవత్సరాలుగా యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీలను కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే భావించింది. మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఒకసారి ఆల్విన్ కంపెనీకి మే నెలలో వస్తే, ఇప్పుడున్న హోంశాఖామాత్యులు నాయిని నర్సింహారెడ్డిగారు కార్మిక నాయకులుగా ఉన్నారు, ఆ ఎండకి ఆమెకి చెమట వచ్చి చేతులతో తుడుచుకుంటే – అయ్యో, మా అమ్మ ఏడ్చించింది అని ఓట్లు వేసి గెలిపించాం.

కానీ ఎప్పుడైనా పట్టించుకున్నరా? యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నారు. నేడు ముఖ్యమంత్రిగారు అమలు చేస్తున్న పథకాల మూలంగా యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీలు తమకు దూరం అవుతారని, ఇక పుట్టగతులుండవని, దగ్గరకు రారు అనే ఉద్దేశ్యంతో వాళ్ల మీద ప్రేమను ఒలకబోస్తూ మాట్లాడుతున్నారు ప్రతిపక్ష సభ్యులు. మొన్న జరిగిన ఎన్నికలలో 95శాతం ప్రజలు ఈప్రభుత్వాన్ని బలపరిచారు. గత 60సంవత్సరాలుగా యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీలకు మేమే చేశామంటున్నారు. ఎక్కడ ఏమి చేశారో మీకు తెలుసు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేస్తామన్నారు, ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టారు. తండాలకు ఎప్పుడూ పోయే వాళ్లు కాదు. ఎప్పుడైనా వీళ్లు పోతే మాపటేల్ సాబ్ వచ్చిండు, మా భుజాల మీద చెయ్యి వేసిండని కాశ్మీర్ మంచులా కరిగిపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేవాళ్లు. వీళ్లు ఎప్పుడైనా తండాలలో నిద్ర చేశారా? నేడు మా ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడానికి సిద్ధంగా ఉంది.

సమైక్య రాష్ట్రంలో యస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. కాదనడం లేదు. సమైక్య రాష్ట్రంలో 1956 నుంచి రాయలసీమ, ఆంధ్రలో ఉన్న లంబాడీలు యస్టీలు. కానీ తెలంగాణ విషయానికి వస్తే, 1976 వరకు ఇక్కడ యస్టీలు లేరా? ఇదే కాంగ్రెస్ పార్టీ 20సంవత్సరాలు ఎందుకు తెలంగాణ యస్టీలను మోసం చేసిందో గుర్తించమని సభ్యులను కోరుతున్నాను.

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తున్నాం. వాళ్లను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నారు కానీ ఏప్రభుత్వం వాళ్లకి భూమి ఇవ్వలేదు. ఇప్పుడేమో – ఎంత మందికి ఇచ్చారు, ఎన్ని రోజుల్లో ఇస్తారు అని అడుగుతున్నారు. 27వేల ఎకరాలు ఇచ్చాం . ప్రభుత్వ భూమి అందుబాటులో లేకపోతే ప్రైవేటు వ్యక్తుల నుంచి కొనుగోలు చేసి ఇచ్చాం.

(అంతరాయం )

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, వాళ్ల మనసులో ఉన్న ఆలోచన, నిద్రలో వచ్చిన కలలు, వాటిన్నంటినీ ఊహించుకొని పత్రికల ద్వారా, టివిల ద్వారా ప్రసంగాలలో చెబుతున్నారు. రెండు సంవత్సరాలలో ఏ ఒక్కటి కూడా ........

(అంతరాయం)

శ్రీ టి. భానుప్రసాద రావు (స్థానిక సంస్థలు, కరీంనగర్): అధ్యక్షా, యల్‌ఓపి గారు లేచి మాట్లాడితే అర్థం చేసుకోవచ్చు. కానీ రాజగోపాల్ రెడ్డిగారు ప్రతిసారీ ఈవిధంగా లేచి జోక్యం చేసుకోవడం, మాట్లాడడం సరైనది కాదు. గత ఏడెనిమిది సంవత్సరాల పాటు శాసనసభ్యులుగా ఉన్న వాళ్లం ఇక్కడ ఉన్నాం. ప్రతి దానికి కల్పించుకొని మేము కూడా మాట్లాడవచ్చు. వారికి అవకాశం వచ్చినపుడు మాట్లాడమనండి. మేము చాలా ఓపిగ్గా వింటున్నాం. కానీ వారు ప్రతిసారీ ఈవిధంగా లేచి మాట్లాడడం కరెక్టు కాదు. గతంలో తెలంగాణాకు అన్యాయాలు జరుగుతున్న సందర్భంలో, ఆనాడున్న ముఖ్యమంత్రుల కొమ్ముకాచి, వాళ్ల వెనక తిరిగి లబ్ధి పొందిన వారు ఇక్కడ ఉన్నారు, అటువంటి వాళ్లు ఈరోజు మాకు సుద్దులు, సూక్తులు చెబితే వినడానికి సిద్ధంగా లేము. తెలంగాణ కోసం ఒక సంతకం పెట్టడానికి వెనకాడిన వాళ్లు సుద్దులు, సూక్తులు చెబితే వినడానికి సిద్ధంగా

లేము. ఇక్కడ ఉన్న వారిలో తెలంగాణ కోసం ఉద్యమించి జైలుకు వెళ్లిన వాళ్లు కూడా ఉన్నారు. కానీ మీలాగా ఆంధ్రా నాయకులకు అమ్ముడుపోయి, వారికి ఊడిగం చేస్తూ, వాళ్ల వెనక తిరిగిన వాళ్లు ఎవ్వరూ లేరు.

2.00 మ. శ్రీ సబావత్ రాములు నాయక్ : గౌరవ సభ్యులు శ్రీ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్లమెంట్ సభ్యులుగా చేశారు. ఇప్పుడు మాతోటి ఎమ్మెల్సీగా ఉన్నారు. వారికి లెక్కలు తెలియకపోతే మెదక్ జిల్లాలోనే దళితులకు 1200ఎకరాల భూమి ఇచ్చాము. అది చూసుకోమనండి. అధ్యక్షా, ఒక్క హైదరాబాద్‌లో తప్ప తెలంగాణలోని ప్రతి జిల్లాలో భూమి ఇచ్చాము. ఆ రికార్డులను గౌరవ సభ్యులను తెప్పించుకోమనండి. అందులో ఎటువంటి అనుమానం అవసరం లేదు.

అధ్యక్షా, బిసి సంక్షేమం గురించి ఎప్పుడైనా మాట్లాడారా? సమైక్య రాష్ట్రంలో బిసిల సంక్షేమానికి కేటాయించింది కేవలం ఆ శాఖ ఉద్యోగస్తులకే సరిపోతుండేది. కానీ, ఈ ప్రభుత్వం రూ.2,537కోట్లు కేటాయించింది. ఈ ప్రభుత్వం బిసిలకు 80శాతం ఋణాలు ఇస్తుంది. గతంలోని ప్రభుత్వాలు మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకునే వారు. కానీ, మా ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా, రెవెన్యూ మంత్రిగా చేశాం. గతంలో నేను మునుగోడు, నా మిత్రుడు దేవరకొండ నుండి పోటీ చేశాం. దేవరకొండలో చిన్న, చిన్న పిల్లలను వరి కోయడానికి పంపించే వారు. నేను వారిని ప్రభుత్వ హాస్టల్స్‌లో చదువుకోవాలని చెప్పాను.

అటువంటి ఆడపిల్లలకి ఈరోజు కళ్యాణలక్ష్మి రూపంలో ప్రభుత్వం రూ.51వేలు అందజేస్తుంది. దానిమీద కూడా విమర్శ చేస్తున్నారు. ఏది చేస్తే విమర్శ చేయరో తెలియజేయాలని ఒకసారి గౌరవ సభ్యులు ఆలోచించాలని కోరుతున్నాను. ఏప్రిల్ మాసం నుండి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు, అగ్రవర్ణాల్లోని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి కూడా కళ్యాణలక్ష్మి అందజేస్తామన్న ప్రభుత్వం, మా ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఎస్సీ/ఎస్టీలకు కళ్యాణ లక్ష్మి ద్వారా అందజేస్తున్న రూ.51వేలను రూ.1,16,000కు పెంచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్‌సిలో 43శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. వారికి ఫిట్‌మెంట్ ఇచ్చి ఏదైతే ఎరియర్స్ ఇవ్వడం లేదో, ఆ బకాయిలను తొందరగా ఇప్పించాలని కోరుతూ ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : గౌరవ సభ్యులు శ్రీ యం. రంగారెడ్డి గారు బడ్జెట్‌పై మాట్లాడి సాధారణ చర్చను ముగించవలసిందిగా వారిని కోరుతున్నాను.

శ్రీ యం. రంగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు, సహచర సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శ్రీ ఈటల రాజేందర్ గారు ఒక ఉద్యమకారుడే కాకుండా, నాకు చాలా సంవత్సరాల నుండి పరిచయస్తుడు. కళాశాల దశ నుండి కూడా ఒక విప్లవ భావజాలం గల నాయకుడు ఈ ప్రాంతానికి ఆర్థిక శాఖా మంత్రిగా వచ్చినప్పుడు నేను చాలా సంతోషపడ్డాను, గర్వపడ్డాను. నేను గత బడ్జెట్ చూశాను. ఈ సంవత్సరం బడ్జెట్ కూడా చూశాను. వారి ఆలోచన విధానానికి, వారు ఉద్యమాల్లో పని చేసిన విధానానికి వ్యతిరేకంగా ఉంది. ఏ ఒక్క ఏరియాలో కూడా సమాజం పట్ల, సామాన్యుల పట్ల, పేదల పట్ల అడ్రస్ చేసినట్లు లేదు.

ముఖ్యంగా గౌరవ సభ్యులు సబావత్ రాములు నాయక్ గారు అన్నట్లుగా మీ కాంగ్రెస్ పార్టీ ఏమి చేసింది, ఎన్ని పదవులు ఇచ్చింది అని అన్నారు. నేను దానిలోకి పోవడం లేదు. నిజానికి కూడా ఒక ఎస్టీ పార్లమెంట్ సీటు గెలుస్తే మేము సెంట్రల్‌క్యాబినెట్‌లో first term లోనే తీసుకున్నాము. అట్లా మేము చాలా చెప్పగలుగుతాము. మేము అలా చెప్పి వారిని అగౌరవ పరచడం లేదు. They are deserving it. నిజానికి వారికి చాలా రావాల్సిన అవసరం ఉంది. నిజంగా కూడా గౌరవ సభ్యులు శ్రీ సబావత్ రాములు నాయక్ వంటి వారిని ఉప ముఖ్యమంత్రి చేయమనండి మా తరఫున మేము తలవంచి నమస్కారం చేస్తాము.

మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ, వారి సేవలను వారే చెప్పారు. వారి సేవలను 14సంవత్సరాలు వాడుకొని

మా తరఫున ఉత్త రెండు మాటలు అక్కడ పోయి చెబితే, బాధగా ఉంటుంది. గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ గారు కూడా నా మిత్రుడే. పార్టీలు వేరైనా, మేము కొన్ని భావజాలాల్లో కలిసిన వారిమి. కానీ, ఒక కార్యకర్త. కానీ అట్లాంటిది వారు అక్కడ ఉండి మమ్మల్ని విమర్శిస్తే మేము కొద్దిగా భరిస్తం. కానీ, వ్యాపారాలు చేసేవారు, అక్కడ–ఇక్కడ తిరిగేవారు మమ్మల్ని అంటే కొంచెం బాధగా ఉంటుంది. అయినా ఫరవాలేదు. మేము ఇక్కడ కూర్చున్నదే బాధలు పడేందుకు. కొత్తగా బాధలు పడాల్సిన అవసరం లేదు. అధ్యక్షా, మీరు ఒక పోరాటం నుండి వచ్చారు. మీరు ఉన్నప్పుడు కూడా మమ్మల్ని అలా అవమానిస్తే, మీరు చూసుకుంటా కూర్చోవద్దని మనవిచేస్తున్నాను. అంతకు ముందు పెద్ద భూస్వాములు వచ్చి కూడా మమ్మల్ని కూర్చోండి అంటే మేము బాధపడకపోయే వారిమి. మమ్మల్ని ఎంత విమర్శించినా మేము పాజిటివ్‌గా తీసుకుంటాము.

అధ్యక్షా, ముఖ్యంగా సాగునీటి శాఖపై మాట్లాడాలని అనుకుంటున్నాను. ప్రాణహిత–చేవెళ్ల గురించి మాట్లాడాలని అనుకుంటున్నాను. ప్రాణహిత–చేవెళ్ల మీద రెండు సభల్లో దానిని ఎంత విమర్శ రూపంలో తీసుకుపోయారంటే, మన అవసరం కోసం, ప్రాజెక్టు తప్పు అని అనకూడదు. ఆ ప్రాజెక్టు డిజైన్ చేసినటువంటిది ఏమంటే, 160టిఎంసీల వాటర్. అందులో 50టిఎంసిలను వాటర్ గ్రిడ్‌కి కేటాయించడం జరిగింది. 50టిఎంసీలే కాకుండా 7జిల్లాలకు మొత్తం వాటర్ గ్రిడ్ వచ్చేవిధంగా డిజైన్ చేశారు. ఇంకొక డిజైన్ ఏమి చేశారంటే, దానిలో ట్రైబల్ ఏరియాల నుండి వచ్చే విధంగా డిజైన్ చేయడం జరిగింది. దానికి సంబంధించిన క్లియరెన్స్ విషయాలన్నీ ఈ పేపర్‌లో ఉన్నాయి. వాటిని గమనించాలని ఈ పేపర్ తమరికి పంపిస్తున్నాను.

(సభ్యులు శ్రీ యం.రంగారెడ్డి ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించిన పేపరు గౌరవ ఛైర్మన్ గారికి అందించడం జరిగింది)

రోజూ టివిల ముందుకుపోయి ఏమి చెబుతారంటే, ఒక్క అనుమతి రాలేదు. ఆ డిజైన్ తప్పుంది, అది వచ్చే ఏరియా తప్పు ఉంది అంటారు. అధ్యక్షా, సెంట్రల్ బ్యాక్‌వర్డ్ ఏరియా నుండి ఏ కెనాలైనా పారితే ఇప్పుడు 70శాతం లోన్ as it is గా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి. అది ఆ రూలు. దానిని ప్రక్కకు పెట్టి, దాదాపు రూ.10,000కోట్లు ఖర్చు పెట్టిన ప్రాజెక్టును ప్రక్కకు పెట్టి re design, re estimation, re contract అంటే ఎట్లా అధ్యక్షా. పోనీ వారు చేసిన రీడిజైన్ కొంతసేపు కరెక్టే అనుకుందాం.

అధ్యక్షా, 160టిఎంసి వచ్చే దానికి రూ.35వేల కోట్లు. దానిలో 70శాతం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తుంది. దానిలో 50టిఎంసిలు వాటర్ గ్రిడ్‌కి వస్తాయి. ....

(సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి నుండి అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ : సుధాకరన్నా, ఆయన చెప్పేది మొత్తం విని సమాధానం సిద్ధం చేయండి. మీరు ఆయనను చెప్పనివ్వండి, చెప్పనివ్వకుండా అడ్డం పడడం ఏమిటి? అది పద్ధతి కాదు. ఆయనను చెప్పనివ్వండి.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : గౌరవ సభ్యులు శ్రీ యం.రంగారెడ్డి గారు చెప్పిన దాంట్లో తప్పుంటే, గౌరవ మంత్రివర్యులు ఎవరైనా లేచి మాట్లాడవచ్చు వారికి హక్కు ఉంది. మీరు సభ్యులు(శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారిని ఉద్దేశించి), ఆయన సభ్యులు (శ్రీ యం.రంగారెడ్డి గారిని ఉద్దేశించి) అలా అనకూడదు. ఒక సభ్యుడిని కించపరచడం మంచి పద్ధతి కాదు. ఒకవేళ అబద్దాలు చెబితే మంత్రులు జవాబు ఇస్తారు. దయచేసి సమయం వృథా చేయకండి.

మిస్టర్ ఛైర్మన్ : ఈ రెండు రోజులు మాట్లాడింది అంతా విని ప్రతిపక్షం నుండివారు సమప్ చేస్తున్నారు. వారు చెప్పింది ఏమన్న ఉంటే నోట్‌చేసుకొని మంత్రి గారికి చెప్పి జవాబు ఇప్పియ్యండి. ఎవరైనా మాట్లాడుతుంటే అంతరాయం కలిగిస్తే సబ్జెక్ట్ డీవియేట్ అవుతుంది. వారిని మాట్లాడనివ్వనివ్వండి.

శ్రీ యం.రంగారెడ్డి : అధ్యక్షా, 160టిఎంసీల వాటర్‌లో 50టిఎంసీల వాటర్‌ని ఏడు జిల్లాలకు కేటాయించింది వాస్తవమా? కాదా? తమరి ముందే ఉంది కాగితం చూడండి. 18 అనుమతులు వచ్చాయా, లేదా?

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, దీనికి మహారాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతి ఉందా? అనుమతి లేకుండా

మీరు పని చేస్తున్నారని చెప్పి, మీ నిధులు వృథా అవుతాయని చెప్పి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి లేఖ వ్రాయడం జరిగింది. ఆ లేఖ వ్రాసినంకా కూడా ఇంకా మాట్లాడితే ఎలా? అప్పుడు జనాలను మభ్య పెట్టారు. ఈరోజు మా గురించి మాట్లాడుతున్నారు.

శ్రీ యం. రంగారెడ్డి: అధ్యక్షా, నేను బడికి వెళ్లే సమయం నుండి గౌరవ హోంమంత్రి గారైన శ్రీ నాయిని నర్సింహారెడ్డి గారి అభిమానిని. వారి ఆశీర్వాదం వల్ల నేను ఇంతవాడిని అయ్యాను. అయినప్పుడు నేను నేర్చుకున్నది అదైనా వినే ఓపిక ఉంటే బాగుంటుంది. అప్పుడు పెద్దలకు ఆ గౌరవం ఉంటుంది. నర్సన్న చిన్నప్పటినుండి సామాన్యుల పక్షపాతే, కానీ ఇరిగేషన్ సబ్జెక్ట్ చాలా కష్టపడి నేర్చుకోవాల్సి ఉంటుంది. ఈరోజుల్లో మాకు పుట్టిన పిల్లలు మాకే చెబుతున్నారు. 160టిఎంసిలకు రూ.35వేల కోట్ల బడ్జెట్ ఉండి 18 అనుమతులు వచ్చాయి. Central Water System ఎలా ఉంటుంది అంటే, .....

( శ్రీ నాయిని నర్సింహా రెడ్డి గారినుండి అంతరాయం)

శ్రీ యం. రంగారెడ్డి : ఒక్క నిమిషం, కేసిఆర్ గారు చెప్పిందే, మీరు చెప్పకండి. మా ఇద్దరిది విని చెప్పండి.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి (మైకు లేకుండా) : స్వయంగా గౌరవ ముఖ్యమంత్రి గారే చెప్పినాకా......

శ్రీ యం. రంగారెడ్డి: ముఖ్యమంత్రులు ఎక్కడినుండో రారు, మన దగ్గరి నుండే వస్తారు. దానికి బాధపడకండి. మేము కూడా చాలామంది ముఖ్యమంత్రులను చూశాం. అధ్యక్షా, 160టిఎంసిల నీరు, రూ.35వేల కోట్లు, 50టిఎంసిల నీరు వాటర్ గ్రిడ్‌కి తెలంగాణలో ఏడు జిల్లాలకు వచ్చే విధంగా పెట్టుబడి. అందులో 18అనుమతులు వచ్చాయి. నేను ఎందుకు అంటున్నాను అంటే, ఒక్క టిఎంసిని అటు, ఇటు చేస్తే మళ్లీ ఈ 18అనుమతులు తేవాలి. మా అన్నకు అర్థం అవడం లేదు. ఏ వాటర్ గ్రిడ్‌కి అయితే మనం రీడిజైన్ చేస్తున్నామో దానికి రూ.35వేల కోట్లు కాదు. రూ.85వేల కోట్లు పెట్టినా ఒక్క టిఎంసి పెరగకుండా అవుతుంది. అది తప్పా, కాదా అనేది ఈరోజు మనం అనుకుంటే అయిపోతుంది. అధ్యక్షా, మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మాట అన్నారు. దానికి సంతోషం అనిపించింది. దీనిమీద మళ్లీ నేను టివిలల్లో మాట్లాడలేదు. ఎందుకు మాట్లాడలేదు అంటే, మన వీక్ పాయింట్‌ని రోజా అటూ, ఇటు విమర్శిస్తే ప్రాజెక్టులు కరాబయితాయి. అందుకు ఓపిక పట్టాను నేను. నాకు మాట్లాడరాక కాదు. అంతకన్నపెద్దగా చేసి ప్రజలల్లోకి పోయే శక్తి, సామర్థ్యం అందరికీ ఉన్నది.

అధ్యక్షా, 160టిఎంసిలకు అనుమతి పొందిన దానిని as it is గా తెచ్చి, దానిలో ఏదైతే మనం డిజైన్ అప్రూవ్ చేశామో, దానిలో ఇంకేమైనా అనుమతులు రాకుంటే అందరం కలసి పోరాడి అ డిజైన్లకు అనుమతులు పొందితే బాగుండేది. రీడిజైన్ చేయకుండా ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తే మనం 70శాతానికి లోన్‌కు పోవాల్సిన అవసరం లేదు, కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది. ఇది నేను తప్పు చెప్పడం లేదు. అది కేంద్ర ప్రభుత్వ పథకం అవుతుంది. అప్పుడు మనం పెట్టాల్సింది 20, 30శాతమే ఉండేది. ఈ బిజెపి ప్రభుత్వం రాకముందు, మొదలు 55శాతం మాత్రమే ఉండేది. 160టిఎంసిలు తెచ్చి, రూ.90వేల కోట్లు. ఇది ఎట్ల పోయిందని మూడవ తరగతి చదివిన పిల్లవాడిని అడిగినా చెబుతాడు. అది తప్పని మేము అంటే, దానిని జీర్ణించుకోలేకపోతే ఎలా? గౌరవ ముఖ్యమంత్రి గారు రెండు గంటలు సమావేశం ఏర్పాటు చేసి చెబుతానని అన్నారు. మేము కూడా వింటాము.

అధ్యక్షా, ఈ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును ప్రక్కకు పెట్టడానికి కారణం ఇందులో 50టిఎంసిల వాటర్ ఉంది. ఆ వాటర్‌గిన వాడితే ఈ వాటర్ గ్రిడ్ అవసరముండదని ఆ రూ.40వేల కోట్లు అవసరముండదని చెప్పి దానిని ప్రక్కకు పెట్టి వాటర్ గ్రిడ్ తెచ్చింది ఇది న్యాయమా? అధ్యక్షా, మీరు చెప్పండి ఇది న్యాయమా? దీనికి ఏమైనా టెక్నాలజీ అవసరం ఉందా? ప్రజలు పెరిగారు, అవసరాలు పెరిగాయి, ప్రభుత్వాల బడ్జెట్‌లు పెరిగాయి. సరే దానిని మీరు

తెస్తున్నారు. మేం తెచ్చిన దానిని మీరేం చేశారు? ప్రచార సాధనాల్లో కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందని అడుగుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ చేసింది రెండే సెకన్లలో చెబుతాను. బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా 45లక్షల మంది జైళ్లకు వెళ్లారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేసింది. ఇవ్వాళ కూడా ఈ తెలంగాణను 60ఏళ్ల పోరాటాన్ని గుర్తించి ఆ సమస్యకు ఒక పరిష్కార మార్గం కనుకున్నది. మీరు పోరాడారు. మేము పోరాడలేదని అంటున్నామా? పోరాటయోధులు కాదంటున్నామా? మా నాయకుడు పోరాడారు, పోరాటయోధుడు కాదని అంటున్నామా? కానీ, భారతదేశంలో ఒక పాలసీ తీసుకురావాలంటే యావత్తు భారతదేశాన్ని convince చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. అందులో మా రోల్ ఉంది. మా ఎంపీల త్యాగం ఉంది. మా ఎంపీలు పదవులు పోయినా సరే, ఉద్యోగాలు పోయినా సరే, ఓడిపోయినా సరే దానికోసం పోరాడలేదా. వాళ్లను గౌరవించండి. ఎవరి త్యాగాలనైనా గౌరవించాలి. ఎవరు ఏమేరకు చిన్న సహాయం చేసినా గౌరవించాలి.

అధ్యక్షా కాళ్లకు గజ్జెలు కట్టుకొని ఊరూరా తిరిగిన గద్దరు త్యాగం లేదా? విమలక్క పాడిన పాటలు ఈ ఉద్యమానికి ఊపిరి కాదా అధ్యక్షా. ఎన్నడైనా వారిని స్మరించామా? ఈ సభలో కనీసం మాట వరసకైనా వారి పేర్లు గుర్తు చేసుకున్నామా?

2.20 మ. శ్రీ నారదాసు లక్ష్మణరావు : 1969 సంవత్సరంలో ఉద్యమాన్ని ప్రారంభిస్తే, 369 మందిని పొట్టనపెట్టుకొని, ఉద్యమాన్ని అణచడానికి ప్రయత్నం చేసింది కాంగ్రెస్ పార్టీ. దాని తర్వాత మళ్లీ 2004 సంవత్సరంలో కేంద్రంలో, రాష్ట్రంలో మేము గెలిస్తే తెలంగాణ ఇస్తామని చెప్పి, ఆ రోజు ఇవ్వకుండా పెండింగ్ పెట్టింది, కాంగ్రెస్ పార్టీ. కేసీఆర్ గారు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన తర్వాత 9 డిసెంబర్, 2009 నాడు ప్రకటించి, మళ్లీ ప్రకటనను వెనుకకు తీసుకోవడం వల్ల 2,000 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడానికి, ఆ రోజు అటువంటి పరిస్థితి రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ. ఇచ్చాం ఇచ్చామని చెబుతున్నారు, ఏ పరిస్థితుల్లో ఇచ్చారు? ఆ రోజు తెలంగాణ రాష్ట్రం సృష్టించిన ఉద్యమ ఫలితంగా ఇవ్వవలసి వచ్చింది.

(అంతరాయం)

శ్రీ యం. రంగారెడ్డి : ఒక గొంతుకి 20 భజనలు చేస్తే నేనెట్లా ఒప్పుకుంటా అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని అడుగుతున్నారు కాబట్టి చెబుతున్నా, ఆనాడు నాగార్జునసాగర్ నుంచి...

మిస్టర్ ఛైర్మన్ : అన్నా, బడ్జెట్ మీద మాట్లాడండి.

శ్రీ యం. రంగారెడ్డి : ఇది కూడా బడ్జెట్టే అధ్యక్షా. వారు అన్నీ మాట్లాడొచ్చు. నేను రెండు సెకన్లే అడిగినా అధ్యక్షా. భారతదేశంలో ఈ రోజు ఒకప్పుడు గుండు పిన్ను కూడా తయారుకానీ పరిస్థితి ఉంది. ఈ రోజు ప్రపంచ దేశాలకు సరిపోయే food grains తయారు చేసే దేశమైంది. ఆనాడు నాగార్జునసాగర్ నుంచి అన్ని ప్రాజెక్టులు మేము కట్టడం జరిగింది. ఈ రోజు గంపెడు మన్ను తీయలేదు. లొట్టపీసు చెట్లను పీకి, మేము పీకినాం......పీకినాం.....పీకినామని చెప్పుకోవచ్చు మీరు. కానీ మేము కట్టినామని చెప్పుకోవద్దా అధ్యక్షా!

(అంతరాయం)

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : అధ్యక్షా, ఆయన నాగార్జునసాగర్ కట్టామంటున్నారు. నాగార్జునసాగర్‌లో దేవరకొండకు సంబంధించి 33 గ్రామాలు మునిగిపోయాయి. తెలంగాణకు అన్యాయం చేసారు. నాగార్జునసాగర్ కట్టి కుడి కాలువను క్రిందికి కట్టారు, ఎడమ కాలువను ఎత్తులో కట్టారు. మీ కాంగ్రెస్ చేసే కుట్రల వల్ల తెలంగాణ సర్వ నాశనమైంది. ఇంకా మీరేం కట్టారు. నాగార్జునసాగర్ కట్టినారు? సర్వ నాశనం చేసారు.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ : అధ్యక్షా, హోంమినిస్టర్ గారు మాట్లాడుతూ, నాగార్జున సాగర్ కట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా నల్గొండ జిల్లా నుండి ఖమ్మం జిల్లా

వరకు ఖరీఫ్‌లోగాని, రబీలోగాని నల్గొండ జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాత, రెండు క్రాప్స్ కూడా రాలేదు కదా!

،، Crop میں ایک بھی نہیں دے---

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, వాళ్లు చెప్పినట్లు సామెత ఎలా ఉందంటే, "ఒడ్డు దాటక ముందు ఓడ మల్లయ్య, ఒడ్డు దాటినంక బోడ మల్లయ్య" అన్నట్లు, ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీతో వస్తైపోయింది. ఒక్కమాట. అవకాశమివ్వండి. అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ద్వారానే సోనియాగాంధీ దేవతని...

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : రాజగోపాల్ గారు కూర్చోండి. రంగారెడ్డిగారు. మీరు మాట్లాడకపోతే మైక్ కట్ చేయాల్సి వస్తుంది.

(అంతరాయం)

శ్రీ యం. రంగారెడ్డి : అధ్యక్షా, సంక్షేమ పథకం గురించి చెప్పారు. మేము ఏమనుకున్నామంటే, ఒక అభ్యుదయ ముఖ్యమంత్రి వచ్చిండు. ఒక విప్లవ ముఖ్యమంత్రి వచ్చిండు. సమాజంలోని పోరాటాల వల్ల వచ్చిండు. సామాన్యుడిగా వచ్చిండు. ఎక్కడికి పోయింది అధ్యక్షా, కేజి టు పీజి.....

(అంతరాయం)

అధ్యక్షా, వీళ్లకు మంచి చెబితే కూడా వినే ఓపిక లేదు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఒక్క నిమిషం సుధాకర్ రెడ్డిగారు, రంగారెడ్డిగారు మీరు రెండు రోజుల నుంచి వింటున్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు, మంత్రులు మాట్లాడేటప్పుడు ఒక విషయం చెప్పారు. ఏమని, కేజి టు పీజి మేము ఇంకా మొదలు పెట్టలేదని చెప్పినంకా, దానిని లేవనెత్తటం మీరు ప్రసంగాలు వింటున్నారా, ఖాళీగా పోతున్నారా, దాన్ని ఎట్లా టచ్ చేస్తారు.

శ్రీ యం. రంగారెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్షాలు చేయనివి motivate చేసి చెప్పడానికి ఇది. అది చేయకుంటే, ప్రజలు చెప్పిన మాట చేయలేదని, మేము అన్ని చేశామని అనేందుకు నిదర్శనంగా చెబుతున్నాను. మాకు తెలియక కాదు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు కాంట్రోవర్సీగా మాట్లాడాలనుకుంటే మాట్లాడండి.

శ్రీ యం. రంగారెడ్డి : అధ్యక్షా, ఉన్న వాస్తవాలు చెప్పే అవకాశమివ్వడం లేదు. మా గొంతు నొక్కుతున్నారు. ఫ్యూడల్ రాజకీయాలు చేస్తున్నారు. దరిద్రమైన రాజకీయాలు చేస్తున్నారు. నియంత రాజకీయాలు చేస్తున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, మన వాళ్లు చాలా సంతోషపడుతున్నారు. 9 లక్షల ఎకరాలు ఎస్సీలకు, ఎస్టీలకు మేము పంచినాం. నిజానికి మేము సంతోషపడ్డాం.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర్ రెడ్డి గారూ, ఆయన అన్నది.. మీరు పంచారనే చెబుతున్నారు, పూర్తిగా వినరే మీరు...అన్నిటికీ లేవాలని లేస్తే ఎట్లా అండి......మీరు పంచారనే చెప్పినారు.

(అంతరాయం)

శ్రీ యం. రంగారెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 3 ఎకరాల భూమి లేనటువంటి రైతులు దాదాపు ఇరవై ఐదు లక్షల మంది ఉన్నారు. అధ్యక్షా, అక్కడ వాళ్లకు బాధలో ఉన్న మాట వాస్తవమే. వారు కొన్ని సమస్యలపైన స్పందిస్తే, మేము కూడా మా ప్రభుత్వం ఉన్న నాడు స్పందించలేదు. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడినప్పుడు విని మంత్రులు పెద్దలు వ్రాసుకొని మేము ఏమైనా తెలియక మాట్లాడకపోతే దానిని సరిచేసి చెప్పేందుకు వాళ్లు అక్కడ ఉన్నారు. అంత ఓపిక అయితే ఉండాలి కదా. ఇది ఎప్పటికీ ఉండేది కాదు. మేము కూడా అనుకున్నాము. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉంటుందని. ఏదైనా ఎప్పటికీ ఉండదు. మనం చేసిన పనులే ఎప్పటికీ ఉంటాయి.

నేను మా పార్టీ గొప్ప తనాల గురించి మాట్లాడడం లేదు. ఈరోజు 12 శాతం గిరిజనులకిస్తామని అన్నాం కాని, ఇవ్వలేకపోతిమి. దానికి మళ్లీ కమిటీ అని, అదని, ఇదని కాలయాపన చేస్తలేము, ఒక్క నిమిషం నర్సన్న.....ఎందుకు ఇవ్వలేక పోయారో చెప్పండి?

అధ్యక్షా, ఇవ్వాళ ఒక పరిశ్రమను మనం తీసుకుంటే, ఇంతకుముందు ఏపిఐడిసి(ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కార్పోరేషన్)అని ఉండేది. ఆ ఆంధ్ర పాలకులు తెలివిగా ఏం చేస్తున్నారంటే సెక్యూరిటీ లేని లోన్, ఈక్విటీ సెక్యూరిటీ. మన చుట్టుప్రక్కల ఉన్నటువంటి రంగారెడ్డి జిల్లా వంటి ప్రాంతంలో 10-20ఎకరాలు అలాట్ చేయించుకొని 49 శాతం ఈక్విటీ అంటున్నారు. మన పైసలే తీసుకొని అతను రూపాయి పెట్టకుండా వేల కోట్ల రూపాయలతో పరిశ్రమలు స్థాపించారు. దానికి వ్యతిరేకంగానే మన విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేసి మన ప్రాంతం కోసం పోరాడారు. ఈరోజు మనం ఏమన్నాము. ఈరోజు ఒక ఎస్టీ పిల్లవాడు ఒక పరిశ్రమ పెట్టగలుగుతున్నాడా? ఇప్పుడు వచ్చినా రూ.1,75,000 కోట్లల్లో ఏ దళిత కాంట్రాక్టరు, ఏ ఎస్టీ కాంట్రాక్టరు అయినా ఉన్నరా? కనీసం మన్ను తీసే మిషన్‌లైన వాళ్లకు ఉన్నాయా? ఇదే మాధవ రెడ్డి హోం మినిస్టర్ గారు ఉన్నప్పుడు, ఎపిఐడిసి స్పెషల్ స్కీమ్ క్రింద ఒక ఎస్కలేటర్ ఇస్తే, ఒక రిగ్గిస్తే ఆయన అంత పెద్ద నాయకుడయ్యాడు.

ఈ రోజు ఆ పాలసీయే లేదు. వారి పక్షాన మాట్లాడేవారే లేరు. నాలాంటి వారు ఎవరైనా మాట్లాడాలనుకుంటే, నన్ను కొట్టినంతపని చేస్తున్నారు. ఇందులో మా పార్టీ గురించి ఏమైనా చెప్పుకుంటున్నానా? మా ఇంటి కోసం ఏమైనా చెప్పుకుంటున్నానా? ఏపిఐడిసి లేదు, ఈక్విటీ సెక్యూరిటీ లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, తెలంగాణ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లేదు. గౌరవ సభ్యులు పాతూరి సుధాకర్ రెడ్డిగారు స్కూల్ పిల్లవాడిలా మాట్లాడుతున్నారు. తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఉన్నదా? మా రాములు నాయకన్న పిల్లలకు ఈక్విటీ సెక్యూరిటీ లేకుండా, ఒక పది కోట్ల వరకు ఇండస్ట్రీ అనౌన్స్ చేస్తామని అనండి, ఈ సభ ముంగిట మేము తలవంచుకుంటాం, ఒక దళితునికి ఇవ్వమను, మాటలు చెప్పడానికి ఏముంది!

میں 12%Minorities کو دیتو میں اے شاد گر سے اعلان کرتا ہوں میں اے کرتوں میں وہ کرتوں فلا کرتوں آپ کیا کرتے' کچھ نہیں کرے Minorities کیلئے کیا کر یہ ما بت لیڈر کو شبیر علی صاحب کو بنائے آپ کیا بناتے بیٹوں آپ---

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : మేము దళితుడిని ఉపముఖ్యమంత్రిని చేశాం. మైనారిటీని ఉప ముఖ్యమంత్రిని చేశాం. మీరు ఏం మాట్లాడుతున్నారు, మీకు మాట్లాడే అర్హత లేదు.

(అంతరాయం)

శ్రీ యం. రంగారెడ్డి : అధ్యక్షా, ఒక్క మాట మాట్లాడనివ్వట్లేదు.

మిస్టర్ ఛైర్మన్ : అర్ధగంట నుండి మాట్లాడుతున్నారు.

శ్రీ యం. రంగారెడ్డి : వారు చెప్పింది, నేను చెబితే అంత కోపం వస్తే ఎట్లా, ఈ రాష్ట్రంలో 51 శాతం నిరుపేదలున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : పాతూరి సుధాకర్ రెడ్డిగారు, వారిని ఎవరిని మాట్లాడనీయవద్దని అనుకుంటే, మీరే మాట్లాడి కొనసాగించండి. అదేం పద్ధతి...మీరు ఆగండి...ఒకసారి రెండుసార్లు చెబుతాం, దేని మీద అబ్జెక్షన్ చేయాలో, దానిమీద చేయండి. మీరు నోట్ చేసుకొని ఎక్కడ చెప్పాలో, అక్కడ చెప్పండి. మీరు గడి గడికి లేచి ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు? రంగారెడ్డి గారు మీరు రెండు నిమిషాలలో ముగించకపోతే మైక్ కట్ చేయాల్సి వస్తుంది. మీ మీద గౌరవముంది. దయచేసి మీరది నిలబెట్టుకోండి.

శ్రీ యం. రంగారెడ్డి : అధ్యక్షా, 51 శాతం బీదవారున్నారు. అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయలేదని మనం

గ్రామ గ్రామానికి వెళ్లాం. వెనుకబడిన కులాలకోసం ఈ బడ్జెట్‌లో ఏం స్పెషాల్టీ ఇచ్చామో చెప్పండి. ఈ రోజు గౌడుల గురించి, చాకలి, మంగలిని గురించి మాట్లాడాం. ఈ బడ్జెట్‌లో వారి గురించి ఏమైనా ఉందా అధ్యక్షా. వారి పక్షాన మాట్లాడితే కూడా, మా గొంతు నొక్కితే ఎలా! పరిశ్రమల అభివృద్ధిలో వాళ్ల పక్షాన ఏమైనా సబ్సిడీస్ ఉన్నాయా, వారేమైనా లోన్ తీసుకొని, ఒక పరిశ్రమ స్థాపించుకునేటట్లు ఉందా? ఇరిగేషన్ వాటర్‌గ్రిడ్ వాటిలో వాళ్ల రోల్ ఏమిటి, వాళ్లు చేతులు కట్టుకొని నిలబడాలా, ఒక ఎస్కలేటర్ పెట్టి మన్ను తీసే అధికారం ఇక్కడి కాంట్రాక్టర్‌కి లేదు.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, నేనేమి కాంట్రోవర్సీ మాట్లాడటం లేదు. సభలో ప్రతిది కూడా ఖచ్చితంగా రికార్డై ఉంటుంది. ఖచ్చితంగా సభకు గౌరవముండాలి. బిసిలకు అసలే నిధులు కేటాయించ లేదనేది, వాస్తవం కాదు, రూ.2,538కోట్లు కేటాయించారు. అసలే కేటాయించలేదని మాట్లాడితే, అది రికార్డులోకి పోతుంది కదా! అందుకోసం అంటున్నాము మేము.

శ్రీ యం. రంగారెడ్డి : అధ్యక్షా, ఆ లెక్కలు కూడా నా దగ్గరున్నాయి, నేను కూడా చెప్పగలను. కానీ నేను సభా సమయం వృధా చేయకుండా, పైన పైన చెప్పుకుంటూ పోతున్నాను. పూర్తిగా చెప్పాలంటే, రేపు సాయంత్రం వరకు కూడా చెప్పగలను. ఉత్త బౌండరీలు చెబుతున్నాను. పరిశ్రమల అభివృద్ధిలో వెనుకబడిన తరగతులకు కనీసం రూ.10కోట్ల వరకు ప్రభుత్వమే సెక్యూరిటి ఇచ్చి, అన్ని ప్రాంతాలలో కొత్తగా పరిశ్రమలు పెట్టే దాంట్లో వాళ్ల రోల్ ఉండాలనేదే నా ప్రార్థన. వారిక ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. వారికి ఒక నిధి పెట్టి వాళ్లు పెట్టే పరిశ్రమలకి మనం సబ్సిడిలిచ్చి, వాళ్లు ఏం పని చేసినా ప్రోత్సహిస్తే ఈ ప్రాంతం సస్యశామలమవుతుంది. వెనుకటికి కమ్యూనిష్టు ఉద్యమాలు ఎందుకొచ్చాయి? ఫ్యూడల్ ప్రభుత్వాలకోసం వ్యతిరేకంగా పోరాడాయి. ఈ రోజు అదే మళ్లీ పాలన తెద్దామని ఆలోచన ఉంటే, కొంతమంది కొన్నింటిని..

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఫ్యూడలిజమా? దేశంలో ఎక్కడా లేనటువంటి రీతిగా, సంక్షేమ రంగాన్ని అగ్రభాగాన పెట్టిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఇవాళ న్యూ ఫ్యూడలిజం, నువ్వు తెచ్చినటువంటి ఫ్యూడలిజం. దానిని నిర్మూలించే విధంగా చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాన్ని కావాలనే రెచ్చగొట్టేటట్లు చేస్తున్నారు.

శ్రీ యం. రంగారెడ్డి : అధ్యక్షా, దొంగ ఎవరని అంటే నేను అన్నట్లుగా ఉంది. వెనుకటికి ఫ్యూడల్ వ్యవస్థకి వ్యతిరేకంగా 1950, 60 సంవత్సరంలో పోరాటాలు వచ్చాయా? లేదా? హోంమంత్రిగారిని అడగండి.

2.40 మ. అధ్యక్షా, గౌరవ సభ్యులు నన్ను మాట్లాడనివ్వకుండా, అడ్డు తగులుతున్నారు. ఒక్క సెంటెన్స్ పూర్తిగా మాట్లాడనివ్వడం లేదు. నేను ఎక్కడన్నా తప్పుగా మాట్లాడితే చెప్పండి, కూర్చుంటా. లేకపోతే వారినే కంక్లూడ్ చెయ్యమనండి. వారినే పొగుడుకోమనండి. నన్ను నాలుగు సెకన్లు కూడా మాట్లాడనివ్వడం లేదు. నా పక్కన ఒక పెద్దమనిషిని పెట్టారు. ఆయన నన్ను ఇక కొట్టేది ఒక్కటే తక్కువగా ఉంది. అది కూడా చేయిస్తారా? చెప్పండి.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: అధ్యక్షా, ఒక్క మాట అందరూ తెలుసుకోవాలి. నిజ జీవితంలో అందరూ నీతి గెలవాలనుకుంటారు. చివరికి గెలిచేది నీతే. అంత మాత్రాన గెలిచిందంతా నీతే కాదు. గెలిచినంత మాత్రాన మీరు, మీ పరిపాలన బాగుందని కాదు. ప్రతిసారి మిమ్మల్ని మీరే పొగుడుకుంటూ, ఇంకొకరిని మాట్లాడనివ్వకుండా అడ్డు తగలడం మంచి పద్దతి కాదు.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి: మేము భజన చేయడానికి వచ్చామా? ఏం మాట్లాడతారు? మాట్లాడేటప్పుడు మర్యాదగా మాట్లాడాలి. ఎవరు ఫ్యూడలిస్టు? కాంగ్రెస్‌వాళ్లు ఫ్యూడలిస్టులు. మీరు ఇలా మాట్లాడి రెచ్చగొడతారు.

శ్రీ ఎం. రంగారెడ్డి: నేను చెప్పినది వారికి సరిగా అర్థం కాకపోతే మరొకసారి చెబుతాను. నా మీద అభియోగం చేసి, కూర్చోమంటే ఎలా అధ్యక్షా? ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం రాకముందు నుండి పోరాడిన గడ్డ ఈ తెలంగాణ. అది దృష్టిలో పెట్టుకుని నేను చెప్పిన మాటలు ఎవరికన్నా బాధ అనిపిస్తే, I will withdraw that. ఆ ఆలోచనతో పనిచేయవద్దని నేను కోరుకుంటున్నాను. అదే కరెక్టని మీరనుకుంటే నేను చేయగలిగింది ఏమీ లేదు.

మిస్టర్ ఛైర్మన్: ఒక పక్క withdraw చేసుకున్నాను అంటూనే రైట్ అనుకుంటే ఏమన్నట్టు?

(అంతరాయం)

శ్రీ ఎం. రంగారెడ్డి : నేను అన్నది గతంలో జరిగిన ఫ్యూడల్ వ్యతిరేక పోరాటం గురించి. మిమ్మల్ని ఆ ఆలోచనా విధానంతో పనిచెయ్యవద్దని చెప్పా. అలాగే పని చేస్తామని మీరు అనుకుంటే చెయ్యండి. నేను చెయ్యవద్దని చెబుతున్నా.

మిస్టర్ ఛైర్మన్: మీరు ఒక విషయాన్ని దృష్టిలో పెట్టుకోండి రంగన్నా. మీకు పదిహేను నిముషాలు సమయం ఇస్తానంటే, అంతకూడా వద్దు, పది నిముషాలు చాలన్నారు. ఇప్పటికి నలభై ఐదు నిముషాలు అయింది. ఇది పెద్దల సభ. ఒక్కొక్కరికి బి.పి.లు షుగర్లు, రకరకాల సమస్యలున్నాయి. అందరూ భోజనం లేకుండా ఉన్నారు. ఎల్.ఓ.పి.గారు సహకరించరు, సుధాకర్ రెడ్డిగారు కోపరేట్ చెయ్యరు. ఏమనుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ ఎం. రంగారెడ్డి: రెండు నిముషాల్లో ముగిస్తాను అధ్యక్షా. ఈ బడ్జెటు సామాన్యుడి పక్షాన లేదు. వారిని ఉద్దేశించి ఏ కార్యక్రమమూ లేదు. మేము చాలా నిరుత్సాహపడ్డాము. ఈ సభలో ఈ విధంగా ఉంటుందని మేము అనుకోలేదు. ఎన్నో సమస్యల గురించి మాట్లాడాలని అనుకున్నాను. ఇక్కడున్న పెద్దలకు బాధ కలిగించినందుకు నేను కూడా బాధపడుతున్నాను. ఇక్కడ ఎవరూ మాట్లాడకపోతే, ప్రజలలో మనం చులకన అవుతామనే ఉద్దేశ్యంతో నేను మాట్లాడాను. సామాన్యుల పక్షాన ఈ బడ్జెటు లేదు. కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగానే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది. ఇప్పటికైనా దీనిని మార్చి, సామాన్యుడి పక్షాన చేస్తారని, మా విమర్శను కూడా పరిగణిస్తారని ఆశిస్తూ, ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: 20వ తేదీ మార్చి 2016, ఆదివారం ఉదయం పది గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైనది.

(Then the House is adjourned at 2.45 P.M. to meet again on Sunday, 20th March, 2016 at 10.00 am.)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**